


ESTD: 1999
www.voodayam.com

# వుదయం

కరీంనగర్ | 16-02-2026 సోమవారం | సంపుటి : 14 | సంచిక : 69
SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY
రూ. 4.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal
Follow us on




# తండాల సేవలో తరిస్తా



## తండాలు, గూడేలకు మహర్దశ తీసుకువస్తా : సీఎం రేవంత్ రెడ్డి

- రోడ్లు, పాఠశాలలు, పంచాయతీ భవనం, తాగునీరు, కరెంట్ ఇస్తాం
- గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్మాణం
- సంత్ శ్రీ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

### నల్లమలలో సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ పుణ్యక్షేత్రం

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో ఉన్న అన్ని తండాలు, గూడాలకు మహర్దశ చేకూర్చుతామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వాటికి తప్పనిసరిగా బీటీ రోడ్డు ఉండేలా స్పష్టమైన ప్రణాళికలు రూపొందించాలని సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. కనెక్టివిటీ కోసం బీటీ రోడ్డుతో పాటు ప్రతి గ్రామ పంచాయతీలో పాఠశాల, పంచాయతీ భవనం ఉండాలని చెప్పారు. తాగడానికి మంచినీరు, కరెంట్ అందించాలన్న సీఎం.. అటవీ ప్రాంతాల్లో ఉండే సమస్యలను దృష్టిలో ఉంచుకుని కరెంట్ లేని చోట సోలార్ పంపుసెట్లను ఏర్పాటు చేస్తూ గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆదివారం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బంజారా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నల్లమల అటవీ ప్రాంతంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ పుణ్యక్షేత్రాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాది సేవాలాల్ జయంతి ఉత్సవాలను అక్కడే నిర్వహించుకునేలా, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా అత్యద్భుతంగా పుణ్యక్షేత్రాన్ని నిర్మిస్తామని అన్నారు. ఆదివాసీలకు ఆదిలాబాద్‌లో నాగోబా దేవాలయం, మేడారంలో సమ్మక్క సారలమ్మ పుణ్యక్షేత్రం ఉన్నట్టుగా బంజారాలకు ప్రత్యేక క్షేత్రం లేదని పేర్కొన్నారు. అందుకోసం నల్లమల అటవీ ప్రాంతంలో 20 ఎకరాల భూమిని ఇప్పటికే కేటాయించినందున, అక్కడ బంజారాల సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా ప్రపంచంలోనే బ్రహ్మాండమైన పుణ్య క్షేత్రంగా,



మిగతా 2లో..

# హంగామా

## హంగ్‌పురాల్లో గరం గరం రాజకీయం

- మెజార్టీ కోసం స్వతంత్రులు ఇతర పార్టీల అభ్యర్థుల మద్దతుకై ఊపందుకున్న యత్నాలు
- కరీంనగర్‌లో కాంగ్రెస్, బిజెపిల మధ్య టగ్ ఆఫ్ వార్
- మెజార్టీ బిజెపిదే అయినా కాంగ్రెస్ లోకి దూకిన ఇద్దరు కమలం కార్పోరేటర్లు
- హస్తం వైపు మొగ్గిన కొందరు ఇండిపెండెంట్లు
- నిజామాబాద్ మేయర్ పీఠం పై నీరుగారిన బిజెపి ఆశలు
- జోగులాంబ గద్వాల, అలంపూర్ అమర చింతలలో ఇంకా కొరవడిన స్పష్టత
- రసవత్తరంగా క్యాంపు రాజకీయాలు

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో 'పుర' రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఈ నెల 11న ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ పడుతున్న పాట్లు.. విశ్వప్రయత్నాలు... క్యాంపుల మాటున సాగించిన రాజకీయం ఏ మేరకు ఫలిస్తుందో ఇంకొన్ని గంటల్లోనే తేలిపోనుంది. నిన్నటి దాకా ఒక లెక్క... నేడు ఒక లెక్క... మేయర్, కార్పొరేషన్ పీఠాలపై వేసుకున్న లెక్కలన్నిటికీ నేటితో తెరపడనుంది. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు.. నేడు తమ పదవులకు ప్రమాణస్వీకారం చేయడంతో పాటు మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపికలో కీలకం కాబోతున్నారు. దీంతో సంపూర్ణ మెజారిటీతో ఇప్పటి వరకు ఆయా పీఠాలపై తమ జెండా ఎగురవేయనున్న పార్టీలు...హంగ్ ఏర్పడిన 38 స్థానాల్లో స్వతంత్రులు, ఇతర పార్టీల నుంచి గెలిచిన వారి మద్దతును కూడగట్టుకుని ఆయా స్థానాల్లోనూ పాగా వేసేలా వ్యూహాలు రచించారు. తాజాగా నేడు ప్రమాణ స్వీకారం ఘడియలో ఇండిపెండెంట్, ఇతర పార్టీ అభ్యర్థులు ఎంత మంది కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారు.? ఎంత మంది బీజేపీకి మద్దతు ఇస్తారో తేలిపోనుంది.




ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడగా.. అత్యధిక స్థానాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వశం అయ్యాయి. కానీ కొన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో హంగ్ రావడంతో.. జోరుగా క్యాంప్ రాజకీయాలు సాగుతున్నాయి. ఇక సోమవారమే గెలిచిన అభ్యర్థుల ప్రమాణ స్వీకారంతోపాటు.. మేయర్, డిప్యూటీ మేయర్.. ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక జరగనుండటంతో ఈ హంగ్ వచ్చిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎలాంటి తీర్పు రానుంది..మేయర్, ఛైర్‌పర్సన్ పీఠాలను ఎవరు కైవసం చేసుకుంటారు అనే ఉత్కంఠ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు రాష్ట్రం మొత్తం చూపు కరీంనగర్

మిగతా 2లో..

# రాహుల్‌కు అమిత్ షా సవాల్

## యుఎస్ తో తాజా ఒప్పందంపై బహిరంగ చర్చకు వస్తారా

- రైతులకు ఎవరు నష్టం కలిగించారో తేల్చుకుందాం
- చర్చలో మా తరపున బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు వస్తారు
- రైతులతో రాహుల్ అబద్ధాలు
- యుఎస్‌తో ఒప్పందాల్లో పాడికి ప్రధాని మోడీ రక్షణ కల్పించారు
- గుజరాత్ లో సిబిడిసి ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**అహ్మదాబాద్, ఫిబ్రవరి 15 (వుదయం):**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యవసాయ అంశాలకు సంబంధించి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం విరుచుకుపడ్డారు. అదే నిజమైతే కాంగ్రెస్ నేత తాజా వాణిజ్య ఒప్పందంపై బహిరంగ చర్చకు రావాలని సవాలు చేశారు.

రైతులకు రాహుల్ గాంధీ అబద్ధాలు చెప్తున్నారని నేడు నేను ఈ వేదిక నుంచి చెప్తున్నాను. రెండు వాణిజ్య ఒప్పందాలు (ఇయుతో, యుఎస్‌తో) లో మోడీజీ రైతులను రక్షించారు. ఇది పాడి సమృద్ధిగా

మిగతా 2లో..

# సింగరేణిని దోచుకుంటున్నారు

## దానిని కాపాడేందుకు ప్రయత్నస్తున్నాం : కెటిఆర్

- కొత్త గూడెంలో కాంగ్రెస్, సీపీఐ పొత్తుతో వచ్చిన ఇబ్బందేమీలేదు
- సింగరేణి ప్రయోజనాల కోసమే సీపీఐతో జతకలుద్దామనుకున్నాం
- బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లను కాంగ్రెస్ నేతలు ప్రలోభపెడుతున్నారు
- పోలీసులను, గుండాలను ఇంటికి పంపి బెదిరింపులకు గురి చేస్తున్నారు

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**



ఇప్పటికే పొత్తులో ఉన్న కాంగ్రెస్‌సీపీఐ మధ్య కొత్తగూడెం కార్పొరేషన్ లోనూ ఒప్పందం జరిగితే తమకు వచ్చిన ఇబ్బందేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసమే తాము సీపీఐతో కలిసి పనిచేద్దామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని సీపీఐ నేతలతో చెప్పామన్నారు. అయినప్పటికీ సీపీఐ ఏ కారణం

మిగతా 2లో..



### బంగ్లా ప్రధాని ప్రమాణ స్వీకారానికి స్పీకర్ ఓం బిర్లా

3లో..



### భారత వ్యూహాత్మక స్వతంత్ర ప్రతిపత్తిపై రాజీ లేదు

విదేశాంగ మంత్రి జయశంకర్

# వడ్డేపల్లినీ వదలరా?



## మేము గెలుచుకున్న ఆ ఒక్కపీఠాన్నీ లాక్కోనే ప్రయత్నాలు : కవిత

- వడ్డేపల్లి మున్సిపాలిటీని హస్తగతం చేసుకునేలా సీఎం పావులు
- 64 సీట్లు వచ్చినా ఇంకా రేవంత్ అగడెందుకూ..?
- ఈ వెగటు రాజకీయాలు చేసే బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- సేవాలాల్, ఆదివాసీ, ఎరుకల తెగల పేరుతో కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలి
- సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి జాగృతి అధ్యక్షురాలు కవిత

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి తరఫున తాము గెలుచుకున్న ఒక్క పుర పీఠాన్నీ సీఎం రేవంత్ రెడ్డి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. రాష్ట్రంలో 64 సీట్లు వచ్చిన కూడా ఇంకా అగడు ఎందుకని సీఎంను ప్రశ్నించారు. ఈ వెగటు రాజకీయాలు చేసే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని విమర్శించారు. ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి చేర్చుకొని వెగటు పుట్టేలా చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ కు కూడా ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం, అడిగే వాళ్లు ఉండకూడదనే ధోరణితో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సేవాలాల్ 287 వ జయంతి వేడుకలను ఆదివారం బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భోగ్ బండార్ నిర్వహించి ప్రత్యేక పూజలు

మిగతా 2లో..

# రేవంత్ ఒక్కడే మొనగాడా?



- పదేండ్లు నేనే సీఎం అని చెప్పుకోవడం తప్పు
- అధిష్టానాన్ని అవమానించాడు
- మహబూబ్ నగర్ ఎంపీ సీటు ఎందుకు చేజారింది..?

: మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి

**వుదయం, నల్గొండ :**

సీఎం రేవంత్ రెడ్డిపై అధికార పార్టీకి చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సమయంలో తెలంగాణకు నేనే రాజు.. నేనే మంత్రినని.. మరో పదేండ్లు నేనే సీఎం అని రేవంత్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణకు ఆయన్ను ఎవరు రాజు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో సీఎం రేవంత్ రెడ్డి ఒక్కడే మొనగాడా..? అని నిలదీశారు. పదేళ్లు నేనే ముఖ్యమంత్రి ఉంటా అని చెప్పుకోవడం తప్పు కాదా ? అని ప్రశ్నించారు. ఆదివారం నల్గొండలో ఓ మీడియాతో మాట్లాడిన రాజగోపాల్ రెడ్డి.. సీఎంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మీడియాతో చిట్ చాట్ చేసిన రేవంత్ రెడ్డి... పదేళ్లు నేనే ముఖ్యమంత్రి ఉంటా అని చెప్పుకోవడం తప్పు కాదా ? అని ప్రశ్నించారు. సీఎం ఆ వ్యాఖ్యలు చేసి ఏండ్ల నుంచి కాంగ్రెస్ లో ఉన్న సీనియర్ నాయకులతో పాటు అధిష్టానాన్నీ అవమానించారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి

మిగతా 2లో..

# రాహుల్ అసత్య ఆరోపణలు



- అన్నదాతలు, ఎగుమతి దారులను తప్పదోవ పట్టిస్తున్నారు
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అబద్ధాలు
- భయాందోళనలు సృష్టించే కుట్ర
- నిరాశ, నిస్పృహలతోనే ... కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**వుదయం, హైదరాబాద్ :**

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేసిన వ్యాఖ్యలు రైతులు, ఎగుమతి దారుల్లో అనవసర భయాందోళనలు కలిగించేందుకు చేసిన కుటిల ప్రయత్నమేనని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. నెగిటివ్ రాజకీయాల ద్వారా దేశ పురోగతిని వెనక్కి లాగేందుకు రాహుల్ కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. వాస్తవాలకు విరుద్ధంగా అన్నదాతలు, ఎగుమతిదారులను తప్పుదోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అంగీకరించరన్నారు. ఇప్పటి వరకు వరుసగా వంద ఎన్నికల్లో పరాజయాల తర్వాత రాహుల్ గాంధీ నిరాశ, నిస్పృహలతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్రమోడీపై

మిగతా 2లో..

# వారిని పక్కన పెట్టొద్దు



## జగిత్యాలలో సంజయ్ x జీవన్

**వుదయం, జగిత్యాల :**

పార్టీ కోసం పని చేసే వాళ్లను పక్కనబెడితే కచ్చితంగా నిలదీస్తానని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన సంజయ్ కుమార్.. కాంగ్రెస్ లో చేరానని ఒకసారి, చేరలేదని మరోసారి దోబూచలాడుతున్నారని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో తన వర్గానికి బీ ఫామ్ లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తనకు ఇచ్చిన 16 బీ ఫామ్ లో తొమ్మిది చోట్ల గెలిచామన్న జీవన్ రెడ్డి... అదే సంజయ్ కుమార్ కు 34 బీ ఫామ్ లు ఇస్తే 14 మాత్రమే గెలిచారని చెప్పారు. సంజయ్ పక్కన పెట్టిన 9 మంది ఇండిపెండెంట్లు కూడా గెలిచారని ఏఐసీసీ కార్యదర్శి సవాంత్ కు వివరణ ఇచ్చారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్సెస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వర్గాల మధ్య కుర్చీలాట కాంగ్రెస్ పార్టీకి తలనొప్పి వ్యవహారంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని అధిష్టానం మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఏఐసీసీ కార్యదర్శి సవాంత్‌కు అప్పగించింది. దీంతో సవాంత్, మంత్రి అడ్లూరితో జీవన్ రెడ్డి ఆదివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి పార్టీలో తనకు జరుగుతున్న అన్యాయాన్ని వారి దృష్టికి

మిగతా 2లో..

# నేడు ఎఐ ఇంపాక్ట్ సదస్సు ప్రారంభం






ఢిల్లీలోని భారత మండపంలో ప్రారంభించనున్న ప్రధాని

3లో..

- మెయిల్ లో హెచ్చరించిన దుండగులు
- తనిఖీల్లో లభ్యం కాని బాంబు

రెండు నెలల వ్యవధిలో 23 బెదిరింపులు

# శంషాబాద్‌కు బాంబు బెదిరింపు



2లో..

# పానగల్ రామేశ్వర ఆలయానికి యునెస్కో గుర్తింపు చర్యలు

మంత్రి కోమటిరెడ్డి





2లో..

# తండాల సేవలో తరిస్తా



**మొదటి పేజీ తరువాయి**

గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మానవజాతి శాంతి మార్గంలో, చెడును విడిచి, భక్తితో సన్మార్గంలో నడవాలని బోధించిన సంత్ సేవాలాల్ దేశంలో 15 కోట్ల మంది గిరిజనులకు ఆదర్శప్రాయంగా నిలిచారని సీఎం కొనియాడారు. అలాంటి మహనీయుని జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో, పునర్నిర్మాణంలో లంబాడా సోదరుల పాత్ర ఎవరూ మరువలేనిదని వెల్లడించారు. వారికి సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వంలో సముచిత స్థానం, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. 2006 నుంచి ఇప్పటివరకు ప్రతి సందర్భంలోనూ లంబాడా సోదరులు తనకు అండగా నిలిచారని చెప్పారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్న సీఎం... నిరుపేదలకు పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవని చెప్పారు. నిరక్షరాస్యత కారణంగా చాలా మంది పేదరికంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే నిరుపేదలు చదువుకోవడానికి కావలసిన అన్ని వసతులు, సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికలతో కష్టపడి చదువుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం ఉద్బోధించారు. ఈ సందర్భంగా సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన సీఎం... అంతకుముందు బంజారాలు ప్రదర్శించిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ పోరిక బలరాం నాయక్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాహుల్‌కు అమిత్ షా సవాల్

**మొదటి పేజీ తరువాయి**

ఉండే భూమి, రాహుల్ గాంధీ దాని గురించి అబద్ధాలు ఆడుతున్నారు, అని అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, దాని నాయకత్వం కూడా అబద్ధాలతో నిరంతరం ప్రజలను పక్కదోవపట్టిస్తుంటారని విమర్శించారు.

దేశంలోని తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను గుజరాత్‌లో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ పార్లమెంటులో రైతుల గురించి మాట్లాడతారు. పదేళ్ల యుపిఎ పాలనలో రైతుల నుంచి మీరు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు? మేం ఎంఎస్‌పి ధరలకు మీకన్నా 15 రెట్ల ఎక్కువ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. యుపిఎ పాలనలో, రైతులకు బడ్జెట్ రూ. 26వేల కోట్లు, కానీ మోడీ దానిని రూ. 1,29,వేల కోట్లకు పెంచారు. రుణాల రద్దు ఆశ చూపి మీరు రైతులను పక్కదోవ పట్టించారు. అయితే, రైతులను రుణాల నుంచి కాపాడేందుకు గత 10 ఏళ్లుగా మోడీ రైతుల వ్యక్తిగత అకౌంట్లలోకి రూ. 6000ను బదిలీ చేశారని హోం మంత్రి అన్నారు.

బహిరంగ చర్చ కోసం రాహుల్ గాంధీ చోటును ఎంపిక చేసుకోవాలని, అందుకు బిజెపి యువ నాయకత్వం స్పందిస్తుందని ఆయన దాడిని ఉధృతం చేశారు.

ఏ వేదికనైనా ఎంపిక చేసుకోమని రాహుల్ గాంధీకి సవాలు చేస్తున్నాను.

ఎవరు నష్టం కలిగించారనేది చర్చించడానికి బిజెపి యువమోర్చా అధ్యక్షుడు వస్తాడని ఆయన అన్నారు. ఈ వేదిక నుంచి దేశంలోని రైతులకు భరోసా ఇవ్వాలనుకుంటున్నాను. రాహుల్ గాంధీ వారితో అబద్ధాలు చెబుతున్నారని ఈ వేదిక నుంచి రైతులకు చెప్తున్నానని ఆయన అన్నారు.

గుజరాత్‌లోని బలమైన పాడి నెట్‌వర్క్‌ను ప్రస్తావిస్తూ, ఇది పాడి భూమి. రాహుల్ గాంధీ దాని గురించి అబద్ధం చెబుతున్నారు. రెండు ఒప్పందాలలో కూడా పాడి రంగాన్ని రక్షించేందుకు మోడీజీ చర్యలు తీసుకున్నారు అని ఆయన చెప్పారు.



డంకెల్ ప్రతిపాదనలపై గత కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలపై విరుచుకుపడుతూ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వ కాలంలో మీరు డంకెల్ ప్రతిపాదనలపై సంతకాలు చేయడం ద్వారా రైతులకు హాని చేశారు. ప్రజలు 2014లో మీకు గుడ్ బై చెప్పారు. అధికారంలోకి వచ్చిన మోడీ, ఒప్పందాన్ని మార్చివేశారు. మీరు వ్యవసాయ మార్కెట్లను మొత్తం ప్రపంచానికి తెరిచి ఉంచారు, కానీ మోడీజీ వెళ్లి మీ ప్రయత్నానికి భంగం కలిగించారు. నేటికి కూడా రైతుల సంక్షేమానికి బలమైన ఆధారంగా మోడీ నిలబడ్డారు.

డంకెల్ ముసాయిదా అనేది ఉరుగ్వే విడత చర్చల సందర్భంగా ప్రపంచ వాణిజ్య చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి 1991లో తయారు చేసిన బ్లూప్రింట్. ఇది వ్యవసాయం, మేధో సంపత్తి, మార్కెట్ అందుబాటుపై విస్తృత శ్రేణి నియమాలను ప్రతిపాదించింది. తరువాత 1995లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పాటుకు దారితీసిన ఒప్పందాలకు పునాదిగా మారింది.

## రాహుల్ గాంధీ విమర్శలు

భారత్ యుఎస్ తాత్కాలిక వాణిజ్య ఏర్పాటుకు సంబంధించి బిజెపి, రాహుల్ గాంధీ మధ్య నడుస్తున్న తీవ్రమైన రాజకీయ బురద జల్లుడు నడుమ వెలువడ్డాయి. ఈ ఒప్పందం భారతీయ రైతులకు హాని చేస్తుందని ఆరోపిస్తూ, వ్యవసాయ రంగంలో దీర్ఘకాలం కొనసాగేలా విదేశీ సంస్థలను న్యూఢిల్లీ అనుమతిస్తోందా అని ప్రశ్నించారు. అలాగే, ఆయన ఎండు డిస్టిలర్స్ ధాన్యాలు, జన్యుపరంగా మార్చిన సోయా నూనె దిగుమతుల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, సేకరణ వ్యవస్థలను లేదా కనీస మద్దతు ధరలను పలచన చేయడం కోసం భవిష్యత్తులో ఒత్తిడి నిర్మాణమవుతుందా అని ప్రశ్నించారు. యుఎస్ వాణిజ్య ఒప్పందం పేరుతో మనం భారతీయ రైతులు వంచనకు గురి కావడాన్ని చూస్తున్నామని ప్రతిపక్ష నేత సోషల్ మీడియాపై ఆరోపించారు.

డిజిటల్ ఇండియా కోసం యత్నాలు రాజకీయ దాడితో పాటు, అమిత్ షా ఈ కార్యక్రమాన్ని కేంద్రం పాలన, సంక్షేమ రికార్డును నొక్కిచెప్పేందుకు ఉపయోగించుకుంటూ, సాంకేతికత ఆధారిత బట్వాడా అన్నది రేషన్ పంపిణీలో లొసుగులను అరికడుతుందని అన్నారు. పదకొండేళ్ల కిందట డిజిటల్ ఇండియా అన్నది అనూహ్యం. దాదాపు 600 మిలియన్ ప్రజలకు బ్యాంక్ అకౌంట్లు లేవు. నేడు, మోడీ నాయకత్వంలో గత 11 12 ఏళ్లగా ప్రపంచంలోని డిజిటల్ లావాదేవీలలో సగం భారత్‌లో జరుగుతున్నాయి. ప్రపంచంలో జరుగుతున్న ప్రతి రెండవ డిజిటల్ లావాదేవీ భారత్‌లోనే చోటు చేసుకుంటోందని ఆయన చెప్పారు. సిబిడిసి ఆధారిత వ్యవస్థను లీక్‌ప్రూఫ్ అని అభివర్ణిస్తూ, ఈ వ్యవస్థ అవినీతిని నిర్మూలించి, పేదలకు రేషన్ వ్యవస్థలో పారదర్శకతను తెస్తుందని ఆయన అన్నారు. ఈ నమూనాను రానున్న మూడు నాలుగేళ్లలో అన్ని రాష్ట్రాలలో అమలు చేయనున్నట్టు ఆయన చెప్పారు.

# పానగల్ రామేశ్వర ఆలయానికి యునెస్కో గుర్తింపు చర్యలు



వుదయం, నల్గొండ :

నల్లగొండ పట్టణంలోని చారిత్రాత్మక పానగల్ పచ్చల సోమేశ్వరాలయం, ఛాయా సోమేశ్వరాలయాలకు యునెస్కో గుర్తింపు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. వందల ఏళ్ల చరిత్రను సాక్షిగా నిలబెట్టుకున్న ఈ ప్రాచీన దేవాలయాలు తెలంగాణ సంస్కృతి, శిల్పకళ వైభవానికి ప్రతీకలు అని కొనియాడారు. 11-12వ శతాబ్దాలకు చెందిన ఈ ఆలయాల్లో అద్భుతమైన శిల్ప సంపద ఉట్టిపడుతుందని చెప్పారు. ముఖ్యంగా ఛాయా సోమేశ్వరాలయం గర్భగుడిలో ఎల్లప్పుడూ ఒకే విధంగా కనిపించే నీడ విశేష ఆకర్షణ అని గుర్తుచేశారు. ఈ ఆలయాలను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రేవంత్ ఒక్కడే మొనగాడా..?

**మొదటి పేజీ తరువాయి**

నిజంగా మొనగాడు అయితే... పార్టీలో ఆయన గట్టోడయితే మహబూబ్ నగర్ ఎంపీ సీటు ఎందుకు చేజారిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి బలమైన వ్యక్తి అయితే మల్కాజ్ గిరి ఎంపీ సిట్టింగ్ సీటులో ఎందుకు ఓడిపోయామో వివరణ ఇవ్వాలన్నారు. ఆయన అంత బలవంతుడే అయితే ఆదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎందుకు గెలవలేక పోయిందో జవాబు చెప్పాలన్నారు. రేవంత్ పీసీసీగా ఉన్న సమయంలో హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ లు ఎందుకు రాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన చెప్పుకుంటున్నట్లు రేవంత్ బలమైన నాయకుడు కాదన్న రాజగోపాల్ రెడ్డి... పార్టీ అధికారంలోకి వచ్చింది అంటే అది కాంగ్రెస్ పార్టీ చెమట చుక్క ఫలితమే అన్నారు. రేవంత్ తన వైఖరి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.



# శంషాబాద్ కు బాంబు బెదిరింపు




వుదయం, హైదరాబాద్ :

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోసారి బాంబ్ బెదిరింపు మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన అధికారులు తనిఖీలు చేపట్టి... ఫేక్ మెయిల్‌గా గుర్తించారు. వివరాల్లోకి వెళితే... ఆదివారం ఉదయం సింగపూర్ హైదరాబాద్ విమానంలో బాంబు పెట్టినట్లు ఓ మెయిల్ వచ్చింది. దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ అయ్యాక ప్రయాణికులను దింపేశారు. విమానంలో తనిఖీలు చేపట్టారు. ఎక్కడ బాంబ్ లభ్యం కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతేడాది డిసెంబర్ నుంచి నేటి వరకు అంటే రెండు నెలల వ్యవధిలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు 23 నకిలీ బెదిరింపు కాల్స్ వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ తరహా ఘటనలకు పాల్పడిన పలువురిని ఇప్పటికే గుర్తించి.. పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. మరికొంత మంది విదేశాల నుంచి ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు దర్యాప్తులో బహిర్గతం కావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు.

# వారిని పక్కన పెట్టొద్దు

**మొదటి పేజీ తరువాయి**

తీసుకువెళ్లారు. సంజయ్ కుమార్ పార్టీలో చేరిన తర్వాత.. తన వర్గీయులను పక్కనబెడుతూ తన వర్గానికి పెద్దపీట వేసుకుంటున్నారని ఆరోపించారు. పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న సంజయ్ ను కట్టడి చేయాలని కోరినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సవాంత్ హామీ మేరకు పార్టీ నిర్ణయానికి ... పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పార్టీ నిర్ణయాల్లో తన ఆలోచనలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. భేటీ అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని జీవన్ రెడ్డి చెప్పారన్నారు. పార్టీ నేతల్లో పొరపచ్చాలున్నప్పటికీ జగిత్యాలపై కాంగ్రెస్ జెండా ...

# హంగామా

**మొదటి పేజీ తరువాయి**

కార్పొరేషన్‌పై పడింది.

**కరీంనగర్ పీఠంపై ఉత్కంఠ**

కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక కోసం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ.. విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. రెండు పార్టీలకు సరైన మెజార్టీ రాకపోవడంతో.. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల మద్దతు కోసం క్యాంప్ రాజకీయాలకు తెరలేపాయి. 66 డివిజన్లు ఉన్న కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచింది. కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, స్వతంత్రులు 8, ఎంఐఎం 3, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 2 స్థానాల్లో గెలిచాయి. మెజార్టీ మార్కు 34 కాగా.. బీజేపీ స్వతంత్రులను తమవైపు తిప్పుకుంది. దీంతో ఇండిపెండెంట్ల మద్దతుతో కరీంనగర్ మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని ధీమాగా ఉన్న కాషాయ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి మద్దతు తెలిపిన ఇద్దరు కార్పొరేటర్లు ఇప్పుడు కాంగ్రెస్‌లోకి దూకడం చర్చకు దారితీసింది. ఇందులో భాగంగా హైదరాబాద్ సమీపంలోని శామీర్‌పేట్ రిసార్ట్‌లో క్యాంపు రాజకీయాలు జోరుగా సాగుతున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. రిసార్ట్‌లో కాంగ్రెస్ నుంచి గెలిచిన కార్పొరేటర్లతోపాటు కొందరు ఇండిపెండెంట్లు ఉన్నారని ఆరోపణలు చేసింది. వారితో ఇప్పటికే మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర రావులు చర్చలు జరిపినట్లు చెబుతున్నది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సైతం రిసార్ట్‌లో ఆయా అభ్యర్థులతో మంతనాలు జరిపినట్లు ప్రచారం జరుగుతున్నది.

**బీజేపీ టు కాంగ్రెస్..**

ఇటీవల ఫలితాలు వెల్లడైన తర్వాత బీజేపీకి మద్దతు ఇచ్చిన నలుగురు ఇండిపెండెంట్ కార్పొరేటర్లలో ఇద్దరు కాంగ్రెస్‌లో వెళ్లి ఆ పార్టీ క్యాంపులోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. వీరితోపాటు కరీంనగర్ 15వ డివిజన్ కార్పొరేటర్‌గా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి గెలిచిన సాయిజ్యోతి.. కేంద్రమంత్రి బండి సంజయ్ సమక్షంలో ఇటీవల కాషాయ కండువా కప్పుకుని బీజేపీలోకి చేరారు. ఆ తర్వాత ఒక వీడియో విడుదల చేసిన సాయిజ్యోతి..




సోమవారం జరగనున్న మేయర్ ఎన్నికలో తనకు ఇష్టం ఉన్న వారికి ఓటు వేస్తానని చెప్పడంతో బీజేపీ నేతల్లో టెన్షన్ నెలకొంది. దీంతో సాయిజ్యోతి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ కార్యకర్తలు.. ఆమె ఇంటి వద్దకు వెళ్లి ఆందోళనకు దిగారు. అయితే తన పిల్లలకు ఆరోగ్యం బాగోలేదని.. తాను వేరే ఊరికి వెళ్లినట్లు తెలిపిన సాయిజ్యోతి.. తన ఇంటి వద్ద ఆందోళన చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరిస్తూ మరొక వీడియో విడుదల చేశారు. ఇక స్వతంత్రులు, ఇతర పార్టీలకు చెందిన కార్పొరేటర్లతోపాటు.. ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లతో నంబర్ గేమ్ మార్చేసి మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే కరీంనగర్ మేయర్ సీటు రేసులో తమ పార్టీ కూడా ఉందని ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం తీవ్ర సంచలనం రేపుతోంది. బీజేపీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదని.. ఎలా మేయర్ పీఠాన్ని దక్కించుకుంటుందని ప్రశ్నించారు.

**నిజామాబాద్ పై నీరుగారిన ఆశలు**

నిజామాబాద్ కార్పొరేషన్ లో మేయర్ పీఠం దగ్గర దాకా వెళ్లిన బీజేపీ.. అనూహ్యంగా చేతులెత్తేసింది. చివరకు ఎంఐఎం మీద ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది. ఇటు కాంగ్రెస్ నుంచి ఎవరూ వచ్చే పరిస్థితి లేకపోవడంతో బీజేపీ మేయర్ పీఠంపై ఆశలు వదులుకున్నది. చివరకు కాంగ్రెస్, ఎంఐఎం మధ్య అవగాహనతో ఇందూరు హస్తానికి చిక్కింది. ఈ ఎన్నికల్లో 60 డివిజన్లలో బీజేపీ 28 స్థానాలు కైవసం చేసుకోగా, కాంగ్రెస్ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ 01 స్థానాల్లో గెలిచింది. దీంతో ఇక్కడ మేయర్ పీఠం కోసం కాంగ్రెస్, ఎంఐఎం మద్దతు కోరింది. దీనికి ఎంఐఎం అంగీకరించడంతో ఆ స్థానంలో బీజేపీకి మేయర్ పీఠం చేజారింది.

జోగులాంబ గద్వాల జిల్లా మున్సిపాలిటీ లో ఇంకా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇక్కడి మున్సిపాలిటీ లో 37 వార్డులకు గాను 19 వార్డులు మేజిక్ ఫిగర్ గా ఉన్నాయి. కానీ ఏ పార్టీ కూడా మేజిక్ ఫిగర్ ను దాటలేదు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 16 మంది గెలుపొందగా, బీ ఆర్ ఎస్ నుంచి 11, బీజేపీ నుంచి 7, స్వతంత్రులు 3 గెలుపొందారు. ఎవ్వరికీ సరైన మెజారిటీ రాకపోవడం తో స్వతంత్రుల పై ఆధారపడి వస్తోంది. ఇప్పటికే ఇక్కడి ఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ అని చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీ గెలిచిన అభ్యర్థుల తో పాటు ఇద్దరు స్వతంత్రులను కర్ణాటకలోని ఓ రిసార్ట్ కు తరలించారు. ఇద్దరు స్వతంత్రులను కలుపుకొన్న కాంగ్రెస్ మెజారిటీ 18 స్థానాల్లో ఉంది. చైర్మన్ పీఠం దక్కాలంటే మరో అభ్యర్థి మద్దతు ప్రకటించాలి. ఎమ్మెల్యే ఎక్స్ అఫిషియో ఓటుతో 19 స్థానాలు భర్తీ అయి చైర్మన్ పదవి కాంగ్రెస్ కు దక్కుతుంది. కానీ ఇక్కడే ఓ తిరకాసు ఉంది. బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటున్న బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి ఎక్స్ అఫిషియో ఓటు హక్కు వినియోగించుకుంటే చిక్కుల్లో పడతారు. ఈయన పై అనర్హత వేటు పడుతుందని ఇదివరకే తాను బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ ఎదుట ప్రకటించారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే ఆయన ఎమ్మెల్యే పదవి ని కోల్పోయే అవకాశం ఉండడం తో ఆయన ఓటు వేయక పోవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈయన ఓటు వినియోగించుకోకుంటే కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠం దక్కలంటే ఇంకా ఒక అభ్యర్థి మద్దతు అవసరం. కానీ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎంపీ మల్లు రవి తన ఎక్స్ అఫిషియో ఓటును గద్వాల లో ఉపయోగించుకుంటే చైర్మన్ పదవి కాంగ్రెస్ కు లైన్ క్లియర్ అవుతుంది. కానీ ఆయన ఓటు అలంపూర్ మున్సిపాలిటీ కి కూడా అత్యవసరం ఉంది. ఆయన ఎక్కడ ఉపయోగించుకుంటారో వేచిచూడాలి. నేడు చైర్మన్ ఎన్నిక ఎలా జరుగుతుందో అని అంతా టెన్షన్ లో ఉన్నారు.

అలంపూర్ మున్సిపాలిటీ లో ఉత్కంఠ నెలకొంది. ఇక్కడి 10 కౌన్సిల్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కి 5, బీ ఆర్ ఎస్ కు 5 చొప్పున గెలుచుకున్నాయి. సమానమైన స్థానాలు రావడం తో చైర్మన్ పదవి దక్కలంటే ఇంకా ఒక స్థానం దక్కాలి. ఇక్కడ బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే విజయుడు ఉన్నారు. ఈయన ఎక్స్ అఫిషియో సభ్యుని ఓటు వినియోగించు కుంటే చైర్మన్ పదవి దక్కుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎంపీ మల్లు రవి కూడా ఎక్స్ అఫిషియో సభ్యుని ఓటు వినియోగించుకుంటే మళ్ళీ సమానమైన ఓట్లు వస్తాయి. ఈ విషయం తేలక పోవడం తో చైర్మన్ పదవికి డ్రా పద్ధతి ని అధికారులు ఉపయోగించే అవకాశం ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం హంగ్ ఉన్న మున్సిపాలిటీ లలో కింగ్ కావాలని పావులు కదుపుతోంది.

అమరచింత మున్సిపాలిటీ లో మరింత గందరగోళం ఏర్పడింది. ఇక్కడ 10 వార్డులు ఉండగా ఇందులో కాంగ్రెస్ కు 3, బీ ఆర్ ఎస్ కు 3, బీజేపీ కి 3, ఒకటి స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. చైర్మన్ పదవి దక్కలంటే 6 మంది సభ్యుల బలం కావాలి. ఇది ఏ పార్టీ కి లేదు. మక్తల్ ఎమ్మెల్యే, మంత్రి వాకిటి శ్రీహరి ఎక్స్ అఫిషియో సభ్యుని హోదా లో ఓటు వేసినా మేజిక్ ఫిగర్ దాటదు. ఇక్కడ బీ ఆర్ ఎస్, బీజేపీ కలిసి చైర్మన్ పదవి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా కొందరు బీ ఆర్ ఎస్ అభ్యర్థుల మద్దతు కూడగట్టె ప్రయత్నం జరుగుతోంది. చైర్మన్ పదవి దక్కడం కోసం మంత్రి ఎలా చక్రం తిప్పుతారో వేచిచూడాలి.

# రాహుల్ అసత్య ఆరోపణలు

**మొదటి పేజీ తరువాయి**

తనకు ఉన్న వ్యతిరేకతను దేశంపై వ్యతిరేకతగా మలచుకున్నారని విమర్శించారు. 11 ఏళ్లుగా దేశం సాధిస్తున్న ప్రగతిని చూసి జీర్ణించుకోలేక, అధికారం దక్కదన్న అసహనంతో దేశంలో అన్నదాతలను, ఎగుమతిదారులను రెచ్చగొట్టేందుకు విఫలయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు వీటిని కూడా తిప్పికొడతారన్నారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఆదివారం ట్వీట్ చేశారు.

**రూ.45 లక్షల కోట్ల టెక్స్‌టైల్ మార్కెట్‌కు అవకాశాలు**

ప్రస్తుతం భారత్ రూ.4 లక్షల కోట్ల విలువైన వస్త్రాలను ఎగుమతి చేస్తోందని 38 అభివృద్ధి చెందిన దేశాల పరిధిలోని 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా రూ.45 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ మార్కెట్‌కు అవకాశాలు ఏర్పడ్డాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఏడు మెగా టెక్స్టైల్ పార్కులను అభివృద్ధి చేస్తోందన్న కేంద్రమంత్రి... ఇందులో ఒకటి తెలంగాణలోని వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పేరుతో డెవలప్ అవుతోందన్నారు. అమెరికా, ఇతర దేశాలతో కుదురుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కారణంగా ఎగుమతులు గణనీయంగా పెరిగి, వేల సంఖ్యలో ఉద్యోగాల కల్పన జరుగుతుందని చెప్పారు. దీంతో తెలంగాణకు కూడా పెద్ద మొత్తంలో లబ్ధిచేకూరనుందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి చెందడం, ఇక్కడి యువతకు ఉద్యోగాలు రావడం రాహుల్ గాంధీకి ఇష్టం లేదా? అని ప్రశ్నిచారు.

**పత్తి రైతులకు ఆందోళన అక్కర్లేదు:**

రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో వస్త్ర పరిశ్రమ ఎగుమతిదారులను, పత్తి డిమాండ్ తగ్గుతుందని రైతులను ఆందోళనకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. భారత వస్త్ర పరిశ్రమ రంగంలో విస్తారమైన వృద్ధి అవకాశాలు ఉన్నందున భారత పత్తికి డిమాండ్ నిరంతరం పెరుగుతుందని చెప్పారు. దీంతో రైతుల ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. భారతీయ పత్తి రైతులు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అనేక అంశాల్లో రాజీపడిన సంగతి మనందరికీ తెలుసని 2013లో బాలీలో జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రివర్గ సమావేశంలో ధాన్యం, పత్తిపై కనీస మద్దతు ధర వ్యవస్థను 2017 నాటికి రద్దు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించిందన్నారు.

# అంతంపేటలో సేవాలాల్ వేడుకలు



గట్టుప్పల్, ఫిబ్రవరి 15 ( వుదయం విలేఖరి ) :

గట్టుప్పల్ మండలం అంతంపేట పరిధిలోని రగ్యాతండలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా మరియు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఐక్యత, సమానత్వం, ధర్మాచరణకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన బోధించిన నైతిక విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. యువత ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డేపల్లినీ వదలరా ?

**మొదటి పేజీ తరువాయి**

చేసిన కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష నేతలనే సీఎం ముందు కలుస్తున్నారని విమర్శించిన కవిత.. అధికార పార్టీ నేతలను పట్టించుకోవటం లేదని దుయ్యబట్టారు. తన వ్యాఖ్యలపై ఒక్కసారి ఆలోచన చేయాలని అధికార పార్టీ నేతలను కోరారు. మీకు నిధులు రాకపోతే ఓటర్లకు మీరిచ్చిన హామీల సంగతేంటో ఒక్కసారి ఆలోచన చేయాలని కవిత చెప్పారు. సేవాలాల్ పేరుతో, ఆదివాసీల పేరుతో, ఎరుకల తెగ పేరుతో ఏర్పాటు చేస్తామన్న మూడు కార్పొరేషన్లను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నల్గొండ, నిజామాబాద్, ఖమ్మం, మహబూబాబాద్ లో ఐటీడీఏలు పెట్టాల్సిందేనన్నారు. ఐటీడీఏ లలోనే ఉద్యోగాల రిక్రూట్ మెంట్ నిర్వహిస్తామన్న కాంగ్రెస్ నేతలు అధికారంలో వచ్చాకా వాటిని పట్టించుకోవటం లేదని ఆరోపించారు.

సేవాలాల్ జయంతిని జరుపుకోవటం సంతోషంగా ఉందన్న కవిత.. దేశ వ్యాప్తంగా బంజారా జాతి మేలు కోసం కృషి చేసిన సేవాలాల్ జీవిత చరిత్రను దేశ వ్యాప్తంగా పాఠ్యపుస్తకాల్లో పొందుపర్చాలన్నారు. గోర్ భోళి భాషను కచ్చితంగా ...



చేశారు. బంజారాల్లో ఉన్న పేదరికాన్ని నిర్మూలించాలంటే ప్రత్యేక కార్యాచరణతో ప్రత్యేక నిధిని కేటాయించాలని కవిత డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు బంజారా శాఖను విభాగంగా పెట్టుకుంటాయన్న కవిత.. జాగృతి మాత్రం తన మెయిన్ బాడీలోనే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బంజారా బిడ్డకు అవకాశం ఇచ్చిందన్నారు. వెనుకబడిన జాతిని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. జాగృతిలో బంజారా, ఆదివాసీ రెండు శాఖలను పెట్టుకున్నామన్న కవిత... రెండు వర్గాల అభ్యున్నతి, హక్కుల కోసం పోరాటం చేస్తామని చెప్పారు. జీవో 33 ప్రకారం గిరిజనులకు పది శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రెండేళ్లలో అడ్మిషన్లు, ప్రమోషన్లు, ఉద్యోగాల్లో ... శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బంజారాలు, ఆదివాసీల మధ్య పంచాయితీ పెట్టే కుట్ర మానుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. బంజారా యువ మిత్రులు తండాల్లో వెలుగులు నింపేలా నాయకత్వం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కవిత అభిప్రాయపడ్డారు. అందుకు రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో తండాలను గ్రామపంచాయితీలుగా చేసుకున్నప్పటికీ సరైన వసతులు మాత్రం లేవని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలంటే ప్రతి తండాకు రూ. 25 లక్షలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. తండాల్లో రేషన్ షాప్‌లు, గ్రామపంచాయితీ, అంగన్ వాడీలు ...

# సింగరేణిని దోచుకుంటున్నారు

**మొదటి పేజీ తరువాయి**

చేత పొత్తుకు ఒప్పుకుందో, వాళ్లకు ఏం ఒత్తిళ్లు ఉన్నాయో మాకు తెలియదని వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నాయని ఆరోపించిన కేటీఆర్... సింగరేణిని కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో కేటీఆర్ మాట్లాడారు. ఈ నెల 11న వెలువడ్డ మున్సిపల్ ఎన్నికల్లో హంగ్ వచ్చిన 38 పట్టణాల్లో కాంగ్రెస్ నేతలు అరాచకాలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ఎత్తుకెళ్లి ప్రలోభాలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులను, గుండాలను బీఆర్ఎస్ అభ్యర్థుల ఇళ్లకు పంపి బెదిరింపులకు గురిచేస్తున్నారని విరుచుకుపడ్డారు. అయినా ఎక్కడా బెదరకుండా బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ధైర్యంగా ఉన్నారని చెప్పారు. నేడు జరగనున్న ప్రమాణాస్వీకారంలో సమీకరణాలు మారుతున్నాయన్న ఆయన రాష్ట్రంలో మరిన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

కేసీఆర్.. గిరిజనుల ఆత్మగౌరవానికి ...



సేవాలాల్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందని కేటీఆర్ తెలిపారు.

లంబాడా తండాలను గ్రామ పంచాయితీలుగా చేసిన మాజీ సీఎం కేసీఆర్ గిరిజనుల ఆత్మగౌరవానికి న్యాయం చేశారని వెల్లడించారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు 3,146 తండాలు, గూడేలను కొత్త గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ చొరవతో ఇప్పుడు 3146 మంది గిరిజన బిడ్డలు సర్పంచ్‌లు అయ్యారని తెలిపారు. గిరిజన తండాల్లో ఇంటింటికీ నీటి వసతి కల్పించామన్న కేటీఆర్.. నాలుగున్నర లక్షల ఎకరాలకు కేసీఆర్ ఒకే ... బిడ్డలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసీఆర్‌దే అని కేటీఆర్ స్పష్టం చేశారు. గిరిజన బిడ్డల విద్య కోసం వందలాది గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. గిరిజన వ్యాపారవేత్తలకు సీఎంఎస్‌టీ ఆంత్రప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్ తీసుకొచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రూ.లక్షలు ప్రభుత్వ సబ్సిడీ ఇచ్చామని అన్నారు. బంజారా బిడ్డలకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చామని అన్నారు. ప్రతి జిల్లాలో బంజారా భవన్‌కు స్థలం ఇచ్చామని, బంజారా భవన్‌లు కట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో బంజారాలకు మరింత అండగా నిలబడతామని ...



# జాతీయం-అంతర్జాతీయం



# రెహమాన్ ప్రమాణ స్వీకారానికి స్పీకర్ ఓం బిర్లా

**న్యూఢిల్లీ, వుదయం**





ఫిబ్రవరి 17న బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా తారిక్ రెహమాన్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత్ తరపున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరుకానున్నారు. మాజీ ప్రధాని షేక్ హసీనాను 2024లో పదవీచ్యుతురాలిని చేసిన అనంతరం జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికలలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) ఘన విజయం సాధించిన అనంతరం, పార్టీ చైర్మన్ రెహమాన్, ప్రధాని పదవిని చేపట్టనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఈ కార్యక్రమానికి బంగ్లాదేశ్ ఆహ్వానించినప్పటికీ, ఫిబ్రవరి 17వ తేదీన ముంబైలో ఫ్రెంచి అధ్యక్షుడు ఇమ్మాన్యువల్ మాక్రోన్‌తో ఆయన ద్వైపాక్షిక చర్చలు నిర్వహించవలసి ఉన్నందున ఆయన ఢాకా వెళ్లలేరు. ఈ కార్యక్రమంలో ఓం బిర్లా ఉనికి ఢాకాతో సంబంధానికి న్యూఢిల్లీ ఇచ్చే ప్రాముఖ్యతను, పొరుగుదేశాల రెంటి మధ్య పంచుకున్న ప్రజాస్వామిక విలువలను ప్రతిఫలిస్తుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రాంతీయ నాయకులలో, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్టు తెలుస్తోంది. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం భారత, చైనా, సౌదీ అరేబియా, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కతార్, మలేసియా, బ్రూనై, శ్రీలంక, నేపాల్, మాల్దీవులు, భూటాన్ సహా 13 దేశాలను ఆహ్వానించింది.

**బిఎన్‌పికి అఖండ విజయం**

పార్లమెంటులోని 297 స్థానాలలో 209 స్థానాలను బిఎన్‌పి గెలుచుకొని, దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అధికారాన్ని చేపట్టనుంది. రైట్ వింగ్‌కు చెందిన జమాత్-ఎ -ఇస్లామీ 68 స్థానాలను గెలుచుకుంది. హసీనాకు చెందిన అవామీ లీగ్‌ను ఎన్నికలలో పోటీ చేయకుండా నిషేధించారు. దాదాపు 59.44 శాతం ఓటింగ్ నమోదైంది.

పార్టీ ప్రచారంలో కీలక వ్యక్తిగా ఉద్భవించే ముందు మాజీ ప్రధానమంత్రి ఖలేదా జియా కుమారుడైన రెహమాన్, దాదాపు 17 ఏళ్లపాటు ప్రవాసంలో ఉన్నారు.

**భారత్- బంగ్లాదేశ్ సంబంధాలు**

ఫలితాల ప్రకటన వెలువడిన తర్వాత, ప్రధానమంత్రి మోడీ రెహమాన్‌తో మాట్లాడి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ తీర్పు బంగ్లాదేశ్ ప్రజలకు ఆయన నాయకత్వంపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య, ప్రగతిశీల, కలుపుకుపోయే బంగ్లాదేశ్‌కు మద్దతు ఇస్తూనే ఉంటుందని, ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి, ఉమ్మడి అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి కొత్త నాయకత్వంతో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నానని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌పై పోస్ట్ చేసిన సందేశంలో పేర్కొన్న విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ ప్రయోజనాలు న్యూఢిల్లీతో సంబంధాలను మలుస్తాయంటూ విజయానంతరం చేసిన తొలి వ్యాఖ్యలలో రెహమాన్ పేర్కొన్నారు. భారత్, చైనా, పాకిస్తాన్ వంటి ప్రాంతీయ శక్తులతో ఢాకా సమతుల సంబంధాలను కోరుకుంటుందని, ఏ దేశాన్నీ తమ యజమానిగా భావించదని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి మోడీ సందేశానికి స్పందిస్తూ, పరస్పర గౌరవం, ఒకరి ఆందోళనల పట్ల మరొకరికి సున్నితత్వ భావనలు మార్గదర్శనం చేసే నిర్మాణాత్మక సంబంధాల కోసం ఎదురు చూస్తున్నామంటూ బిఎన్‌పి ప్రతిస్పందించింది.

# భారత్ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి కట్టుబడి ఉంది – జయశంకర్

**మ్యూనిక్, వుదయం**

తమ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని పునరుద్ఘాటిస్తూ, తమ ఇంధన కొనుగోలు నిర్ణయాలు లభ్యత, వ్యయం, నష్టాలను పరిగణనలోకి తీసుకుని ఉంటాయనే స్పష్టమైన సందేశాన్ని భారత్ ప్రపంచ వేదికపై నుంచి అందించింది. రష్యా చమురు కొనుగోళ్లకు సంబంధించి భారత్ వైఖరిపై అమెరికా పదే పదే చేస్తున్న వాదనల నడుమ ఈ వాఖ్యలు వెలువడ్డాయి. మేము వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి కట్టుబడి ఉన్నాం. ఎందుకంటే ఇది మా చరిత్రలో, పరిణామంలో అది భాగంగా ఉంది. ఇది అత్యంత లోతైనది, ఇది రాజకీయ సిద్ధాంతాలకు అతీతమైన భావన అని భారత విదేశాంగ మంత్రి జయశంకర్ అన్నారు. రష్యా చమురు రంగాన్ని లక్ష్యంగా చేసుకుని అమెరికా తాజా ఆంక్షలు విధించడం, రష్యా ముడి చమురు అదనపు దిగుమతులను నిలిపివేయడానికి భారతదేశం అంగీకరించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ప్రకటనల నేపథ్యంలో ఈ స్పష్టీకరణ వచ్చింది. మ్యునిక్ భద్రతా సమావేశంలో శనివారం ప్రసంగిస్తూ, ఇటీవలి భారత్– అమెరికా వాణిజ్య అవగాహన భారతదేశ దీర్ఘకాలిక వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీస్తుందన్న వాదనను విదేశాంగమంత్రి ఎస్. జయశంకర్ తిరస్కరించారు. మాస్కో ఇంధన ఎగుమతులపై అమెరికా తాజాగా ఆంక్షలను విధించిన అనంతరం, రష్యా నుంచి మరింత చమురు కొనుగోలుకు దూరంగా ఉంటామని వాషింగ్టన్‌కు న్యూఢిల్లీ హామీ ఇచ్చిందంటూ రూబియో చేసిన ప్రకటన అనంతరం ఆయన వ్యాఖ్యలు వెలువడ్డాయి. రష్యా చమురు దిగుమతులపై యునైటెడ్ స్టేట్స్ అదనపు ఆంక్షలు విధించింది.



భారత్‌తో మా చర్చల సందర్భంగా అదనపు రష్యన్ చమురు కొనుగోలు చేయడాన్ని నిలిపివేస్తామనే హామీని పొందాం. కాగా, యూరప్ కూడా కొన్ని చర్యలు తీసుకుందని, సమావేవం సందర్భంగా రూబియో అన్నట్టు రష్యా న్యూస్ ఏజెన్సీ టాస్ పేర్కొంది. ఈ నెల ప్రారంభంలో, అధ్యక్షుడు ట్రంప్ నెలల తరబడి వాణిజ్య ఉద్రిక్తతల తర్వాత ఒక పురోగతిగా అభివర్ణిస్తూ బలమైన ప్రకటన చేశారు. రష్యా చమురు కొనుగోలును ఆపివేసి, అమెరికా నుంచి మరింత కొనుగోలు చేయడానికి భారతదేశం అంగీకరించిందని ఆయన అన్నారు.

అయితే, భారత విదేశాంగ విధాన వైఖరి, దాని స్వతంత్ర నిర్ణయాల చట్రంలోనే ఉంటుందని విదేశాంగ మంత్రి జయశంకర్ స్పష్టం చేశారు. నిర్దిష్టంగా ఇంధన సేకరణను ప్రస్తావిస్తూ, ప్రపంచ చమురు మార్కెట్ సంక్లిష్టమైనదని ఆయన అభివర్ణించారు. ఇంధన విషయాలకు వస్తే, నేడు సంక్లిష్టమైన మార్కెట్ ఉంది. యూరోప్, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో లానే భారత్‌లోని చమురు కంపెనీలు కూడా లభ్యత, వ్యయం, రిస్కులను పరిశీలించి, తమకు ప్రయోజనం కలిగించే నిర్ణయాన్ని తీసుకుంటాయని ఆయన అన్నారు.

వాణిజ్య ఒప్పందం కింద రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందా అని నేరుగా ప్రశ్నించినప్పుడు, మీ ప్రశ్నలోని అంతరార్థం నేను విశాల దృక్పథం కలిగి ఉండి, నిర్ణయాలు తీసుకుంటానా, మీ ఆలోచనతో ఏకీభవించని ఎంపికలు నేను చేసుకుంటానా అన్నది అయితే, అవును అది జరుగవచ్చు అని ఆయన చెప్పారు.

రష్యా నుంచి అదనపు ముడి చమురు దిగుమతులు చేసుకోవడం భారత్ నిలిపివేస్తుందన్న వాషింగ్టన్ ప్రకటనలను భారత్ నేటి వరకూ అధికారికంగా అంగీకరించలేదు, ఖండించలేదు.

# యుఎస్ ఆంక్షలు ఎత్తేస్తే, అణు ఒప్పందంపై రాజీ గురించి ఆలోచిస్తాం

## -ఇరాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి

**వుదయం**



అమెరికా ఆంక్షల ఎత్తివేతపై చర్చించడానికి సిద్ధంగా ఉంటే, అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్ రాజీ మార్గాన్ని పరిగణించడానికి సిద్ధంగా ఉందని ఇరాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి మాజిద్ తఖ్త్–రావంచి బిబిసి ఛానెల్‌కు తెలిపారు. బంతి అమెరికా కోర్టులో ఉందని, వారు ఒప్పందం చేసుకోవాలనుకుంటున్నారని నిరూపించుకోవాలని ఇరాన్ మంత్రి అన్నారు. వారు నిజాయితీపరులైతే, మేము ఒక ఒప్పంద మార్గంలో ఉంటామని నేను ఖచ్చితంగా భావిస్తున్నాను" అని ఆయన ఛానెల్ పేర్కొంది. కాగా, అణ్వాయుధాన్ని సేకరించేందుకు, తయారు చేసేందుకు ఇరాన్‌ను ఎప్పుడూ అనుమతించమని, అయినప్పటికీ టెహ్రాన్‌లో ఉద్రిక్తతలను పరిష్కరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దౌత్యపరమైన పరిష్కారాన్నే కోరుకుంటున్నారని యుఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో వివరించారు. ఇరాన్‌కు అణ్వాయుధం కలిగి ఉండే అవకాశాన్ని అనుమతించబోం, అది స్పష్టం అని రూబియో పేర్కొన్నారు. అణ్వాయుధం కలిగిన ఇరాన్ ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు తీవ్ర ముప్పనేది దీర్ఘకాలికంగా వాషింగ్టన్ వైఖరి. అమెరికా స్థావరాలు, ప్రయోజనాలపై దాడి చేసేందుకు గతంలో ఇరాన్ ఆసక్తిని ప్రదర్శించింది కనుకనే అమెరికా ఆ ప్రాంతంలో సైనిక దళాలను కలిగి ఉందని ఆయన అన్నారు. మధ్య ప్రాచ్యంలో తన సైనిక శక్తిని యునైటెడ్ స్టేట్స్ పెంచుకుంటున్న నేపథ్యంలో రూబియో వ్యాఖ్యలు వెలువడ్డాయి. రెండవ ఎయిర్ క్రాఫ్ట్ కారియర్‌ను అమెరికా మోహరిస్తోందన్న వార్తలు ఇటీవల వెలువడిన విషయం తెలిసిందే. ఇరాన్‌కు, అమెరికా సహా పలు అగ్ర దేశాలతో 2015లో సంతకం చేసిన ఉమ్మడి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక (జెసిపిఒ) నాటిది ఇరాన్ అణు ఒప్పందం. దీని ప్రకారం టెహ్రాన్ శుద్ధీకరణ స్థాయిని 3.67శాతానికి, యురేనియం నిల్వల స్థాయిని 300 కిలోలకు తగ్గించారు. కాగా, ఈ ఒప్పందం నుంచి యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా ఉపసంహరించుకోవడంతో ఒప్పందం 2018లో కుప్ప కూలింది. తదుపరి విడత చర్చలు మంగళవారం అణు ఒప్పందంపై తదుపరి విడత చర్చలను జెనీవాలో మంగళవారం నాడు యునైటెడ్ స్టేట్స్, ఇరాన్ మధ్య జరుగనున్నట్టు సిఎన్ఎన్ వార్తా సంస్థ పేర్కొంది. వారి ప్రకారం యుఎస్ ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ ఈ సమావేశాలకు హాజరుకానున్నారు. ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవాల్సిన అవసరాన్నినొక్కిచెప్తూ, ఒప్పందం కుదుర్చుకోలేకపోవడం బాధాకరంగా పరిణమించవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఇది జరిగింది. ఇటీవల విలేకరులతో మాట్లాడుతూ, ఇజ్రాయెలీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో సమావేశం బాగా జరిగిందని, ఇరాన్‌తో ఒప్పందం చేసుకోవాలని, లేదంటే అది ఇరాన్‌కు బాధాకరణమైన పరిణామాలకు దారి తీస్తుందని, అలా జరగడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు.

**గత చర్చలలో ఏం జరిగింది?**

ఇరాన్, యునైటెడ్ స్టేట్స్ ఏప్రిల్ 2025లో మస్కట్, ఒమన్, రోమన్, ఇటలీలో గత చర్చలను నిర్వహించాయి. అయితే, 2025 జూన్ 21–22న ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్ కింద ఇరాన్ అణు మౌలిక సదుపాయాలపై, ముఖ్యంగా కీలకమైన ఫార్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ఇది అంతర్జాతీయ చట్టం, యుఎన్ చార్టర్ ఉల్లంఘనలంటూ ఈ దాడులను ఇరాన్ తీవ్రంగా కండించింది. ఇదిలా ఉండగా, రష్యా న్యూస్ ఏజెన్సీ టాస్ ప్రకారం, ఉక్రెయిన్, రష్యా, యుఎస్ మధ్య ఫిబ్రవరి 17–18న జెనీవాలో త్రైపాక్షిక సమావేశాలు జరుగుతాయని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ ప్రకటించారు.

# ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం పట్ల ఆందోళనతో పిటిఐ నిరసనలు





**వుదయం**

మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై ఆందోళనల వ్యక్తం చేస్తూ పాకిస్తాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ (పిటిఐ) నేతృత్వంలో ఇస్లామాబాద్, కరాచీ, ఖైబర్ ఫఖ్తూన్ఖ్వా వ్యాప్తంగానిరవధిక నిరసనలు ప్రారంభం కావడంతో పాకిస్తాన్ మళ్లీ అశాంతికి లోనవుతోంది. పిటిఐ కార్యకర్తలు హైవేలను దిగ్బంధనం చేసి, టైర్లు తగులబెట్టి, ధర్నాలు ప్రారంభించారు. ఖాన్‌ను తక్షణ చికిత్స కోసం జైలు నుంచి ఆసుపత్రికి తరలించాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి షెహ్‌బాజ్ షరీఫ్, సైన్యాధ్యక్షుడు అసీమ్ మునీర్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రదర్శనకారులు నిరసనలు తీవ్రతరం చేశారు. స్వాబి, అట్టోక్‌లలో కూడా నిరసకారులు కీలక అనుసంధాన మార్గాలను దిగ్బంధనం చేశారు.

**ఆలశ్యమైన సంరక్షణ కారణంగా దృష్టికి సమస్య?**

ప్రభుత్వ సమాచారం ప్రకారం, ఖాన్ తన కుమారులతో మాట్లాడారు, తర్వాత అధికారులు ఆయనను నిపుణుల పర్యవేక్షణలో చికిత్స కోసం తరలించాలని నిర్ణయించుకున్నారు. కోర్టు ఆదేశాలను అనుసరించి అల్ షిఫా కంటి ఆసుపత్రి నుండి రెటీనా నిపుణులతో కూడిన వైద్య బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అడియాలా జైలులో ఖాన్ ఆరోగ్యం క్షీణించడం నెలల క్రితమే ప్రారంభమైందని, అక్కడ ఆయనకు అధిక రక్తపోటుకు తగిన చికిత్స అందలేదని, అది చివరికి తీవ్రమైన కంటి సమస్యలకు దారితీసిందని వర్గాలు చెబుతున్నాయి. స్పెషలిస్ట్ పరీక్ష ఆలస్యం అయిన తర్వాత వైద్యులు అతనికి సెంట్రల్ రెటినల్ వెయిన్ అక్లూజన్ ఉన్నట్లు నిర్ధారించారు.

పాకిస్తాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో వైద్య చికిత్స జరిగింది. అక్కడ అతను యాంటీ–విఇజిఎఫ్ చికిత్స పొందాడు. అయితే, అతన్ని తిరిగి జైలుకు తరలించిన తర్వాత ఇన్ఫెక్షన్ ప్రమాదాలు, ప్రక్రియ తర్వాత సంరక్షణ, ఖాన్ చికిత్సను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం గురించి ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఖాన్ తన కుడి కంటిలో చాలా వరకు దృష్టిని కోల్పోయాడని, తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడని, పిటిఐ న్యాయవాది సల్మాన్ సఫ్దార్ పేర్కొన్నారు. ఈ వివాదం పాకిస్తాన్‌లో రాజకీయ ఉద్రిక్తతలను తీవ్రతరం చేసింది, పిటిఐ సంస్థ ఉద్దేశపూర్వకంగా వైద్య సమాచారాన్ని అణిచివేస్తోందని ఆరోపించింది, అయితే ప్రభుత్వం కోర్టు ఆదేశాల ప్రకారం చికిత్స అందిస్తున్నట్లు చెబుతోంది.

# జమ్ము,కశ్మీర్ కేంద్రంగా గల డిజిటల్ హవాలా గుట్టు రట్టు

**జమ్ము, వుదయం**

జమ్ము కశ్మీర్ కేంద్రంగా వేగంగా వ్యాపిస్తున్న మ్యూల్ అకౌంట్ల నెట్‌వర్క్ గుట్టును భద్రతా ఏజెన్సీలు రట్టు చేశాయి. అంతర్జాతీయ స్కామ్ సిండికేట్లకు ఇది ఆర్థిక పునాదిగా నిలుస్తుందని దర్యాప్తుదారులు భావిస్తున్నారు. ఈ అకౌంట్ల ద్వారా పంపిన డబ్బును అంతిమంగా వేర్పాటువాద లేదా జాతి వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగిస్తుండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. గత మూడేళ్లలో, అధికారులు ఈ ప్రాంతంలో ఇటువంటి అకౌంట్లను గుర్తించి, దాదాపు 8000ల ఖాతాలను స్తంభింపచేశాయి. వివిధ దర్యాప్తు సంస్థలతో కలిసి మూడేళ్లుగా చేస్తున్న విచారణతో ఈ డిజిటల్ హవాలా వ్యవస్థ బట్టబయలయ్యింది. అక్రమ ఆర్థిక లావాదేవీలపై జమ్మూ కశ్మీర్ పోలీసులతోపాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రత్యేకంగా దృష్టి పెడుతుండడంతో, కొన్నేళ్లుగా నగదు అక్రమ రవాణాకు నేరగాళ్లు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నట్లు తేలింది. సాధారణ హవాలా మార్గాలకు బదులు డిజిటల్ హవాలాను వారు ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అనేక సందర్భాల్లో సాధారణ పౌరుల గుర్తింపు కార్డులను ఉపయోగించి షెల్ కంపెనీల పేర్లతో నకిలీ ఖాతాలు తెరుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీటి ద్వారా రోజుకు రూ.లక్షల్లో డబ్బును ఇతర అకౌంట్లకు మళ్లిస్తున్నట్లు వెల్లడైంది. బ్యాంకు అధికారులకు ఎలాంటి అనుమానం రాకుండా ఉండేందుకు భారీ నగదును చిన్న మొత్తాల్లో విభజిస్తూ లావాదేవీలు చేస్తుండటం గమనార్హం. ఒక్క స్కాం ఆపరేటర్‌కు 10 నుంచి 30 మ్యూల్ అకౌంట్లపై నియంత్రణ ఇస్తారని దర్యాప్తు బృందాలు కనుగొన్నాయి.




# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్‌పో 2026 ప్రారంభం

**న్యూఢిల్లీ, వుదయం:**




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) రంగంలో భారత్‌ను అగ్రగామిగా నిలిపే దిశగా కేంద్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే సోమవారం సాయంత్రం 5 గంటలకు న్యూఢిల్లీలోని ప్రఖ్యాత భారత్ మండపంలో ప్రధాని నరేంద్ర మోడీ 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026'ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ ఎక్స్‌పో, కేవలం ప్రదర్శనగానే కాక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'తో కలిసి నిర్వహిస్తున్నారు. ఏఐని సామాన్య పౌరుడికి ఉపయోగపడేలా చేయడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంచడం దీని ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. అంతర్జాతీయ భాగస్వామ్యంతో ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ ఎక్స్‌పోలో ఆస్ట్రేలియా, జపాన్, రష్యా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ సహా 13 దేశాల ప్రత్యేక పెవిలియన్లు ఉండనున్నాయి. కాగా, దేశవ్యాప్తంగా ఉన్న 600కు పైగా అత్యంత సామర్థ్యం కలిగిన స్టార్టప్‌లు తమ సరికొత్త ఏఐ ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శించనున్నాయి. ఈ సందర్భంగా 300కు పైగా ప్రదర్శనలు, లైవ్ డెమోలు ఏర్పాటు చేశారు. ఈ మొత్తం కార్యక్రమం పీపుల్, ప్లానెట్ , ప్రోగ్రెస్ అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా సాగనుంది.

**అగ్ర సీఈఓలతో మోడీ భేటీ..**

ఈ సదస్సు సందర్భంగా ప్రధాని మోడీ టెక్ ప్రపంచంలోని దిగ్గజాలతో కీలక చర్చలు జరపనున్నారు. శ్యామ్ ఆల్ట్‌మాన్ (ఓపెన్ ఎఐ), బిల్ గేట్స్, డేరియో అమోడెయ్ (ఆంత్రోపిక్) వంటి సుమారు 40 మంది ప్రపంచ స్థాయి సీఈఓలతో మోడీ భేటీ కానున్నారు. భారత్‌లో ఏఐ రంగంలో పెట్టుబడులు, రాబోయే ఐదేళ్లలో 17 బిలియన్ డాలర్లకు చేరనున్న భారత ఏఐ మార్కెట్ సామర్థ్యంపై ఈ చర్చలు సాగనున్నాయి.

**ఎక్స్‌పో ప్రాముఖ్యత**

పారిస్, సియోల్ తర్వాత ఈ స్థాయి సదస్సు భారత్‌లో జరగడం గమనార్హం. ఇది గ్లోబల్ సౌత్ దేశాల తరపున భారత్ ప్రాతినిధ్యాన్ని చాటి చెబుతోంది.

ఇండియా ఏఐ మిషన్ కింద 22 భారతీయ భాషల్లో శిక్షణ పొందిన 12 దేశీయ ఏఐ నమూనాలను ఈ సందర్భంగా ఆవిష్కరించే అవకాశం ఉంది.

ఇప్పటికే 2.5 లక్షల మంది సందర్శకులు, అంతర్జాతీయ ప్రతినిధులు ఈ ఈవెంట్ కోసం నమోదు చేసుకున్నారు.

# ఉష
## వుదయం సాహిత్యం

# మహోన్నత ఉద్యమకవి

" The poet, fully concious of his past and future, launches his declaration of independence to ward to world "

-- Vicente Huidobro

ప్రజా ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని కవిత్వంతో ఇటు ఉద్యమాన్ని అటు సమాజాన్ని ప్రభావితం చేసిన కవిని ఉద్యమ కవి అంటారు. సందర్భాన్ని బట్టి ఉద్యమ కవికి Activist Poet అని, Protest Poet అని, Movement Poet అని, Revolutionary Poet అనే సంబోధనలు వాడుకలో ఉన్నాయి. సామాజిక స్పృహతో, అన్యాయాలను ఎదిరిస్తూ కవిత్వం ద్వారా పోరాడేవారిని యాక్టివిస్ట్ పోయెట్ అని, క్రూర వ్యవస్థకు నియంతృత్వ ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ కవిత్వం రాసే కవిని ప్రొటెస్ట్ పోయెట్ అని, ఏదైనా ఒక నిర్దిష్ట సామాజిక లేదా రాజకీయ ఉద్యమంలో పాల్గొన్న కవిని మూవ్ మెంట్ పోయెట్ అని, సమాజంలో సమూలమార్పు కోసం విప్లవాత్మక భావాలతో కవిత్వం రాసేవారిని రెవెల్యూషనరీ పోయెట్స్ అంటారు.ఈ నాలుగు కర్తృత్వాలకు తులతూగే పాటలను తెలుగు సాహిత్యానికి అందించిన నిఖార్సైన తెలంగాణ రాష్ట్రోద్యమకవి అందెశ్రీ. పనిపాటలనుండి, పసులకాపరి అనుభవం నుండి, పల్లీయ సాంప్రదాయం నుండి పాటలు కట్టడం ఆరంభించి రాష్ట్రగీతం రచయితగా ఎదిగినతీరులో అందెశ్రీ ప్రతిభా పాండిత్యాల్లో తనకు తానే సాటి. నిరక్షరాస్యుడే అయినా సాహిత్యంలో అత్యున్నత డిగ్రీలున్నవాళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా పద్యాలను పాటలను
అరుదైన శయ్యాసౌందర్యంతో చెప్పిన మూర్తీభవించిన
శేముషి అందెశ్రీది. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకోవడం, సినిమాలకు సాహిత్యం అందించినందుకు వరించిన పలు నందిఅవార్డులను
చూసినప్పుడు వ్యక్తిత్వ వికాస ప్రసంగాలకు పాఠాలకు అందెశ్రీ జీవితం గొప్ప ఉదాహరణ.

సాహిత్య చరిత్రలో ఉద్యమ కవులు సామాజిక మార్పుకు విప్లవానికి చోదకశక్తిగా నిలిచిన సందర్భాలు
ప్రపంచ పటం మీద అనేకం.ఇందుకు 'మా నిజాం రాజు మాకు పట్టిన తరతరాల బూజు' అంటూ నిజాం రాజుపై కలం దూసిన 1940-48 మధ్య జరిగిన హైదరాబాద్ రాష్ట్ర విముక్తిపోరాటమే ప్రబల సాక్ష్యం.జార్జ్ ఆర్వెల్ పండితుడు 'Why I write' గ్రంథంలో ప్రస్తావించిన కావ్యహేతువులు 1. ధిషణాహంకారం/పాండిత్య గరిమ (Sheer Egoism), 2. సౌదర్య ప్రియత్వం (Aesthetic Enthusiasm), 3.చారిత్రక ప్రేరణ( Historical Impulse), 4. రాజకీయ ఆవశ్యకత ( Political Purpose)లలో మొదటి రెండింటికి లోబడి కాకుండగా, మహోజ్వలమైన తెలంగాణ చరిత్ర నుండి ప్రేరణ పొందిన పౌరుడిగా , మూడుకోట్ల తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే ఆత్మగౌరవం, స్వయంపాలన సాధ్యకాగలదన్న రాజకీయావసరంగా పాటకు పట్టం కట్టిన క్రాంతదర్శి అందెశ్రీ.
ప్రముఖ కవి, నవలా రచయిత, వ్యాసకర్త , డెన్మార్క్ దేశపు ఆచార్యులు తబీష్ ఖైర్ అన్నట్టు "Great literature is not written by highly skilled wordsmiths who are aware , consciously or not, of this mutual relationship of language and reality" (LITERATURE AGAINST FUNDAMENTALISM, Oxford Press, Page: 109) భాషకు వాస్తవికతక మధ్య ఉన్న లోతైన సంబంధమే గొప్ప సాహిత్యాన్ని సృష్టిస్తుంది. నిపుణులైన కవులు, రచయితలు స్పృహతో లేదా తెలియకుండానే అద్భుత పదసృష్టి చేసి మానవ అనుభవాన్ని దృశ్యమానం చేసి విశ్లేషిస్తారు. కొత్త కోణాలను, దృక్పథాలను సాహిత్యానికి చూపుతారు. ఈ కోవకు చెందిన ప్రజా కవి, వాగ్గేయకారుడే అందెశ్రీ.

ఇదే సందర్భంలో ఉద్యమకవులు రచయితలేం చేస్తారు? అనే ప్రశ్నను వేసుకుంటే- ఇదిగో ఈ సమాధానాలు మనకు లభిస్తాయి.



ఉద్యమ కవులు 1 చైతన్య రథసారధులు:- సామాన్యుల్లో ఉన్న అజ్ఞానాన్ని పోగొట్టి, వారి హక్కుల కోసం పోరాడతారు. 2.అన్యాయం పై గళమెత్తే ధీరులు:- అ ణ చివేత కు భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు నిరంకుశ పాలకులమీద వీరోచితంగాయుద్ధం ప్రకటిస్తారు. 3. విప్లవ సందేశకులు:- పాండిత్యం కంటే ప్రజలకు అర్థమయ్యే వాడుక భాషలోనే కవితలు సృజిస్తూ పాటలు కడుతూ సరళమైన భాషలో విప్లవ సందేశాలను చేరవేస్తారు. 4. స్ఫూర్తి దాతలు:- జైళ్లు, శిక్షలు, ఆంక్షలు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రజల్లో ధైర్యాన్ని నింపుతూ స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారు . 5. కలం యోధులు: - ఆ క లి, పేదరికం, కుల వివక్ష ,అ స మా న త లు, నిరుద్యోగం, వ ల స లు, దోపిడీ వంటి వాస్తవ పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వర్ణిస్తూ సామాజిక సమస్యలపై దండెత్తి ప్రజలకు అండగా ఉద్యమకవులు మహత్తరమైన పాత్రనిర్వహిస్తారు.
6.మార్పు ఏజెంట్లు:- సామాజిక మార్పుకు పునాదులు వేస్తూ విప్లవానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తారు. ఈ పాత్రలన్నిటినీ అందెశ్రీ
మహోన్నతంగా నిర్వహించాడు. కనుమరుగవుతున్న మనిషితనం జాడను గురించి, నానాటికీ మృగ్యమవుతున్న మానవీయ విలువలను గురించి చింతిస్తూ ప్రపంచీకరణ మాయాజాలంపై ధ్వజమెత్తుతూ అందెశ్రీ రాసిన 'మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు' తెలుగు ప్రపంచీకరణ వ్యతిరేక సాహిత్యంలో అత్యంత ప్రజాదరణ పొందిన పాట( लोकप्रिय गीत/प्रचलित गीत/जनप्रिय गीत/ Popular Song) గా ప్రజలనోళ్లలో రికార్డై వుంది.

ఉద్యమ కవులను, కళాకారులను 'సాంస్కృతిక సైనికులు(Cultural Soldiers)'గా మావో మహాశయుడు అభివర్ణించడం మనకు తెలిసిందే. ఏదేని ప్రజా ఉద్యమం విజయవంతం కావడానికి తుపాకీ పట్టిపోరాడే సైనికశక్తి ఎంత ముఖ్యమో,కలం పట్టి రచనలుచేసే కవులు కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నాడు.1942లో జరిగిన ప్రసిద్ధ 'యెనన్ కాన్ఫరెన్స్' లో మాట్లాడుతూ " In our struggle for the liberation of the Chinese people there are various fronts, among which there are the fronts of the pen and of the gun, the cultural and the military fronts. To defeat the enemy we must rely primarily on the army with guns. But this army alone is not enough; we must also have a cultural army, which is absolutely indispensable for uniting our own ranks and defeating the enemy"( Mao Speech May 2, Talks at the Yenan Forum on Literature and Art- Selected works of Mao Tse- Tung, Marxists.Org) కవులు తమ రచనల ద్వారా ప్రజలను చైతన్యపరిచే అజేయమైన సైన్యంగా పనిచేయాలని మావో సేటుంగ్ పిలుపునిచ్చారు.
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంకోసం జరిగిన( 2000-2014) మలిదశ ఉద్యమంలో రాజకీయ పక్షాలు ప్రజలు సైనికుల మాదిరి పోరాడితే, కవులు రచయితలు, కళాకారులు ముఖ్యంగా 'తెరవే' ( తెలంగాణ రచయితల వేదిక) ఆధ్వర్యంలో దశాబ్దన్నర కాలం సాంస్కృతిక సైన్యంగా అలుపెరుగని పోరాటం చేశారు.
ఈ తెలంగాణ సాంస్కృతిక సైన్యంలో అత్యంత ప్రముఖుడుగా స్వర్గీయ అందెశ్రీ గుర్తింపు పొందాడు.
తెలంగాణోద్యమ ప్రారంభంలో 'తెలంగాణ చుక్కనీళ్లు లేనిదాన' అనే పాటను,ఉద్యమం ఊపందుకున్న కీలకమైన సమయంలో ' జయజయహే తెలంగాణ ' రాష్ట్రగీతాన్ని, నాటి కేంద్ర ప్రభుత్వం డిసెంబర్- 9 ప్రకటనానంతరం తలెత్తిన ' యూ టర్న్' రాజకీయసంక్షోభంలో ' జై బోలో తెలంగాణ గళగర్జనల జడివాన' సమర గీతాన్ని అందెశ్రీ తన వీరోచిత గాత్రం ద్వారా తెలంగాణ యావత్ ప్రజానీకానికి ఆశయ నిబద్ధతను ఆవేశక్రమతను నూరిపోస్తూ సభలను ఉర్రూతలూ గించాడు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించేవరకు సకల జనులతో మమేకమై తెలంగాణ 'ఆట - పాట, ధూంధాం' జాతీయ అంతర్జాతీయ వేదికల్లో రాష్ట్రోద్యమానికి ఇంధనంలాంటి భావజాలాన్ని చైతన్యధారను ప్రోదిచేశాడు.

అందెశ్రీ ఉద్యమగీతాల్లో ఇంగ్లాండ్ సాహిత్య విమర్శకుడు, The Spectator ముఖ్య సంపాదకుడు J.D. Sctott తన Poetry of 1950s గ్రంథంలో పేర్కొన్న విధంగా 'Movement Poetry' లక్షణాలు ' 1.స్పష్టత మరియు భాషా సరళత( Clarity and simplicity of language),2.భావోద్వేగ నిగ్రహం ( Emotional restraint), 3. మేధోనిర్మాణం (Intellectual structure),4 సామన్య ప్రజల జీవికను వస్తువుగా స్వీకరించడం ( Focus on the Ordinary and Domestic Life), 5. ఆధునికత పై తిరుగుబాటు (Reaction on Modernity), 6. కాల్పనికతా వ్యతిరేకతా స్వరం ( Anti Romantic Tone), 7. వ్యంగ్య వ్యాజోక్తి ప్రయోగం( Use of Irony and Understatement),8. మధ్యతరగతి భావోద్వేగం ( Middle Class Sensibility ,9. సాంప్రదాయ రూపం మరియు ఛందోప్రక్రియ (Traditional form and Metrical Discipline)' వస్తు శిల్పాలుగా అమరిపోవడం ఒక విశేషం. లోకకవిగా, మన కాలపు
కాళిదాసుగా సాహిత్యలోకం చేత అమిత ప్రశంసలందు కున్న అందెశ్రీది విలక్షణ వ్యక్తిత్వం. ఉద్యమకవిగా "అందెశ్రీ ఎప్పుడూ తనదైన ప్రపంచంలో ఉండేవారు.ఒక ఆలోచనల మధనం ఆయనలో నిత్యం జరుగుతూ ఉండేది.ఎవరినైనా పలకరింపుతో సరిపుచ్చేవాడు.కానీ ఒక్కసారి స్టేజ్ ఎక్కి మాట్లాడటం మొదలు పెడితే ఆయన పోటెత్తిన అల..ఎప్పుడు ఆ అల తీరం చేరుతుందో మనం చెప్పలేం"( సి.యస్. రాంబాబు,మన కాలపు కాళిదాసు,మిసిమిమాసపత్రిక,డిసెంబర్,2025- పుట:41). గత రెండు సంవత్సరాల క్రితం సంపాదకత్వం వహించి ముద్రించిన సాహిత్య బృహత్ సంకలనం ' నిప్పుల వాగు'ను పోలిన కార్యదీక్ష అందెశ్రీది. నిర్భీతి, నిజాయితీ, సచ్చీలత,ఎవరికీ దేనికీ లొంగని తత్వం తను బతికిన కాలం మీద ఆయన చేసి వెళ్లిన చెరగని సంతకాలు. ఉద్యమ కవుల స్వభావాన్ని సృజన మగ్నతను వితర్కిస్తూ సుప్రసిద్ధ సాహిత్య చరిత్రకారుడు, విమర్శకుడు Martin Puchner ' Poetry of Revolution ' గ్రంథం The History and geography of Creation అధ్యాయంలో " Text is more an artistic declaration of independence, a post colonial gesture of rebellion, than a self- concious let alone self- declared manifesto" రచన ఒక స్వేచ్ఛాయుత కళాత్మక ప్రకటన,వలసవాదానంతర పరిస్థితులమీద తిరుగుబాటు బావుటా, స్వీయ స్పృహ, స్వీయ నిర్ధారిత మ్యానిఫెస్టో కంటే ఉ త్కృష్టమైంది" అంటాడు. ఈ వ్యాఖ్య ఉద్యమ కవులందరికీ అక్షరాలా వర్తిస్తుంది. స్వర్గీయ డా. అందెశ్రీకి మిక్కిలి వర్తిస్తుంది.



- డా.బెల్లి యాదయ్య
9848392690

## భారతీయ కవిత

### నా తోడు

నిశ్శబ్దమూ నేనూ పక్క పక్కనే కూర్చుంటాం
ఆ పక్కన పారే నది మమ్మల్ని ఆశ్చర్యంతో అడిగింది
"మీరెందుకు మాట్లాడుకోవడం లేదు? "

మెల్లగా వాలిపోబోతూ మధ్యాహ్నపు వెలుతురు
విస్మయంతో అడిగింది
"మీరెందుకు మాట్లాడుకోవడం లేదు? "
అలసి ఇక ఎగరలేక పడిపోయిన ఒక ఆకు
దూరం నుంచి అడిగింది
"మీరెందుకు మాట్లాడుకోవడం లేదు? "

ఒక పరిమళ భరిత పవనం అటుగా వచ్చి అంది
"నేను వసంతాన్ని, మీరిద్దరూ మాట్లాడుకోవడం లేదెందుకు? "
దూరాన ఉన్న రైల్వే ట్రాక్
ముందుకు సాగుతున్నట్లుగా ఉంది దూరపు బంధువు లాగా-
ఆవరించిన నిస్సవ్వడిని ఒడిసి పట్టాలని
మెత్తని మబ్బుల గుంపొకటి యత్నిస్తోంది
ఎక్కడికెళ్లాలో తెలియని ఒక శూన్యం
నాకూ నిశ్శబ్దానికీ మధ్యకు దూసుకొచ్చింది
దర్పంతో ఒక పుష్పం మాకేసి పొగరుతో తేరిపారి చూస్తున్నది
ఉత్కంఠను భరించలేక భూమధ్యరేఖ
మా దగ్గరి దగ్గరికొచ్చింది

అవన్నీ
వాటి వాటి పంథాల్లో యత్నిస్తున్నాయి
మేమెందుకు మాట్లాడుకోవడం లేదో
తెలుసుకోవాలని

మేము మాట్లాడుకోవడమే మొదలిడితే
నిశ్శబ్దం ముక్కలు ముక్కలుగా విరిగిపోతుందనీ
నేనూ అందరిలాగే మళ్ళీ ఒంటరినైపోతాననీ
వాటన్నిటికీ నేను ఎట్లా అర్థం చేయించాలి ?

బెంగాలీ మూలం :
ప్రబల్ కుమార్ బసు
ఆంగ్లానువాదం : బర్నాలీ రాయ్

# విందు తరువాత

"పర్సనల్ ఈజ్ పొలిటికల్" , అనే మాటను చాలాసార్లు విన్నాం . కానీ దాన్ని జీవితానికి అప్లై చేసుకోవటం ఇబ్బందే . పూర్తి వ్యక్తిగతంగా కనబడే మానవ సంబంధాలనూ , భావోద్వేగాలనూ రాజకీయమైనవిగా అర్థం చేసుకోవటం కష్టంగా ఉంటుంది . అందుకే సీరియస్ రాజకీయాల్లో పనిచేసే నాయకులు , మేధావులూ కూడా వ్యక్తిగత – రాజకీయ జీవితాలను చాలా కన్వీనియెంట్ గా విడదీసుకుని బతికేస్తూ ఉండగలుగుతారు .మానవ సంబంధాలు _ అన్నిటికన్నా స్త్రీ – పురుషుల నడుమ ప్రేమ అనే సంబంధం చుట్టూ సాహిత్యమూ , కళలూ అల్లిన కాల్పనికత , మార్మికతా అంతాఇంతా కాదు . అది ఒకేఒక వ్యక్తిపై అసంకల్పితంగా పుడుతుందని ; సామాజికమైన అన్ని అంతరాలనూ గెలిచి వికసిస్తుందనీ , శాశ్వతంగా నిలిచి వెలుగుతుందనీ అవి చెబుతాయి . పరస్పర హింసకూ, ద్రోహానికీ పాల్పడిన జంటల నడుమ సైతం ప్రేమభావన కొనసాగగలదని చిత్రించే ప్రేమకథలకు కూడా కొదువలేదు . సమాజమూ, సాహిత్యమూ ప్రచారం చేసే ఈ కాల్పనిక ప్రేమ భావాలను " విందు తరువాత" అనే ఒక చిన్న కథతో పూర్వపక్షం చేశాడు రష్యన్ రచయిత , లియో టాల్ స్టాయ్. ఇవాన్ వసీలియెనిచ్ , వారెంక అనే యువజంట నడుమ జరిగిన ప్రేమ – వైఫల్యాల కథ ఇది . నిజానికి ఈ కథలో వీళ్ళిద్దరికన్నా ముఖ్యమైన పాత్ర , కథను నడిపే సూత్రధారి , ప్రేమ!
ఔను! ఆ ఇద్దరు వ్యక్తులను ఆధారం చేసుకుని ఏర్పడిన ప్రేమ , తనకుతానొక స్వతంత్ర అస్తిత్వమై వాళ్ళ స్థానాలను నిర్దేశించిన ఒక రాజకీయ భావజాలంగా పరిణమించిన ప్రాసెస్ ను రచయిత ఎంత నేర్పుతో చిత్రించాడో చూడాలంటే కథలోకి వెళ్ళాలి _
ఇవాన్ వసీలియెనిచ్ అనే వృద్ధుడు తన యవ్వన కాలపు ప్రేమకథను కొందరు యువకులకు వివరించి చెబుతుండగా కథ
మొదలవుతుంది . ఆ కథ 1840 లలో జరిగిందని చెప్పాడు ఇవాన్ . అంటే జార్ చక్రవర్తుల నిరంకుశ పాలన సాగుతున్న కాలం .
ఇవాన్ అప్పట్లో యూనివర్సిటీ విద్యార్థి . సంపన్న కుటుబానికి చెందిన అందమైన యువకుడు . వారెంకా అనే అమ్మాయితో గాఢమైన ప్రేమలో ఉన్నాడు . ఆమె జారు ప్రభుత్వం లోని ఒక కల్నల్ కూతురు . గొప్ప సౌందర్యవతి . ఒక ఉన్నతాధికారి ఇంట్లో జరిగిన విందుకు ఇవాన్ హాజరయ్యాడు . వారెంకా కూడా ఆమె తల్లిదండ్రులతో కలసి అక్కడికి వచ్చింది . ఆమెతో గంటల తరబడి నృత్యం చేస్తూ మైమరిచి పోయాడు ఇవాన్ . వారెంకా తండ్రికి ఒకప్పుడు గొప్ప డాన్సర్ గా పేరుంది . అతిథుల కోరికపై ఆయన కూతురితో కలిసి నృత్యం చేశాడు .వయసు పైబడుతున్నా అలవోకగా , అందంగా నృత్యం చేసిన ఆయన నైపుణ్యానికి ఇవాన్ ముగ్ధుడయ్యాడు . పైగా కల్నల్ అందమైన రూపమూ , సమ్మోహకమైన చిరునవ్వూ
అచ్చంగా కూతురి పోలికే . ఆమెను అంత విలాసవంతంగా , అపురూపంగా చూసుకుంటున్న ఆ తండ్రిని చూసి " ... ప్రేమాతిశయంతో నా నిండు హృదయాన్నేఆయనకు అంకితం ఇచ్చేశాను !" , అన్నాడు ఇవాన్ తన కథ చెప్తూ . ఆయన కూడా ఇవాన్ ను ఆప్యాయంగా పలకరించాడు. విందునుండి ఇంటికి వచ్చేసరికి తెల్లవారబోతోంది . తనతో చనువుగా , ప్రేమగా మెలిగిన వారెంకా జ్ఞాపకాలతో ఉక్కిరిబిక్కిరై నిద్రపట్టక షికారుకు బయల్దేరాడు ఇవాన్ . వారెంకా ఇంటి పక్కనే ఉన్న మైదానాన్ని సమీపిస్తూ ఉండగా పిల్లనగ్రోవి సంగీతమూ , భేరీ ధ్వానమూ వినబడ్డాయి .
అక్కడ సాయుధులైన సైనికులు రెండు వరుసలుగా బారులు తీరి నిలబడి ఉన్నారు . వాళ్ళ వెనుకగా భేరీనీ , పిల్లనగ్రోవినీ వాయించే వాద్యగాళ్లున్నారు . నడుముదాకా నగ్నంగా ఉన్న ఒక మనిషిని తుపాకికి చేతులు విరిచికట్టి ఇద్దరు సైనికులు ముందుకు నెడుతూ నడిపిస్తున్నారు . ఇరు వైపుల సైనికులు ఆ మనిషిని కొరడాలతో గొడ్డును బాదినట్టు బాదుతున్నారు . సైన్యం నుండి పారిపోటానికి ప్రయత్నించిన ఒక తార్తారును వాళ్ళు శిక్షిస్తున్నారని ఇవాన్ తోబాటు నడుస్తున్న ఒక కమ్మరి చెప్పాడు . ఆ శిక్షను పర్యవేక్షిస్తూ యూనిఫాంలో ఠీవీగా నడుస్తున్న మిలిటరీ అధికారిని చూసి నివ్వెపోయాడు ఇవాన్ .ఆయన – వారెంకా తండ్రి !
ఖైదీ విలవిలలాడుతూ " సోదరులారా ! నామీద దయచూపండి" , అంటూ వేడుకుంటున్నాడు . అతడి శరీరం " తట్లుతేలి , చెమ్మగిలిపోయి , ఎర్రగా కమిలిపోయి , అదొక మనిషి శరీరమని నమ్మడానికే సాధ్యం కాకుండా ఉంది".ఆ దుస్థితికి కాస్త చలించిన ఒక బక్కచిక్కిన సైనికుడి కొరడా గురితప్పి , ఖైదీ వీపుపై కొంచెం తేలిగ్గా పడింది . కల్నల్ ఉగ్రుడై " గురి తప్పుతావా? గురి తప్పినందుకు ఇదీ నీకు !" అంటూ ఆ సైనికుడి ముఖంపై తన బలమైన చేతితో ఫెడీమని కొట్టాడు . ఆ చేతికి మెత్తని ' షామోయ్ గ్లవ్ !" . గత రాత్రి వారెంకా చెయ్యిపట్టుకుని మనోహరంగా నాట్యం చేసిన అదే చెయ్యి – అప్పుడు తొడుక్కున్న అదే అందమైన మెత్తని గ్లవ్ !
ఇవాన్ " గుండెల్లో నొప్పి ముంచుకొచ్చింది . ఆ చోట తాను ఉన్నందుకు సిగ్గు వేసింది . భళ్ళున వాంతి చేసుకుని ఈ దృశ్యం కలిగించిన భయాన్నంతటినీ కక్కెయ్యాలని అనిపించింది". సగం స్పృహలేని స్థితిలో ఇల్లుచేరి పడిపోయాడు .
అతడి మనసులో ఒకటే ఆలోచన _
" నేను చూచినదంతా అంత నిబ్బరంతో జరిపించి,అదంతా కూడా తప్పకుండా అవసరమేనని అందరిచేత అంగీకరించబడినప్పుడు _ వారందరూ గ్రహించిన విషయం దేనినో నేను గ్రహించలేక పోతున్నానన్నమాట."
తను గ్రహించలేక పోతున్నది, అంగీకరించలేక పోతున్నది అయిన విషయం ఏమిటో స్పష్టంగా అర్థం అయ్యేసరికి అతడి జీవితమే ఒక పెద్ద మలుపు తిరిగింది . ఆనాటి వరకూ ఇవాన్ కు మిలిటరీ ఉద్యోగంలో చేరాలనే ఆసక్తి ఉండేది . ఇప్పుడిక మిలిటరీ ఉద్యోగమే కాదుకదా , ఏ ఉద్యోగంలోనూ చేరలేక పోయాడు చివరి వరకూ .
" మరి మీ ప్రణయగాథ ఏమైంది?" అని అడిగాడు ఒక వ్యక్తి .
" ఆనాటినుంచి ప్రణయం హరించి పోయింది". అన్నాడు ఇవాన్ .

★ ★ ★

ఏం చెబుతోంది ఈ కథ? విందు తరువాత ఇవాన్ చూసిన ఆ దృశ్యానికి , వారెంకా మీద అతడి ప్రేమ హరించిపోవటానికీ సంబంధం ఏమిటి? ఆమె తండ్రి చేసిన చర్యకు ఆమె బాధ్యురాలు అవుతుందా ? అసలు టాల్ స్టాయ్ దృష్టిలో ప్రేమంటే ఏమిటి? కథ పొడవునా చేసిన కొన్ని వర్ణనలతో , ప్రతీకలతో తను చెప్పదలచుకున్న విషయాన్నినిర్మించుకుంటూ వస్తాడు రచయిత . వారెంకతో ప్రేమలో పడిన కొత్తలో ఇవాన్ మనసంతా ఆమె సౌందర్యమూ, సౌకుమార్యమూ నిండిపోయాయి. నాజూకైన వస్త్రధారణతో, ఖరీదైన అలంకరణతో ఆమె మెరిసిపోతోంది . ఆమె వేసుకున్న బూట్లు కూడా ఎంత మృదువైన వెల్వెట్ తో ప్రత్యేకంగా తయారయ్యాయో అతడు గమనించాడు . ఆమె అలవాట్లలో , కదలికల్లో నాగరికత ఉన్నది . ఆమె వర్చస్సులో, చిరునవ్వులో " రాజ తేజస్సు" , " మహారాణి ఠీవి" చూసి ముగ్ధుడయ్యాడు . అచ్చంగా ఆమె పోలికలతో, ఆమె వలెనే చిరునవ్వు నవ్వే ఆమె తండ్రిని చూస్తూనే " నా నిండు హృదయాన్నే ఆయనకు అంకితం ఇచ్చేశాను" , అన్నాడు ఇవాన్. ఆ ప్రేమభావన అతడి హృదయాన్నే కొత్తగా మార్చివేసింది . " ...వారెంక యెడల నా ప్రేమ , నా హృదయాంత రాళంలో ఉన్న ప్రేమనంతటినీ కట్లుతెంచుకుని ప్రవహించేట్టు చేసింది. ఆ సమయంలో నాలో ఉన్న ప్రేమ అంతటితోనూ సర్వ ప్రపంచాన్నీ నా హృదయానికి హత్తుకున్నాను ... అందరినీ నేను మనోవాక్కాయకర్మలా ప్రేమించాను". " నాలో సర్వమానవాళి పట్ల కరుణరసం పుట్టుకొచ్చి , నేనొక నూతన జన్మ ఎత్తినట్టూ , నేనీప్రపంచంలోని మనిషినే కానట్టూ ; చెడుపూ , అపకారమూ అంటే ఏమిటో నేను ఎరగనే ఎరగనట్టూ , ఎంతసేపూ మంచి తలచటమే , ఉపకారం చేయటమే నేను ఎరిగినట్టూ అనిపించింది". ఈ స్థితిలో ఆరాత్రి ఆలస్యంగా ఇల్లు చేరిన తనకు ఎప్పటివలె సేవలు అందించటానికి నిద్రలోంచి లేచిన నౌకరును చూసి ఎన్నడూ లేనంత కనికరం కలిగి ,. వెళ్లి పడుకోమన్నాడు .
ఇవాన్ లో కలిగిన ఈ పరివర్తనను వర్ణిస్తూ ,'ప్రేమ' కు ఒక సొంత అస్తిత్వాన్ని ఇచ్చాడు రచయిత . ఆయన దృష్టిలో అదొక వ్యక్తిగత సంస్కారం . ఏ ప్రత్యేక సందర్భంలోనో , ఏ వైయక్తిక కారణం వల్లనో అది మేల్కొనవచ్చు . తరువాత ఆ చిన్న పరిధిలో అది ఇమడదు . మానవ హృదయాన్ని సున్నితమైన స్పందనకు లోనుచేస్తుంది ; ఆధిపత్యాన్ని ధిక్కరించి, స్వేచ్ఛకు సన్నిహితం అవుతుంది .
అందుకే ఇవాన్ హృదయం ,బలవంతపు బానిసత్వం నుండి తప్పించుకోడానికి ప్రయత్నించి దెబ్బలు తింటున్న ఖైదీ పక్షానికి అసంకల్పితంగానే



చేరిపోయింది .గతరాత్రి తనకెంతో దగ్గరగా, గౌరవనీయుడిగా తోచిన కల్నల్ ముఖం చూడటానికే జుగుప్స , భయం కలిగాయి . రాత్రి నాట్యంలో నాజూకుగా అడుగులు వేసిన ఆ తోలుబూట్ల పాదాలు , శిక్ష అమలుచేయిస్తూ ఈ మైదానంలో కఠినంగా నడుస్తున్నాయి . గురితప్పిన సైనికుడి ముఖంపై పిడి గుద్దులు కురిపించిన ఆ బలమైన చేతికి రాత్రి తొడుక్కున్న అదే నాజూకైన గ్లవ్ ! అతడి అందమైన ముఖంలో స్పష్టంగా వారెంక పోలికలు ! ఇవాన్ లో ప్రేమ మైకం వదిలిపోయింది.
ఆ కల్నల్ నిబ్బరంగా , ఎంతో సహజమన్నట్టుగా జరిపిస్తున్న దారుణాన్ని పూర్తి అంగీకారంతో స్వీకరిస్తున్న ' అందరికి' , తనకూ నడుమ ఏర్పడిన అంతరం ఏమిటో స్పష్టపడింది . నిరంకుశ రాచరికానికి సేవచేస్తూ ,తమ ప్రయోజనాలను నెరవేర్చుకునే సంపన్నవర్గం లోని నాగరికుల నడుమ ఈ కొత్త సున్నితత్వాన్ని పొందిన తాను ఇమడలేడు . ఆ 'అందరిలో' నూ వారెంక కూడా భాగమే. ఆమె ఇంటి పక్కనే ఉన్న మైదానంలోనే కల్నల్ ఈ శిక్షలను అమలు చేస్తాడు కనుక , అది ఆమె కంటపడుతూనే ఉంటుంది . దాని కారణంగా ఆమెకు తండ్రిపై ప్రేమ తగ్గలేదు . ఆయన సమకూర్చే విలాసాలను ఆమె నిరభ్యంతరంగా అనుభవిస్తూనే ఉంటుంది .ఈ ఎరుక ఇవాన్ ను కొత్త మనిషిని చేసింది . వారెంక తన ప్రేమకు తగిన వ్యక్తి కాదని తేల్చి చెప్పింది . అంతవరకూ తనను సమ్మోహ పరిచిన ఆమె ముఖంలోని తండ్రి పోలికలు అతడిని భయపెట్టాయి . ఆమెకేగాక ,ఆమెకు సంబంధించిన ఉన్నత వర్గాల నాగరిక సమాజానికి కూడా అతడు దూరమయ్యాడు . ప్రజా వ్యతిరేకమైన నిరంకుశ రాచరికంలో ఒక ఉద్యోగిగా భాగం కావటానికి నిరాకరించాడు .
ఈ కథ ఎక్కడా రాజకీయ నినాదాలను మాట్లాడదు . కానీ శతృపూరితమైన అంతరాలు కొనసాగుతున్న సమాజంలో ఏ మానవ సంబంధమూ రాజకీయాలకు అతీతంగా ఉండజాలదని అతి స్పష్టంగా చెబుతుంది . ప్రేమ అనే భావనను దాని అసలైన అర్థంలో నిర్వచిస్తుంది . అది ఆధిపత్యానికి వ్యతిరేకంగా స్వేచ్ఛను
ప్రకటించాలని , బలహీనుల పక్షాన నిలబడాలనీ నిర్దేశిస్తుంది . అది తనకు తగిన వ్యక్తులను తానే వెదికి ఎన్నుకుంటుంది తప్ప , అనర్హులపై ఆధారపడి బతకబోదని కళాత్మకంగా ప్రతిపాదిస్తుంది ఈ కథ .
" వ్యక్తిగతం కూడా రాజకీయమే" నన్న రాజకీయ అవగాహనను ఇవ్వటానికి సృజనాత్మక సాహిత్యం ఎంతగొప్ప వాహిక కాగలదో ఈ రచనతో రుజువుచేశాడు టాల్ స్టాయ్ .



ఎస్ కాత్యాయని
6303805727

# మనిషి కోసం

నేను మనుషుల కోసం వెతుకుతున్నాను
ఉదయపు సూర్యుని ముఖానికి వెచ్చగా
పూసుకున్న గుడ్ మార్నింగ్ కోసం దీక్షగా
చూస్తున్నాను
నెత్తి పైన నీలాకాశం గొడుగు కింద హరిత
హరితంగా నన్ను
పలకరిస్తున్న పక్షులు
అప్పుడప్పుడు సిడ్నీ బతుకు రోడ్డుమీద కార్లయి
పరిగెత్తుతున్న మనిషి ఆయుష
ఒక పెద్ద ఉడత ఆధునిక యుద్ధంలో ఏం వారధి
కట్టాలనో ఏమో మరి కిచకిచమంటూ పరిగెత్తింది
రెండు కుక్కల జీవితం గొలుసులను రెండు
చేతుల పట్టుకుని పరుగు తీస్తున్న ఆస్ట్రేలియా
ప్రగతి, ఈ ఇంటి మీద కాకి
ఆ ఇంటి మీద ఎన్నిసార్లు వాలనీ గాక
పరస్పరం పలకరించుకోలేని
అమిత్ర దేశాలు ఆ గృహాలవాసులు
అదేం చిత్రమో
భారతీయ గ్రామాలు

ఆస్ట్రేలియా సీసాలో చేరిపోయి
తల్లి పేగునే మరిచిపోయాయి.
గుబురు చెట్ల మధ్యనుండి
కారిపోతున్న తెల్లారి వెలుగుల్ని
ఉదయం నడక పాదాలతో
రోడ్లని ముద్దు పెట్టుకుంటున నేను నన్ను వెతుక్కుంటున్న
కోడు తెలియని ఆ ఇంటితాళం
అభద్రతతో నన్ను దిగులుగా చూస్తుంటే
నడచి వచ్చిన అడుగుల విశ్రామాన్ని
అక్షర లేపనంలో
స్మృతిస్తున్నా.



కాంచనపల్లి
గోవర్ధన్ రాజు
9676096614

# నిప్పుల సంతకం

మతం పేరుతో
మీరు వెలిగించేది దీపం కాదు–
అది ద్వేషపు అగ్ని.
అది వెలుతురునివ్వదు,
కాలుస్తుంది.

ఆ విద్వేష కీలల్లో
పావుగా మారేంత బలహీనుడు కాదు దేవుడు.
కానీ మీరు
ఆయన్ని భయానికి ముఖచిత్రంగా మార్చుకుని,
రక్తానికి లైసెన్సుగా వాడుకుంటున్నారు.
చట్టం మీ చేతిలో
చుట్టంగా మారింది.
రాజ్యాంగం
మీ నోట్లో చేదు గుళికలా
నలిగిపోయింది.
న్యాయం
ఎప్పుడో మీ నుంచి
దారి తప్పింది.
మీకు ప్రశ్నంటే భయం.
ఎందుకంటే
నియంతృత్వం
ఎప్పుడూ నిజాన్ని తట్టుకోలేదు.
అందుకే
ఈ అబద్ధాల ప్రచారంలో
ప్రశ్న నేరంగా మారి
దోపిడీ చట్టబద్ధమవుతోంది.

ఒక వర్గాన్ని బూచిగా చూపించి
దేశాన్ని రెచ్చగొట్టడం–
మీ అసమర్థ పాలనా తత్వం.
మొదట ఒకరు,
తర్వాత మరొకరు,
చివరికి
ప్రశ్నించే ప్రతి ఒక్కరూ.!

మీది మతం కాదు
అధికార మదం.
మీది విశ్వాసం కాదు
అది గుంపు హింస.
మీది సంస్కృతి కాదు
సనాతనం ముసుగులో సాగుతున్న పైశాచికం.

మీకు కావాల్సింది
నాగరిక పౌరులు కాదు
భయపడే జనాలు,
భజన చేసే అంధభక్తులు,
ఆలోచన చేయలేని మనసులు.

కానీ గుర్తుంచుకోండి
భయంపై నిలబడ్డ రాజ్యాలు
చరిత్రలో ఒక్కటీ మిగలలేదు.
ద్వేషం పునాదులపై నిర్మించిన సౌధాలు
తాము రగిల్చిన బూడిదలోనే
కొట్టుకుపొయ్యాయి.

ఇక మౌనంగా ఉండే పరిస్థితి లేదు.
ఇది స్పష్టమైన ధిక్కారం.
మీ సమస్య మా మతం కాదు.
మీ సమస్య అంతా
మీ ఉన్మాదానికి
మేము లొంగడం లేదన్నదే.

మా ఉనికే
మీ నియంతృత్వానికి
ఒక బహిరంగ సవాలు.
ఇదేదో కవిత్వం కాదు.
మీ మతోన్మాద పాలనపై
సమాజం పెట్టిన
నిప్పుల సంతకం.



యండి. ఉస్మాన్ ఖాన్



# గ్రేటర్ హైదరాబాద్



## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే కసిరెడ్డి



**వెల్దండ ఫిబ్రవరి 15 (వు దయం ప్రతినిధి)**

మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ 34 వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమంబల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు కళ్యాణ వేదిక వద్ద అన్నదానం సంతోష్, వాణి, ఝాన్సీ, మురళి దంపతులు ఆశీనులై నిర్వహించారు అంతకు ముందు దేవాలయ ప్రాంగణంలో పతాకవిష్కరణ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లు స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ , మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి లతో కలిసి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ శ్రీశైలం వెలసిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తామని అన్నారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శీను, వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం చారి, ముదిగొండ రమేష్, ఆనందు, రమేష్, సంజీవ యాదవ్, కృష్ణారెడ్డి, చిందం కృష్ణయ్య, , పుల్లయ్య, జోగయ్య, నిరంజన్, ఆలయ నిర్వహణ కమిటీ అన్నదానం కృష్ణయ్య, మిర్యాల రాజయ్య, రామాచారి, పాండు చారి, అంజయ్య చారి, రమేష్ చారి, జగన్ చారి, చెన్నయ్య చారి, మిర్యాల పద్మ, సావిత్రమ్మ, పూజారి రాఘవేంద్ర శర్మ కమల , భాస్కర శర్మ, తోపాటు భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు



## ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలు

**అందోల్ ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి)**

బంజారా ఆరాధ్య దైవం సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఘనంగా వేడుకలు మెదక్ జిల్లా అల్లాదుర్గంలోని గాండ్లబాయి తాండల్లో ఆదివారం నిర్వహించారు. ఆలయం వద్ద భక్తిశ్రద్ధలతో బోగ్ బండార్ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో యువతి యువకులు మహిళలు నృత్యాలు చేస్తూ గ్రామంలో భారీ శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు. డీజే పాటలతో జై సేవాలాల్ నినాదాలు మధ్య ఆధ్యాత్మిక సాగిన ఈ ర్యాలీ అందరిని ఆకట్టుకుంది.ఈకార్యక్రమంలో సర్పంచ్ డి శంకర్ డి సోమ్లా నాయక్ సంగ్యా నాయక్ ఎన్ శంకర్ డి కిషన్ ఎన్ చందర్ ఎం తుకారం ఎం సుధాకర్ ఎం రాజు డి నారాయణ డి నామ్య డి సురేష్ నాయక్ ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు**

**సంగారెడ్డి జిల్లా,పటాన్‌చెరు:**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో ఉన్న మహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలను గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి-సమృద్ధులతో కూడిన జీవితం ప్రసాదించాలని కోరుకున్నారు.



## అంబాల శ్రీనివాస్ కు వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**భూపాలపల్లి ఫిబ్రవరి 15 వుదయం ప్రతినిధి.**

భూపాలపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగాఎన్నిక అయినా తర్వాత భూపాలపల్లి మున్సిపాలిటీలో ఎస్సీ రిజర్వేషన్ వస్తే అంబాల శ్రీనివాసు ను చైర్మన్ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది కనుక ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడం బాధాకరమైనప్పటికీ చైర్మన్ బీసీ ఉన్నప్పుడు భూపాలపల్లి నియోజకవర్గంలో అత్యధిక సింగిల్ కులం గా ఉన్నటువంటి ఎస్సీ మాదిగ కులమే మెజార్టీ ఉంది గనుక గత 30 సంవత్సరాలుగా గండ్ర సత్తన్న వారసుడిగా ఏ పని చెప్పిన తూచ తప్పకుండా పని చేసి పెట్టినటువంటి వ్యక్తిగా అంబాల శీను అన్న పేరు ఉంది భూపాలపల్లి నియోజకవర్గంలో ఏరోజు ఏ పిలిపిస్తే ఆ పిలుపుని గౌరవించి సత్తన్న నిర్ణయాలను తూచా తప్పకుండా అమలుపరచిన వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది కనుక ఈ వచ్చినటువంటి అవకాశాన్ని భూపాలపల్లి 15 వార్డులో అత్యధిక భారీ మెజార్టీతో గెలుపొందినటువంటి అంబాల శీనన్న కు వైస్ చైర్మన్ పదవి ఇచ్చి మాదిగ జాతి పక్షాన నిలబడాల్సిందిగా ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేస్తా ఉన్నాం .కచ్చితంగా అంబాల శీనన్నకు వైస్ చైర్మన్ పదవి ఇస్తారని మేము ఆశిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలోఅంబాల చంద్రమౌళి మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా బృందం తదితరులు పాల్గొని విజ్ఞప్తి చేశారు.

## గిరిజన ఆత్మగౌరవానికి ప్రతీక సంత్ సేవాలాల్

**ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు**

**విద్యే ఆయుధం సమనత్వమే లక్ష్యం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి ఫిబ్రవరి15 (వుదయం ప్రతినిధి):**

బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో ఆదివారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.లంబాడీ గిరిజనులఆరాధ్య దైవం, మహా సంస్కర్తగా సేవాలాల్ చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి కొనియాడారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి దిశానిర్దేశమని పేర్కొన్నారు. విద్యే ఆయుధం సమానత్వమే లక్ష్యం. గిరిజనుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు.అనంతపురం జిల్లా రామ్ నాయక్ తండాలో జన్మించిన సేవాలాల్ జీవితాంతం గిరిజనుల అభ్యున్నతికే అంకితమయ్యారని గుర్తుచేశారు.మద్యపానానికి దూరంగా ఉండటం,మూఢనమ్మకాలను విడిచిపెట్టడం, సమాన త్వం ,సత్యం,శ్రమ వంటి విలువల ను ఆచరించడం ద్వారా గిరిజన సమాజంలో చైతన్యం నింపారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఫిబ్ర వరి 17న సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సెలవు మంజూ రు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇది గిరిజనుల పట్ల ప్రభుత్వ గౌరవానికి నిదర్శనమన్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ భారీ నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించా రు. ఐటీడీఏలను బలోపేతం చేస్తూ ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, డిగ్రీ కళాశాలలను విస్తరించనున్నట్లు తెలిపారు. ఉచిత కోచింగ్ ద్వారా విద్యార్థులు ఐఐటీ, జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో రాణిస్తూ ప్రముఖ ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధిస్తున్నారని చెప్పారు. ప్రజాపాలనలోనూ డీఎస్పీలు,ఆర్డీవోలు వంటి ఉన్నత పదవులు గిరిజన యువత సాధిస్తున్నారని పేర్కొన్నారు.ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచిన సమ్మక్క సారలమ్మ జాతరను ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.200 కోట్ల నిధులు కేటాయించారని మంత్రి తెలిపారు.కోట్లాది భక్తులు పాల్గొనేలా ప్రభుత్వం సమగ్ర ఏర్పాట్లు చేసిందన్నారు.దివంగత ప్రధాని ఇందిరాగాంధీ గిరిజ నుల కు రిజర్వేషన్లు,ఇళ్ల పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. దళిత,గిరిజన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పలు సంక్షేమ చర్యలు అమలవుతున్నాయని వివరించారు.ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు వారానికి ఏడు రోజుల పాటు విభిన్న పోషకాహార వంటకాలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడుతోందని వెల్లడించారు. భారీ విగ్రహ ప్రతిపాదననాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల్ల అటవీ ప్రాంతంలో సంత్ సేవాలాల్ భారీ విగ్రహం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు మంత్రి తెలిపారు. ఇది గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, గిరిజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాపీఠంలో మంత్రి విశేష పూజలు





- **జల లింగానికి అభిషేకం.**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 15 (వు దయం ప్రతినిధి):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లాలోని ఫసల్ వాది గ్రామంలో నిర్వహించిన విశేష ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో, భారతదేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 1008 నదుల నుంచి సేకరించిన తీర్థజలాలతో జలలింగ అభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు.బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగిన గరక పూజలో భాగంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా నదీజలాలతో నిండిన బిందెను తలపై ధరించి ఆలయ ప్రాంగణాన్ని ప్రదక్షిణగా చుట్టి జలలింగానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం జలలింగం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది శివభక్తులు తరలివచ్చి, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## గులాబీ గూటికి జిన్నారం మున్సిపల్ స్వతంత్ర అభ్యర్థి

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన జిన్నారం 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థి శిల్పా నాగరాజు**

**సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేసేందుకు మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థులు సైతం గులాబీ గూటికి చేరుతున్నారు. తాజాగా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన శిల్పా నాగరాజు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో పటాన్చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వతంత్ర అభ్యర్థులు సైతం బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని తెలిపారు. ఇందుకు సంపూర్ణ సహకారం అందించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు.. పూర్తి విశ్వాసంతో ఆశీర్వదించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రాజ్ కుమార్, కృష్ణ, గోవింద్, మచ్చేందర్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి బల్దియాలో రసవత్తరంగా రాజకీయం

- **కీలకం కానున్న బీఆర్ఎస్ నిర్ణయం**

**కామారెడ్డి, ఫిబ్రవరి 15 (వుదయం):-**

కామారెడ్డి పట్టణ ఓటర్లు ఇచ్చిన విలక్షణ తీర్పు పుర పీఠం చిక్కుముడిగా మారింది. చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. తమ సభ్యులను ఇప్పటికే క్యాంపులకు తరలించాయి. బల్దియాను కైవసం చేసుకునేందుకు మూడు ప్రధాన పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. దీంతో మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందన్న దానిపై క్లారిటీ రావడం లేదు. 19 వార్డులను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ ముగ్గురు ఇండిపెండెంట్ కౌన్సిలర్ లను పార్టీలో చేర్చుకుంది. దీంతో వారి బలం 22కు చేరింది. ఇదే సమయంలో 16 మంది కౌన్సిలర్లు గెలుచుకున్న బిజెపి పార్టీకి ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఓటు కలిపితే వారి సంఖ్య 17 అవుతుంది. అయితే 11 మంది సభ్యులను ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందా లేదా బిజెపితో జత కడుతుందా అన్నదానిపై రకరకాల ఊహాగానాలు నడుస్తున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఉప్పు నిప్పుగా వ్యవహరిస్తుండడంతో స్థానికంగా ఆ పార్టీతో బిఆర్ఎస్ నాయకులు జతకట్టే పరిస్థితులు కనబడడం లేదు. ఇదే సమయంలో బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశాలు తక్కువేనన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకులు వ్యక్తమవుతుంది.



**క్యాంపుల్లో మూడు పార్టీల కౌన్సిలర్లు:-**

మున్సిపల్ ఫలితాలు వెలువడగానే విజేతలు అందరిని ఆయా పార్టీలు క్యాంపులకు తరలించాయి. ఏ ఒక్కరూ చేజారిపోకుండా ఆయా పార్టీల నేతలు జాగ్రత్త పడుతున్నారు. క్యాంపులో ఉన్న వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉన్నాయి. కాగా ఈ నెల 16న బల్దియాల ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. అదే రోజు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారంతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక నిర్వహిస్తారు. ప్రమాణ స్వీకారం అనంతరం అధికారులు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఫలితాలు వెలువడగానే స్వతంత్రులు ముగ్గురిని తమ వైపు తిప్పుకొని వారికి కాంగ్రెస్ కండువా కప్పేసింది. చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యేలా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో ఎవరి ప్రయత్నాలు ఫలిస్తాయో వేచి చూడాల్సిందే...



## అమ్మవారిని దర్శించుకున్న పొన్నం ప్రభాకర్ దంపతులు

**కరీంనగర్ ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని అలుగునురు వద్ద గల శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

## చిల్డ్రన్ హోమ్ నుండి బాలుడు అదృశ్యం

**మేడిపల్లి వుదయం ప్రతినిధి ఫిబ్రవరి 15.**



చిల్డ్రన్ హోమ్ నుండి బాలుడు అదృశ్యమైన సంఘటన ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం అమ్మఒడి చిల్డ్రన్ హోమ్ నుండి గతంలో సైదాబాద్ ప్రభత్వ బాలల గృహం నుండి పారిపోయిన అక్షిత్ కుమార్ (12) గురించి అప్పట్లో మిస్సింగ్ కేసు కూడా నమోదు అయ్యింది. ఆతరువాత ఆ బాలుడిని మార్పిడి చేసి మేడిపల్లి లోని అమ్మ ఒడి వాలంటీర్ ఆర్గనైజేషన్ చిల్డ్రన్ హోమ్ లో చేర్పించారు.ఈ నెల 13 న ఆశ్రమం నుండి ఎవ్వరికీ చెప్పకుండా వెళ్ళిపోయి తిరిగి రాలేదు.వాలంటీర్ అరుణ్ కుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## మరికల్ లో గిరిజనుల భారీ ర్యాలీ

**మరికల్ ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి) :**

మరికల్ మండల కేంద్రంలోని ఆదివారం ఇందిరా గాంధీ చౌరస్తా నుండి వివిధ తండాల నుండి భారీగా తరలివచ్చి లంబాడీలు సంత్ సేవాలాల్ మహారాజన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు గాజులయ్య బుడ్డ మారి తండాల నుండి తాండావాసులు మరికల్లులో సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ప్రత్యేక పూజలు చేసి అనంతరం భారీ ర్యాలీ తో వీధి వీధి గుండా మహారాజన్ నినాదాలతో మార్మోగింది కార్యక్రమంలో భారీ ఎత్తున తండావాసులు పాల్గొన్నారు.

## రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగం పనులకు త్వరలో శ్రీకారం

**సంగారెడ్డి, (వుదయం ):**

సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి జిల్లా తంగడ్పల్లి వరకు రీజినల్ రింగ్ రోడ్ (RRR) ఉత్తర భాగం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈ మార్గానికి NH161AAగా నంబరు కేటాయించింది.161.5 కిలోమీటర్ల పొడవున 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేగా ఈ రహదారిని నిర్మించనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ.20,737 కోట్లు ఖర్చు చేయనుంది. పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని అధికారులు వెల్లడించారు.

## భక్తుల శివనామ స్వరంతో మారుమోగిన దేవాలయాలు

- **మండలంలోని అన్ని ఆలయాల్లో శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు.**

**ఖానాపురం, ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**



భక్తుల శివనామ స్వరంతో మండలంలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీల పరిధిలోని ఆలయాలు మారుమోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. అలాగే మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి హనుమాన్ బస్టాండ్ ఆవరణలోని హనుమాన్ విగ్రహం వద్ద హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివుని విగ్రహానికి హనుమాన్ ఆలయ అర్చక స్వామి తాడూరి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేసి శివ కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే కొత్తూరు గ్రామంలోని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో శివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి శివకళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు, అలాగే మండలంలోని అన్ని ఆలయాలలోని శివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అంగరంగ వైభవంగా ఆయా ఆలయ అర్చక స్వాములు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# లయన్స్ క్లబ్ త్రాగునీరు ఏర్పాటు




**నకిరేకల్, ఫిబ్రవరి 15 (వుదయం ):**
మహాశివరాత్రి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శివాలయం లో జరిగే వేడుకలకు వచ్చే వేలాదిమంది భక్తుల సౌకర్యార్థం నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం శివాలయానికి వెళ్లే దారిలో స్థానిక శ్రీ దత్త సాయి వాటర్ ప్లాంట్ యజమాని కొండ పాండు సహకారంతో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది.నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నకిరేకల్ శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చెరువు గట్టు దేవాలయం ధర్మకర్త వీరవెల్లి రఘునాథ్ క్లబ్ కోశాధికారి అండెం వెంకన్న ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి బొడ్డు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వంతోనే విజయానికి దారి



**కోదాడ ఫిబ్రవరి 15(వుదయం):**
కేజీబీవీ నడిగూడెం మైనారిటీ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమంలో ప్రముఖ నిపుణులు శ్రీ చారుగుండ్ల రాజశేఖర్ మాట్లాడుతూ, నిరంతర సాధన, సమయపాలన, ఆత్మవిశ్వాసం విజయ రహస్యాలని పేర్కొన్నారు. భయం వీడితే విజయం సాధ్యమని విద్యార్థులకు సూచించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ పోతుగంటి నాగేశ్వరరావు హాజరై ఆంగ్ల భాష, జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. విశిష్ట అతిథి బొగ్గారాపు రామమూర్తి విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం అభిరుచి పరీక్ష నిర్వహించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధురి, ఉపాధ్యాయులు శిరీష, నళిని, షమ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్లతో మాయాజాలం

## లెక్కల్లో తక్కువ... వీధుల్లో ఎక్కువ!

**మంథని , ఫిబ్రవరి15 (వుదయం ప్రతినిధి):**
మంథని మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. గెలుపు,ఓటముల తీర్పు వెలువడింది. కానీ ఇప్పుడు పట్టణ రాజకీయాల్లో మరో తీవ్రమైన చర్చ మొదలైంది. అదే, ఎన్నికల ఖర్చుల లెక్కల్లో జరిగిన "మాయాజాలం". గోడలపై కనిపిస్తున్న వేలాది పోస్టర్లు, డోర్ స్టిక్కర్లు, పాంప్లెంట్లు ఒకవైపు అభ్యర్థులు చూపించబోయే ఖర్చుల లెక్కలు మరోవైపు ఈ రెండింటికీ మధ్య పొంతన లేదన్న ఆరోపణలు మంథనిలో బలంగా వినిపిస్తున్నాయి. ముద్రించింది 100,కనిపిస్తున్నవి వెయ్యికి పైగా పాంప్లెంట్లు, డోర్ స్టిక్కర్లు, వాల్ పోస్టర్లపై నిబంధనల ప్రకారం "ముద్రించిన సంఖ్య: 100" లేదా 200 అని స్పష్టంగా ముద్రించి ఉంది. కానీ వాస్తవ పరిస్థితి మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉందని పట్టణ ప్రజలు చెబుతున్నారు.

**మంథని మున్సిపల్ పరిధిలో**
ఒక్కో వార్డులో 950 నుంచి 1200 వరకు ఓటర్లు,సగటున 200 నుంచి 300 గృహాలు,ప్రతి ఇంటికి కనీసం ఒక డోర్ స్టిక్కర్ లేదా పాంప్లెంట్ అంటించినా,సంఖ్య వెంటనే 300కు చేరుతుంది అదే కాకుండా,గల్లీ గల్లీకి పదుల సంఖ్యలో వాల్ పోస్టర్లు,ప్రధాన రహదారులు, మలుపులు, విద్యుత్ స్తంభాలు, గోడలు ఈ లెక్కన చూస్తే ఒక్కో వార్డులోనే 1000కి పైగా వాల్ పోస్టర్లు, డోర్ స్టిక్కర్లు దర్శనమిస్తున్నాయి. అయినా... లెక్కల్లో మాత్రం "100, లేదా 200 మాత్రమే ముద్రించాం" అని చూపించే ప్రయత్నం జరుగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




**ప్రధాన పార్టీలు స్వతంత్రులు తేడా లేదు**
మంథని మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన వారందరూ ,ఓడిన వారందరూ ఒకే దారిలో నడిచారా అనే అనుమానాలు కలుగుతున్నాయి అభ్యర్థులందరూ కూడా వాల్పోస్టర్లపై ముద్రించిన సంఖ్యకు, వీధుల్లో దర్శనమిస్తున్న పోస్టర్లకు పొంతన లేకుండా ఉంది. ఈ అంశంలో ఒక పార్టీ, ఒక అభ్యర్థి మాత్రమే కాదు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా ఇదే తరహా విధానాన్ని అనుసరించారన్న ఆరోపణలు ఉన్నాయి.గెలిచిన అభ్యర్థులు ఓడిపోయిన అభ్యర్థులు అందరూ కూడా తక్కువ సంఖ్య ముద్రించి, వీధుల్లో మాత్రం ఎక్కువగా అంటించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఇప్పుడు అసలైన ప్రమాదం పొంచి ఉంది**
న్యాయ నిపుణులు, ఎన్నికల పరిశీలకుల ప్రకారం ఇది చిన్న విషయం కాదు.గెలిచిన అభ్యర్థిపై,ఓడిపోయిన అభ్యర్థి ఆధారాలతో ఫిర్యాదు చేస్తే ఖర్చులు తక్కువగా చూపినట్లు రుజువైతే ఎన్నిక రద్దు కావచ్చు, కౌన్సిలర్ పదవి కోల్పోయే ప్రమాదం ఉంది.ఓడిపోయిన అభ్యర్థిపై తప్పుడు లెక్కలు చూపినట్లు తేలితే, 3 నుంచి 5 సంవత్సరాల వరకు ఎన్నికల్లో పోటీ చేయకుండా వేటు పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అభ్యర్థులు భావిస్తున్నట్లుగా ఇది "చూసే వాళ్లు లేరు" అన్న విషయం కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో తీసిన వీడియో గ్రాఫీ ఫ్లయింగ్ స్క్వాడ్, షాడో టీమ్ నివేదికలు ప్రింటింగ్ ప్రెస్ రికార్డులు ,ప్రత్యర్థులు తీసిన ఫోటోలు, వీడియోలు ఈ ఆధారాలన్నీ కలిస్తే లెక్కల్లో చూపిన సంఖ్య వాస్తవంగా ఉపయోగించిన సంఖ్య మధ్య తేడా స్పష్టంగా బయటపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

**ప్రజల్లో చర్చ ఇదే**
100, లేదా 200, ముద్రించామని చెప్పి వీధులన్నీ పోస్టర్లతో నింపితే అది ప్రజలను కాదు చట్టాన్ని మోసం చేసినట్టే!" అని మంథని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఎన్నికలు గెలవడం ఒక ఘట్టం మాత్రమే. ఎన్నికల ఖర్చుల లెక్కల పరీక్షే అసలైన ఫైనల్ పరీక్ష.లెక్కల్లో తేడా చిన్నదే అనుకుంటే,అది పదవికే పెద్ద ప్రమాదంగా మారవచ్చు.ఇప్పుడు మంథని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ముందున్న ప్రశ్న ఒక్కటే, నిజమైన లెక్కలు చూపించి చట్టపరమైన చిక్కులు తప్పించుకుంటారా?లేక పోస్టర్ల మాయాజాలంతో పదవిని ప్రమాదంలో పడేస్తారా?అన్నది వేచి చూడాల్సిందే.

# స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి

## భక్తులకు అల్పాహార ప్రసాద వితరణ



**మధిర, ఫిబ్రవరి 15, (వుదయం ప్రతినిధి):**
మధిర పట్టణంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తి,సేవా స్ఫూర్తి కలగలిసిన అందమైన కార్యక్రమం జరిగింది. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు అల్పాహార ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు.ఈ అల్పహార ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సిఐ రమేష్,డాక్టర్ వాసిరెడ్డి సతీష్ ప్రారంభించారు. మహాశివరాత్రి నాడు తెల్లవారుజామునే దేవాలయాలకు తరలి వచ్చిన భక్తులకు వేడి వేడి అల్పాహారం అందజేస్తూ సేవా భావాన్ని చాటారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు సిఐ రమేష్, వాసిరెడ్డి సతీష్ , స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి గార్లు మాట్లాడుతూ మహాశివరాత్రి వంటి పవిత్ర దినాల్లో భక్తులకు సేవ చేయడం మా అదృష్టం. భక్తుల సౌకర్యార్థం ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు అల్పాహార ప్రసాద కార్యక్రమాన్ని కొనసాగిస్తాం అని తెలిపారు.భక్తులు అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ సమాజ సేవలో ముందుండే స్విమ్మర్స్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గందూరి రాంబాబు,జింకలకోటేశ్వరావు,పల్లపోతు ప్రసాద్,చుక్కారాంబాబు,చెరుకూరికృష్ణారావు,వేమూరి సునీల్,చల్లా సత్యానారాయణ,శీలం శ్రీనివాస్ రెడ్డి,వెలివెల శ్రీధర్,ఆవుల సంతోష్ కుమార్,అబ్దుల్ హనీఫ్,లింగంపల్లి అప్పారావు,ఇన్‌స్టైల్ రాము, ఉప్పెర సాంబశివారెడ్డి ,జంగా శ్రీనివాస రెడ్డి,రంగిశెట్టి శ్రీనివాసరావు,కొలగాని ప్రసాద్,వేముల నవీన్,చలవాది రాజశేఖర్,ఆధూరి అబ్రహాం,మాచర్ల శ్రీనివాసరావు, సముద్రాల ఉపేంద్ర,వందనపు శ్రీనివాసరావు,మేకల ఉపేంద్ర,కొండూరుయలమందరావు,చలువాది వరుణ్,ఐలూరి కృష్ణారెడ్డి,రావూరి రాము,కొత్తూరు నరసింహారావు,గద్దల కోటయ్య,గొల్లపల్లి శ్రీనివాస చారి, సాధినేని సాంబశివరావు,మేడ గోపీనాథ్,ఒట్టే సైదులు,నంబూరి మురళితదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడిలో చదవడం అదృష్టం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**మధిర, ఆదివారం 15, (వుదయం ప్రతినిధి)**
మధిర టీవీఎస్ స్కూల్ 48వ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.విద్య పై ప్రత్యేక దృష్టి సారించిన ప్రజా ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు. రాష్ట్రవ్యాప్తంగా వంద 'యంగ్ ఇండియా' ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు.భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదవడం మా అదృష్టంగా విద్యార్థులు భావించే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిరలోని తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం 48వ వార్షిక సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 48వ వార్షిక సంచికను ఆవిష్కరించిన ఆయన, విద్యా రంగంపై ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను వివరించారు. అత్యాధునిక వసతులతో పాఠశాలల పునర్నిర్మాణం ప్రభుత్వ పాఠశాలలు అంటే కేవలం భవనాలు మాత్రమే కాదని, అవి విజ్ఞాన కేంద్రాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో విద్యకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, డిజిటల్ విద్యా విధానం,తరగతి గదుల నిర్మాణం,తాగునీటి వసతి, బాలికలకు ప్రత్యేక వసతులు, లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.ప్రపంచంతో పోటీపడేలా యంగ్ ఇండియా స్కూల్స్ తెలంగాణ బిడ్డలు ప్రపంచ దేశాలతో పోటీపడేలా అంతర్జాతీయ ప్రమాణాలతో 100 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలను అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. నాణ్యమైన విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, అందుకే ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు.పూర్వ విద్యార్థులకు పిలుపు సమాజానికి తిరిగివ్వండి ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ఈ స్థాయికి చేరుకోవడానికి కారణమైన పాఠశాలకు ,ఈ సమాజానికి తిరిగి ఏమి ఇవ్వగలరో ఆలోచించండి అని పిలుపునిచ్చారు.నేటి తరానికి స్ఫూర్తినిచ్చేలా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావాలని సూచించారు.పెద్దల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.



# ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు



**పినపాక, ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మణుగూరు లోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సతీసమేతంగా కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో,ఐశ్వర్యంతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు భక్తులు ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికి ఆశీర్వాదాలు అందించారు.
ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు పాతూరి వెంకన్న , స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే



**నకిరేకల్ ఫిబ్రవరి 15(వుదయం ):**
కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో గల శ్రీ శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయం నందు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నల్గొండ పట్టణంలోని ఛాయా సోమేశ్వరస్వామి ఆలయం నందు నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ స్ నాయకులు ప్రదీప్ రెడ్డి మారం వెంకట్ రెడ్డి ఢిల్లీ సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్లలో తాగునీటి కష్టాలు

- సర్పంచ్ బండి స్వామి పాలనకు ప్రజల ప్రశంసలు
- వార్డు సభ్యురాలి విజ్ఞప్తిపై తక్షణ స్పందన
- ఏళ్ల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం



**మల్హర్ రావు (తాడిచెర్ల) ఫిబ్రవరి 15 (ఉదయం):**
మల్హర్ రావు మండలం తాడిచెర్ల గ్రామంలో ప్రజలను ఏళ్ల తరబడి వేధించిన తాగునీటి సమస్యకు చివరకు తెరపడింది. గ్రామ సర్పంచ్ బండి స్వామి చొరవతో 3వ వార్డులోని మంచినీటి ఇబ్బందులు పూర్తిగా పరిష్కారమవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, నిబద్ధత ఎలా ఉండాలన్న దానికి ఇది స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది.

**ఏళ్ల నాటి గోడు గంటల్లో పరిష్కారం**
3వ వార్డులో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఈ విషయాన్ని వార్డు సభ్యురాలు ఇందారపు శ్యామల-శ్యామ్ కుమార్ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగానే, సమస్య తీవ్రతను గుర్తించిన బండి స్వామి ఆలస్యం చేయకుండా స్పందించారు. అధికారుల చుట్టూ తిరగకుండా, ఫైళ్లకు పరిమితం కాకుండా నేరుగా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడం గ్రామస్తుల్లో విశ్వాసాన్ని పెంచింది.

**క్షేత్రస్థాయిలోనే పర్యవేక్షణ**
సర్పంచ్ స్వయంగా గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి 3వ వార్డులో పర్యటించి, నీటి సరఫరాలోని సాంకేతిక లోపాలను గుర్తించారు. పైప్‌లైన్ మరమ్మతులు, అవసరమైన మార్పులు తక్షణమే చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. గంటల వ్యవధిలోనే సమస్య పరిష్కారమవడంతో "ఇన్నాళ్ల తర్వాత నిజంగా నీళ్లు వచ్చాయి" అంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**ప్రజల కృతజ్ఞతల వెల్లువ**
తమ సమస్యను వినడమే కాకుండా, పరిష్కారం చూపిన సర్పంచ్ బండి స్వామి గారికి వార్డు ప్రజలు, వార్డు సభ్యురాలు ఇందారపు శ్యామల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
"మాట చెప్పగానే పని చేసే నాయకుడు ఉంటే గ్రామం ఇలాగే ముందుకు వెళ్తుంది" అంటూ గ్రామస్తులు కొనియాడుతున్నారు.

**ప్రజాసేవే లక్ష్యం**
సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ ,"తాగునీరు ప్రాథమిక హక్కు. ప్రతి వార్డులో ఇలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటాం. తాడిచెర్లను అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యం" అని స్పష్టం చేశారు.
తాడిచెర్లలో సర్పంచ్ బండి స్వామి పాలన అంటే మాటలకంటే పనులే ముందుంటాయన్న నమ్మకాన్ని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. గ్రామాభివృద్ధి ప్రజల అవసరాల నుంచే మొదలవుతుందన్న సందేశాన్ని ఈ చర్య బలంగా చాటింది

# శాపంగా ఏఎమ్మార్ కంపెనీ






- పొగచూరిన బతుకులు.. ధ్వంసమైన పంటలు!
- బడా కంపెనీల లాభాల కోసం సామాన్యుల బలి
- గెలిచిన నాయకులు ఏరి?

**భూపాలపల్లి,ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి) :**
మల్హర్రావు మండలంలో పారిశ్రామిక అభివృద్ధి పేరుతో అడుగుపెట్టిన ఏఎమ్మార్ (AMR) కంపెనీ నేడు స్థానిక ప్రజల పాలిట యముడిగా మారింది. యువతకు ఉపాధి దొరుకుతుందని, ఈ ప్రాంతం బాగుపడుతుందని ఆశపడ్డ ప్రజలకు నేడు అనారోగ్యం, ఆర్థిక నష్టం తప్ప ఏమీ మిగలడం లేదు. కంపెనీ బొగ్గు లారీల దుమ్ముతో మల్హర్రావు ప్రజల జీవితాలు మసిబారిపోతున్నాయి.

**రైతన్న నోట్లో మట్టి.. మసైపోతున్న పంటలు!**
కంపెనీకి చెందిన వందలాది బొగ్గు లారీల వల్ల వెలువడే నల్లటి దుమ్ము రోడ్డుకు ఇరువైపులా ఉన్న వందలాది ఎకరాల పంట పొలాలపై పేరుకుపోతోంది. దీంతో రైతులు కళ్లముందే పంటలు ఎదుగుదల లేక మాడిపోతుంటే కన్నీరు పెడుతున్నారు. అప్పులు తెచ్చి సాగు చేసిన రైతుకు కనీసం పెట్టుబడి కూడా రాక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కంపెనీ వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని తల్లిదండ్రులు ఆశపడ్డారు, కానీ ఆ ఆశలన్నీ అడియాశలయ్యాయి.

**ఖరాబైన రోడ్లు.. నిత్యం మృత్యుఘోష!**
హెవీ వెహికల్స్ మితిమీరిన వేగంతో ప్రయాణించడం వల్ల మండలంలోని రోడ్లన్నీ ధ్వంసమై గుంతలమయంగా మారాయి. ఈ గుంతల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అటు మనుషులు, ఇటు మూగజీవాలు వాహనాల కింద పడి ప్రాణాలు కోల్పోతున్నారు.

**దళారుల రాజకీయం**
ప్రమాదం జరిగినప్పుడు కంపెనీ యాజమాన్యం కొంతమంది దళారులను అడ్డం పెట్టుకొని, బాధితులకు నామమాత్రపు డబ్బులు విదిల్చి నోళ్లు నొక్కేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**అనారోగ్యాల నిలయంగా గ్రామాలు**
బొగ్గు దుమ్ము వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు పెరిగిపోతున్నాయి. చిన్న పిల్లలు, వృద్ధులు ఆస్పత్రుల పాలవుతున్నారు. సంపాదన అంతా హాస్పిటల్ బిల్లులకే సరిపోతుంటే, కంపెనీ వల్ల సామాన్యుడికి కలిగిన లాభం ఏంటి? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ఓట్లు వేయించుకున్న పాలకులు ఏరి?**
ఎన్నికల సమయంలో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యేలు, మంత్రులు గెలిచిన తర్వాత ఈ ప్రాంత ప్రజలను గాలికొదిలేశారు. గద్దెనెక్కి తమ భోగభాగ్యాల్లో మునిగిపోతున్నారు తప్ప, నిత్యం నరకం చూస్తున్న ప్రజల గురించి పట్టించుకున్న నాథుడే లేడు.బడా కంపెనీల లాభాల కోసం మా ప్రజల ఆరోగ్యాలు ఎందుకు బలి కావాలి? * మా పంటలు నష్టపోతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న కంపెనీపై చర్యలేవి?
చనిపోయిన పశువులకు, మనుషులకు ఇచ్చే కొద్దిపాటి డబ్బుతో ప్రాణాలు తిరిగి వస్తాయా,వెంటనే కంపెనీ యాజమాన్యం మరియు ప్రభుత్వం స్పందించి రోడ్లను బాగు చేయాలి, రైతులకు నష్టపరిహారం చెల్లించాలి మరియు గ్రామాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి. లేనిపక్షంలో మల్హర్రావు మండల ప్రజల ఆగ్రహానికి పాలకులు గురికాక తప్పదని మల్లారం, చిన్న తుండ్ల గ్రామాలకు ప్రజలు హెచ్చరిస్తున్నారు .

# మెళ్ళచెరువు - హైదరాబాద్‌కు రైల్వే మార్గం

- మెళ్ళచెరువు నా మానస పుత్రిక
- ఈ ప్రాంతంతో మూడు దశాబ్దాల అనుబంధం నాది
- మెళ్ళచెరువుతో పాటు పరిసర గ్రామాలకు కృష్ణా నది నుండి నీళ్ళు అందించా
- ఇక్కడి స్వయంభూ దేవాలయం ప్రాశస్త్యం కలిగినది
- ముఖ్యమంత్రి సహకారంతో కోటి రూపాయల నిధులు విడుదల
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి) :**
మెల్లచేరువు నుండి హైదరాబాద్ కు రైల్వే మార్గం త్వరలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.పారిశ్రామికంగా దిన దినాభివృద్ధి చెందుతున్న మెళ్ళచెరువుకు గతంలో తానే కేంద్రంతో మాట్లాడి రైల్వే లైన్ ఏర్పాటు చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.
ఆ క్రమంలోనే మెళ్ళచెరువు మండల కేంద్రంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ ఇష్ట కామేశ్వరి సమేత స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుండి తరలి వస్తున్న భక్తుల తో పాటు ఇక్కడి ప్రజల సౌకర్యార్థం త్వరలో మెళ్ళచెరువు నుండి హైదరాబాద్ వరకు డబుల్ రైల్వే లైన్ ఏర్పాటు చేసి ప్యాసింజర్ రైల్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.మహాశివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకుని ఆయన ఆదివారం నాడు తెల్లవారుజామున 4 గంటలకు మెళ్ళచెరువు మండల కేంద్రములోని శ్రీశ్రీశ్రీ ఇష్ట కామేశ్వరి సమేత స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఆలయ అధికారులు పూర్ణకుంభం తో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను ప్రజా జీవితంలో అడుగు పెట్టాక మెళ్ళ చెరువుతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని తెలిపారు. శ్రీశ్రీ శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవస్థానంతో నాకు మూడు దశాబ్దాలుగా అనుబంధం ఉందన్నారు.ఒకరకంగా చెప్పాలి అంటే మెళ్ళచెరువు తనకు మానస పుత్రిక లాంటిదని, తాను ప్రజా జీవితంలో పనిచేసిన సుదీర్ఘ కాలంలో ఈ ప్రాంత ప్రజలకు కృష్ణా నది నుండి త్రాగు,సాగు నీరు రప్పించడం నాకు ఎనలేని సంతృప్తి నిచ్చిందన్నారు.ఆ దేవదేవుడి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, సకాలంలో కురిసిన వర్షాలతో రైతాంగానికి జరిగిన మేలు ఎప్పటికీ కొనసాగాలని ఆ దేవ దేవుడిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.చారిత్రాత్మక మెళ్ళచెరువు శ్రీశ్రీశ్రీ ఇష్టకామేశ్వరి సహిత స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఇక్కడ జరుగుతున్న ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితోడ్పాటుతోకోటి రూపాయల నిధులు విడుదల చేయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# మేళ్లచెరువులో శివాలయంలో అభిషేకం

**కోదాడ ఫిబ్రవరి 15 (ఉదయం):**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం తెల్లవారుజామున 4.00 గంటలకు మేళ్లచెరువు శివాలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ తరఫున దేవాదాయ శాఖ ద్వారా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి, సుభిక్షాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, మంత్రుల పేరిట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు

**మధిర మృత్యుంజయ స్వామి సన్నిధిలో గోత్రనామాలతో అర్చన**



**మధిర ఫిబ్రవరి15(వుదయం ప్రతినిధి):**
రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాంక్షిస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన సతీమణి నందినితో కలిసి మధిరలోని గంగా పార్వతీ సమేత మృత్యుంజయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాన ఘట్టంగా, స్వామివారి గర్భాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, అలాగే రాష్ట్ర మంత్రివర్గంలోని కేబినెట్ మంత్రులునలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ,
దనసరి అనసూయ (సీతక్క),తుమ్మల నాగేశ్వరరావు,జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్,వాకిటి శ్రీహరిల పేరిట వారి గోత్రనామాలతో భట్టి విక్రమార్క దంపతులు ప్రత్యేక అర్చన చేయించారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావాలని,పాలకవర్గం పై స్వామివారి ఆశీస్సులు ఉండాలని వారు ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు.పూర్ణకుంభంతో ఘన స్వాగతంవైరా నది తీరాన కొలువై ఉన్న మృత్యుంజయ స్వామి ఆలయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో ఆశీర్వచనాలు పలికి గర్భాలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం దంపతులు స్వామివారికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనంపూజా కార్యక్రమాల అనంతరం ఆలయ మండపంలో అర్చకులు డిప్యూటీ సీఎం దంపతులకు వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహాశివరాత్రి పురస్కరించుకొని మధిరలో భక్తులకు కల్పించిన సౌకర్యాలను కూడా ఈ సందర్భంగా ఆయన పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, పారిశుద్ధ్యం, త్రాగునీరు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ దంపతులు

**ఖమ్మం, వుదయం బ్యూరో ఫిబ్రవరి- 15:**
పరమశివుడి ఆశీస్సులతో జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రార్థించారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ తన సతీమణి మాధవి తో కలిసి ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ శ్రీ శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వామివారి చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లాలో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, కూడలి జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని భక్తులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. దైవ దర్శనం కోసం క్యూలైన్ లో ఉన్న భక్తులకు కలెక్టర్ దంపతులు పండ్లను పంపిణీ చేశారు. స్వామి వారి దర్శనం వేగంగా జరిగే లాగ చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, వైద్యసేవలు, పరిసరాల పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని, ఆలయంకు వచ్చే రహదారులలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌళిక సదుపాయాల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ దంపతులను శాలువాతో సత్కరించి, స్వామి వారి శేషవస్త్రాములు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

## బూర్గంపాడు మండలంలో బెల్ట్ షాపులదే....హవా...?

- గుడి బడి తేడా లేకుండా విచ్చలవిడిగా వెళుతున్న బెల్ట్ షాపులు....
- అరికట్టాల్సిన అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడని పరిస్థితి....



**పినపాక ఫిబ్రవరి(15) వుదయం ప్రతినిధి**
**క్వార్టర్ కి 50 బీర్ కు 60 అక్రమంగా అధిక వసూళ్లు....**
సారపాక లో గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం వేర్వేరుగా షాపులు కొనసాగాలి నిబంధనలకు నీళ్లు వదిలేస్తున్న గ్రామపంచాయతీ.......
**గతంలో ఎక్కడో ఒక బెల్ షాపు ప్రస్తుతం ప్రతివీధికు బెల్ షాపు....**
బూర్గంపహాడ్ మండలం విచ్చాలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తూ బడి, గుడి, చర్చి సమీపంలో అక్రమ మద్యం వ్యాపారం సాగుతూ ఉంది. గుడి, బడి, ప్రభుత్వ కార్యాలయలు పక్కనే అక్రమంగా మద్యం బెల్ట్ షాప్ లు....బూర్గంపాడు ప్రధాన ఆలయం సమీపంలో, ఎంపీడీఓ కార్యాలయంకు కోతవేటు దూరంలో వైన్ షాపు ఉండటంతో పాటు ఆ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాల, ఆలయాలు, ప్రభుత్వ హాస్టల్స్ ఉన్న ప్రాంతాలలో కూడా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకుని అక్రమ మద్య వ్యాపారం పెరేచుగా కొనసాగుతోంది, ప్రతి బిల్ షాపులో కావలసిన బ్రాండ్ లభ్యం కావడంతో క్వార్టర్కు 50, రూపాయలు బీరుకు 60 రూపాయలు చొప్పున అధికంగా మందుబాబుల దగ్గర వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటూ ఉన్నారు. ఆ వైపు మహిళలు విద్యార్థినిలు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. తెల్లవారుజాము నాలుగు గంటలకు మొదలై అర్ధరాత్రి వరకు ఈ యొక్క బిల్ షాపులు కొనసాగటం ఆవైపు అధికారులు కన్నెత్తి చూడకపోవటం పలు అనుమానాలకు తావిస్తూ ఉంది. నీవు అనుబంధంలో ఫోల్యం చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నలు కూడా సామాన్య ప్రజల నుంచి వస్తూ ఉన్నాయి.
**కన్నెత్తి చూడని అధికారులు రెచ్చిపోతున్న మద్యం మాఫియా.....**
బూర్గంపాడు మండలంలో మండల కేంద్రంలో ఒక షాపు, లక్ష్మీపురం లో రెండు షాపులు, సార్ పాకలో రెండు షాపులో యదేచ్ఛగా బెల్ షాపులు వారు కనుసన్నుల్లో నడుపుతున్నట్లు విమర్శలు. కొన్ని బ్రాండ్లు వైన్ షాపులో అమ్ముతూ అవసరమైన బ్రాండ్లను బెల్ట్ షాపులకి తరలిస్తూ ఉండటం అధికారులు ఆవైపు కన్నీటి చూడకపోవటం వైన్ షాపుల ఆగడాలకు హద్దు లేకుండా పోతుంది. గతంలో ఎక్కడో ఒకచోట కనిపించి బెల్ట్ షాపులు వీధి వీధికి దర్శనం ఇవ్వటం మా ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచే ఈ అమ్మకాలు సాగిస్తున్నా పరిస్థితి. ఆ ప్రాంతంలో ఆలయం ఉందా...బడి ఉందా... చర్చి ఉందా... మసీదు ఉందా...ఇవేమీ చూడకుండా బెల్ షాపుల అక్రమ మద్య వ్యాపారం సాగిస్తూ ఉండటం ఇక్కడ ఆనవాయితీగా వస్తూ ఉంది అధికారులకు కనుల్లోనే ఈ తంతు ఈ మాఫియా జరుగుతున్నట్లుగా విమర్శలు వినిపిస్తోన్నాయి.
**ఆంధ్రకుతెలంగాణ మద్యం తరలిపోతున్నట్టు విమర్శలు....**
బూర్గంపాడు మండలం ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలో ఉన్న ఐదు షాపుల నుండి మద్యం అక్రమంగా తరలిపోతున్నట్లు విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి. షాపు తెరిచిన మరుక్షణం బెల్ట్ షాపులు కు సంబంధించిన వారు అక్కడికి గద్దెల్లా వారిపై వారికి కావలసిన బ్రాండ్లు ముందుగానే తీసుకువెళ్లడం, సెలవు దినాలు ముందుగానే స్టాక్ ను నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులకు ఇవ్వడం వారు అధిక ధరలు అమ్ముకోని ఆయన వైద్యగా వస్తూ ఉంది. కొందరు బడా బాబు కీలకపాత్ర వహిస్తూ ఈ నయా తందాకు శ్రీకారం చుట్టినట్లుగా విమర్శలు వస్తూ ఉన్నాయి. నెలవారి మామూలు సంబంధిత అధికారులకు వారికి వెనుక సపోర్టు ఉన్నవారికి చెల్లిస్తూ కొత్త మార్గాలను ఎన్నుకుంటూ మందుబాబులు జోకులు గుల్ల చేస్తూ ఉన్నారు.
**సారపాక గ్రామ పంచాయతీ చర్యలు ఎక్కడ....?**
వైన్ షాపులు టెండర్లు ప్రక్రియ సమయంలో పెట్టిన గ్రామసభలు సాలపాకులు విడివిడిగా షాపులు ఉండాలని ఒకే చోట రెండు ఉండకూడదని గ్రామ సభ తీర్మానం చేశారు. అందుకు విరుద్ధంగా వైన్ షాపులు ఉంటే తగిన చర్యలు తీసుకుంటామని ఆనాటి గ్రామపంచాయతీ ఇవ్వ సభలో చెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా ఇప్పటివరకు నోటీసులు ఇచ్చారా...? ఇవ్వలేదా...? ప్రజలకు తెలియజేయలేదు. వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు తెలియడం లేదు..? దీంతోపాటు ఆలయాల సమీపంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెళుతున్నాయి దీనిపై చర్యలు ఎందుకు ఎక్సైజ్ శాఖ తీసుకోవడం లేదు. అధికారులు నిద్ర వస్తలే కొనసాగటంతో విచ్చలవిడిగా వైన్ షాపులు బెల్ట్ షాపులకు అమ్మకాలు చేస్తూ ఆంధ్రాకి తెలంగాణ నుంచి మద్యం తరలిపోతున్నట్లుగా విమర్శలు కూడా వినిపిస్తూ ఉన్నాయి.అనుభూతి లేని సిట్టింగులు వైన్ షాపులు సమ్మెకు ఏర్పాటు చేస్తూ వారి కనీసన్న లోని ఈ యొక్క సిట్టింగ్లు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తూ ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నిబంధనలకు నీళ్లు వదిలి ఇష్టానుసారంగా అమ్మకాలు చేస్తున్న వారిపై ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆలయాల సమీపంలో ఉన్న బెల్ షాపుల తక్షణమే చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు గ్రామస్తులు కోరుతున్నారు.

## షబ్బీర్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**కామారెడ్డి, ఫిబ్రవరి 15 (వుదయం):-**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ కుమార్, అంకన్నగారి నాగరాజ్ గౌడ్ , తిరుపతి రెడ్డి లు హైదరాబాద్ తన స్వగృహంలో ఆదివారం కలిసి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని




**ఖానాపూర్, ఫిబ్రవరి 15 (వుదయం విలేఖరి)**
ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శనివారం రోజున మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మందమర్రి లో నిర్వహించిన సీఎం కప్ కరాటే పోటీలలో అండర్ 16 విభాగంలో పాల్గొన్న జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థిని ఎండి ఆస్మా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలలో ఆడనుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిని స్పోర్ట్స్ ఉపాధ్యాయుడు కుమారస్వామి తో పాటు అధ్యాపకులు బాబురావు, సాయికుమార్, రవీందర్, నాగేశ్వరరావు, మోహన్, దేవేందర్, కరుణాకర్, శివరాం, శశికళ, స్వరూపలు అభినందించారు.

## షబ్బీర్ అలీకి సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే విషెస్

- ఫోన్ ద్వారా పలకరింపు.. లేఖ ద్వారా అభినందనలు

**కామారెడ్డి, ఫిబ్రవరి 15 (వుదయం):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల సంక్షేమం) మహ్మద్ అలీ షబ్బీర్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిఆయనపై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా షబ్బీర్ అలీకి ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న షబ్బీర్ అలీ నిండు నూరేళ్లూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఫోన్ చేసి పలకరించడం వారి మధ్య ఉన్న చిక్కని స్నేహానికి, రాజకీయ బంధానికి నిదర్శనంగా నిలిచింది. ఫోన్ కాల్ తో పాటు, ముఖ్యమంత్రి ఒక అధికారిక లేఖను కూడా విడుదల చేశారు. "ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి, అలాగే రాష్ట్రంలో 'ప్రజాపాలన'లో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను" అని ఆ లేఖలో పేర్కొన్నారు. షబ్బీర్ అలీ రాష్ట్ర అభివృద్ధిలో పోషిస్తున్న పాత్రను సీఎం కొనియాడారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**సంగెం, ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి) :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సంగెం మండల కేంద్రంలో పర్యటించారు. మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గంగాభవాని సమేత సంగమేశ్వర స్వామి దేవాలయం తో పాటు కుంటపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకుముందు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భగవంతుడు పరమేశ్వరుడు మీ కుటుంబానికి ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం,సుఖశాంతులు ప్రసాదించాలని కోరారు.



## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**శాయంపేట ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామంలోని శివాలయంలోమహాశివరాత్రి నీ పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం తెల్లవారుజాము నుండే శివాలయంకు చేరుకొని అర్చనలు అభిషే కాలు నిర్వహించారు స్థానిక ఎస్సై పరమేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయంలోని జ్యోతి లింగం ప్రత్యేకత ను ఆలయ పూజారి ని అడిగి తెలుసుకున్నాడు వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఈ ఆలయానికి ప్రత్యేకత ఉంది. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్, మంద వీనా ప్రభాకర్, ఫ్రైండ్లు సునీత చంద్ర మొగిలి, రేణికుంట్ల తిరుపతి, కొతవల కిరణ్, తుడుం కుమారస్వామి, గుడి అయ్యగారు, ఉత్సవ కమిటీ పల్లెబోయిన శ్రీను, చైర్మన్ కత్వాల కిరణ్ కుమార్, కార్యదర్శి రాజేందర్, భక్తులు అధిక మొత్తంలో పాల్గొన్నారు

## పరమేశ్వరుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి



- మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్

**(హనుమకొండ, ఫిబ్రవరి 15 వుదయం ప్రతినిధి) :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వడ్డేపల్లి లోని ప్రసిద్ధ రాజరాజేశ్వర స్వామి దేవాలయ శివ లింగానికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు నిర్వహించారు. ఆ పరమశివుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆరేపల్లెలోని గురుధామ్ లో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి



**దామెర ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దామెర మండల కేంద్రంలోని శివాలయం మరియు ల్యాదల్ల గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన శివరాత్రి వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయంలో అభిషేకం,అర్చనలు నిర్వహించి భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు.మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మికతకు ప్రతీక అని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.





## మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 15(వుదయం జిల్లా ప్రతినిధి):**
మహాశివరాత్రి సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను ఆదివారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు.ఈ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున పోలీస్ బందోబస్తును మరింత పటిష్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పుష్కర ఘాట్ మరియు తెప్పోత్సవం జరుగు ప్రాంతాన్ని పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. ట్రాఫిక్ నియంత్రణ కట్టుదిట్టంగా అమలు చేయాలని, అనుమతి ఉన్న వాహనాలకు మాత్రమే ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు సక్రమంగా నిర్వహించి, వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని తెలిపారు.పార్కింగ్‌ను నిర్ణయించిన ప్రదేశాల్లోనే ఏర్పాటు చేయాలని, గుడి పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. సీసీటీవీ పర్యవేక్షణతో పాటు డ్యూటీలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద పరిస్థితులు గమనిస్తే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు తమాషా రెడ్డి, పవన్ కుమార్, రమేష్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్ర హోమం లో పాల్గొన్న మాజీ జెడ్పీటిసి దంపతులు



**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 15 (వుదయం జిల్లా ప్రతినిధి):**
మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆలయంలో నిర్వహించే రుద్ర హోమం లో మహాదేవపూర్ మాజీ జెడ్పీటిసి చల్ల తిరుపతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు మంత్రాలతో భక్తిశ్రద్ధలతో రుద్ర హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ హోమం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటిసి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు పండి ఈ ప్రాంతం అభివృద్ధి చెందే విధంగా పరమేశ్వరుని దీవెనలు చల్లని చూపు ఉండాలని కోరారు. హోమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటిసి దంపతులకు ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

- కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కార్పోరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లతో పాటు ఎన్నికల కోడ్ అమలునేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు



# పరమశివుని చెంత మంత్రి పొంగులేటి దంపతులు

- ముక్కంటి సన్నిధిలో ఆధ్యాత్మిక పర్యటన
- తీర్థాల, కూసుమంచి, బెండాలపాడు క్షేత్రాల్లో కుటుంబ సమేతంగా పూజలు
- వేద ఆశీర్వచనాల మధ్య మంత్రి దంపతులకు ఆలయాల్లో ఘన స్వాగతం

**ఖమ్మం వుదయం బ్యూరో ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినం వేళ ముక్కంటి చెంత భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు తమ ముద్దుల మనుమరాలు మైరాతో కలిసి ఆదివారం ఉమ్మడి జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలను సందర్శించారు. పసిప్రాయంలోనే భక్తిభావంతో స్వామివారిని దర్శించుకుంటున్న మైరా మురిపెంలో మంత్రి కుటుంబ సభ్యులు ఆధ్యాత్మికంలో మునిగితేలారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సాగిన ఈ పర్యటనలో మంత్రి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. తీర్థాల, కూసుమంచిలో ఆధ్యాత్మిక వెలుగులుమంత్రి కుటుంబం తొలుత పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. త్రివేణి సంగమ క్షేత్రంలో వెలసిన స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మనుమరాలు మైరాతో కలిసి మంత్రి దంపతులు పూజల్లో పాల్గొన్న దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం చారిత్రక ప్రసిద్ధి గాంచిన కూసుమంచి





శ్రీ గణపేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. కాకతీయుల శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా నిలిచే ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.బెండాలపాడు వీరభద్రుడికి నీరాజనంపర్యటనలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడులోని పల్లెర్లబావి శ్రీ వీరభద్రస్వామి వారిని మంత్రి దంపతులు సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో మంత్రి దంపతులతో పాటు చిన్నారి మైరాకు అర్చకులు ఆత్మీయ స్వాగతం పలికారు. వీరభద్రుడి సన్నిధిలో భక్తిప్రపత్తులతో నిర్వహించిన విశేష పూజల్లో పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి..దర్శనానంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. "మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో విరాజిల్లాలని, తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడిని వేడుకున్నాను" అని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ (వుదయం) ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి వారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజ, అభిషేకం చేశారు. హుస్నాబాద్ ప్రాంతమంతా సస్య శ్యామలంగా ఉండాలని మంచి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించడం జరిగిందని మంత్రి తెలిపారు. వచ్చే శివరాత్రి నాటికి గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి కాలువల ద్వారా నీళ్ళు వచ్చి హుస్నాబాద్ ప్రాంతం సస్య శ్యామలంగా ఉండాడానికి ఆ శివయ్య ఆశీస్సులు ఉండాలని కోరుకున్ననన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి అవరోధాలు లేకుండా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్ లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా ఆ భగవంతుడు ఆశీర్వాదం ఇవ్వాలని వేడుకున్ననన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి శివనామస్మరణతో

# కుంకుమేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు





- స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు
- స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి.

**పరకాల ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి) :**

పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయం కి మహా శివరాత్రి పర్వదినం ను పురస్కరించుకొని స్వామివారి దర్శనార్థం ఆదివారం ఉదయం నాలుగు గంటల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని క్యూలైన్లలో స్వామివారిని దర్శిస్తూ ఆలయ అర్చకులు శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున అభిషేక కార్యక్రమాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. పరకాల పట్టణంలోని పలు దేవాలయాల్లో శివనామస్మరణతో భక్తుల దర్శనార్థం ఆలయ ప్రాంగణాలలో ప్రత్యేక ఏర్పాట్లను చేయగా, పరకాల పట్టణ పరిసర మండలాల పలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంశ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం శ్రీ గుడిమిట్ట శివాలయంలో శివరాత్రి పురస్కరించుకొని పట్టణ పరిసర గ్రామాల ప్రజలు శివాలయాలకు చేరుకొని భక్తులు శివనామ స్మరణతో పరమశివుని దర్శించుకుని భక్తులు స్వామి వారి కల్యాణ మహోత్సవమును కన్నుల పండుగ వీక్షించి రథ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని. మహా శివరాత్రి పర్వదిన జాగారమును నిర్వహిస్తూ స్వామి వారి కృపకు ప్రాప్తులయ్యారు. ఈ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించారు. భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయం ప్రధాన అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణం శర్మ, బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ, మహాశివరాత్రి పురస్కరించుకుని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులతో పాటు ఆలయ కార్య నిర్వహణ అధికారులు ఆలయ సిబ్బంది మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పరకాల పోలీస్ సీఐ క్రాంతి కుమార్ నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా భక్తులకు విద్యుత్తు దీపాల అలంకరణలతో తాగునీటి సౌకర్యాలతో తీర్థప్రసాదాలు అందిస్తూ ఆలయ ప్రాగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.



## ఆర్థిక భద్రతకు భరోసా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్

- బీమా చెక్ అందించిన డీ.జీ.ఎం .సతీష్.

**భూపాలపల్లి ఫిబ్రవరి 15 వుదయం ప్రతినిధి.**

వినియోగదారుల ఆర్థిక భద్రతకు శ్రీరాము లైఫ్ ఇన్సూరెన్స్ భరోసా కల్పిస్తుందని డీజీఎం సతీష్ తెలిపారు. ఆదివారం భూపాలపల్లి మండలం గోళ్ళబుద్ధారం గ్రామానికి చెందిన మాదాసు మణెమ్మ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల పాలసీ తీసుకోవడం జరిగింది. పాలసీ తీసుకున్న 4సంవత్సరాలు డబ్బులు చెల్లించి మాదాసు మణెమ్మ అనారోగ్య సమస్య తో మరణించడంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా మంజూరు అయిన 2,27,200/ రూపాయల చెక్కుని నామిని అయిన మాదాసు శ్రీనివాస్ కి డీజీఎం సతీష్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఎం వినయ్, బ్రాంచ్ మేనేజర్ సంతోష్, సేల్స్ మేనేజర్, సేల్స్ మేనేజర్ ఆఫీసర్స్,మాజీ గ్రామ సర్పంచ్ పక్కల మల్లయ్య, సర్పంచ్ అజ్మీరా జెపాల్ (గోళ్ళబుద్ధారం తండా ) గోళ్ళబుద్ధారం సర్పంచ్ సుంకరి కిరణ్,మాజీ ఎంపీటీసీ బోడు సమ్మయ్య, గ్రామ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## అప్పం కిషన్‌కు చైర్మన్ పదవి ఇవ్వాలి

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 15 (వుదయం జిల్లా ప్రతినిధి):**

భూపాలపల్లి మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి అప్పం కిషన్ యాదవ్ 9వ వార్డు నుండి భారీ మెజార్టీతో విజయం సాధించారు. గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులు మరియు పార్టీ అధిష్టానం మద్దతుతో పోటీ చేసిన ఆయనను మున్సిపాలిటీ చైర్మన్‌గా నియమించాలని ఆదివారం 9వ వార్డు ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ నియామకం జరగనున్న నేపథ్యంలో భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని పుల్లూరి, రామయ్యపల్లి, మహబూబ్‌పల్లి, బీసీ కాలనీ ప్రాంతాలకు చెందిన ప్రజలు అప్పం కిషన్ యాదవ్‌కు చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడాతు గత 15 సంవత్సరాలుగా ప్రజల సమస్యలపై అవగాహనతో నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవలు అందిస్తున్న నాయకుడు అప్పం కిషన్ యాదవ్ అని పేర్కొన్నారు.మున్సిపల్ పరిధిలోని 30 వార్డులకు అతీతంగా విశేష ఆదరణ పొందిన ఆయనను 9వ వార్డు ప్రజలు అధిక మెజార్టీతో గెలిపించుకున్నారని తెలిపారు సౌమ్యుడు, ప్రజల మనిషి, ఎమ్మెల్యే విధేయుడిగా ఎల్లప్పుడూ పార్టీ ఆదేశాలకు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న యువ నాయకుడైన అప్పం కిషన్ యాదవ్‌కు చైర్మన్ పదవి కేటాయిస్తే మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కలుగుతుందని ప్రజలు అభిప్రాయపడ్డారు.అందువల్ల స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరోసారి ఆలోచించి బీసీ బిడ్డ అయిన అప్పం కిషన్ యాదవ్‌కు మున్సిపాలిటీ చైర్మన్ పదవి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాముల ఘనంగా జ్యోతిర్ముడి



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**

పట్టణంలోని అయ్యప్ప దేవాలయం లో గల శ్రీ నీలకంటేశ్వర సన్నిధానం శివ స్వాములు శివరాత్రి పర్వదినాన ఆదివారం శివ స్వాములు జ్యోతిర్ముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఆదివారం అయ్యప్ప దేవాలయం అయ్యగారు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శివ స్వాములకు జ్యోతిర్ముడిని వేదమంత్రాలతో ఓడినింపజేశారు ఈ జ్యోతిర్ముడి కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వాములు వారి కుటుంబీకులు హాజరయ్యారు. జ్యోతిర్మడి కార్యక్రమంలో శివ స్వాములు కొండకింది మాధవ రెడ్డి, మూర్తి, వెంకటేష్, నాగరాజు, శ్రీకాంత్, శివ, టాక్రియా నాయక్, గోపాల్ నాయక్, వెంకటేష్, రమేష్, గంగాధర్, చెన్నకేశవులు శ్రీనివాసులు తో పాటు తదితర స్వాముల పాల్గొని జ్యోతిర్ముడి స్వాములు శ్రీశైలంకి బయలుదేరారు

# ధర్మపురిలో మహా శివరాత్రి వైభవం

- శైవ ఆలయాల్లో ఘనంగా వేడుకలు
- శివనామ స్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాంగణం

**ధర్మపురి, ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**





ధర్మపురి సమీపంలోని ప్రాచీన పుణ్య క్షేత్రం అక్కపెల్లి రాజరాజే శ్వర స్వామి ఆలయంలో అర్చ కులు బుస.ప్రవీణ్, జనమంచి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో,శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు పాలేపు.ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో,నేరెళ్ళ సాంబ శివుని ఆలయంలో అర్చకులు మహా శివరాత్రి వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. అర్చకుల ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం వేద మంత్రో చ్చారణ ల మధ్య నిర్వహించారు. అనంత రం శాశ్వత సభ్యుల పూజా కార్య క్రమాలు, తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఉదయం నుంచే భక్తులు గోదావరిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు.భక్తుల సౌకర్యా ర్థం క్యూలైన్లు, త్రాగునీటి వసతి, విద్యుత్ దీపాలంకరణ ఏర్పాట్లు చేశారు.సాయంత్రం వేదపండితుల వేదమం త్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణాలు శివనామస్మరణతో మార్మోగాయి.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, ఆలయ ఇంచార్జి సంకటాల శ్రీనివాస్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శేషవస్త్రం, తీర్థప్రసాద వితరణ, భజనలు నిర్వహించా రు. లింగోద్భవ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం కూడా నిర్వహించారు. సోమవారం వేకువజామున రథోత్స వాలు నిర్వహించారు.భారీగా తరలి వచ్చిన భక్తులతో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. రాత్రంతా భక్తులు భజనలతో జాగరణ నిర్వహించారు.సిఐ రాంనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై మహేష్ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు.వేదపండితులు, అర్చకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మరికల్ మండలంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**మరికల్ ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి) :**

మండల కేంద్రంలో తో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం మహాశివరాత్రి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు తెల్లవారుజామున లేసి వివిధ దేవాలయాల్లో యువకులు వృద్ధులు మహిళలు దేవాలయాల్లో పూజలు అందుకున్నారు తెలంగాణ రాష్ట్రం సుభిక్షితంగా ఉండాలని పూజలు నిర్వహించారు ఒక్కపొద్దులతో ప్రజలు ఉపవాసం ఉండి రాత్రి అంతా జాగారం చేశారు శివ స్వాములు శివుని దర్శించుకొని పూజలు అందుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**సిద్దిపేట, ఫిబ్రవరి, 15 వుదయం ప్రతినిధి, :**

గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు భూక్య బిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ గారి 287వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణసిద్దిపేట సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు సేవాలాల్ మహారాజ్ గారి మహోన్నత వ్యక్తిత్వం, గిరిజన సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు.గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు భూక్య బిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో లంబాడి సంప్రదాయ వేషాధారణలో కళానృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యువత భారీ ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ "సేవాలాల్ మహారాజ్ కి జై" నినాదాలతో పట్టణమంతా మార్మోగించారు. జిల్లాలోని వివిధ గిరిజన తండాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజనులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు భూక్య బిక్షపతి నాయక్, డాక్టర్ చందర్ నాయక్, అజ్మీర గోపాల్ నాయక్, కారం తోస్ శంకర్ నాయక్ తదితరులు హాజరై సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనియాడారు. గిరిజన మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.అలాగే ఈ కార్యక్రమంలో సతీష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, తిరుపతి నాయక్, వినోద్ నాయక్, ముని నాయక్, పరశురామ్ నాయక్, లవన్ నాయక్ తదితర నాయకులు మరియు బంజారా విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ చూపించిన ధర్మమార్గంలో నడుస్తూ గిరిజన సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిసింది.



## అపర్ణ శివరాజ్ పాటిల్ హ్యాట్రిక్ గెలుపు సందర్భంగా మహా పాదయాత్ర





**సంగారెడ్డి, వుదయం ప్రతి నిధి:**

26వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా హ్యాట్రిక్ విజయం సాధించిన అపర్ణ శివరాజ్ పాటిల్ గెలుపును పురస్కరించుకొని శుక్రవారం మహా పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం సదాశివపేటలోని బసవేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కంది గ్రామంలోని శ్రీ కేతకీ సంగమేశ్వర ఆలయంలో పూజలు చేశారు. అక్కడ ఆలయ చైర్మన్ శ్రీ బుగ్గనగారి మల్లికార్జున్ పాదయాత్రకు ఘన స్వాగతం పలికి అపర్ణ శివరాజ్ పాటిల్ ను సన్మానించారు.తరువాత పాదయాత్ర కౌలంపేట్ మీదుగా గణేష్ గడ్డకు చేరుకుంది. అక్కడ ఆలయ చైర్మన్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్‌తో పాటు గందిగా రాజు, అన్నిశెట్టి జయప్రకాష్, అన్నిశెట్టి రాచప్ప, బత్తుల అనిల్ కుమార్, సాయిపటేల్, అభి, అరుణ కుమార్, రేవినప్ప, సురేష్, ప్రవీణ్, వీరుకుమార్, వైద్యనాథ్, సత్యం, సంగమేశ్వర్, వాసు, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రిలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవం

**సత్తుపల్లి ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి )**

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల పరిధిలోని నీలాద్రిశ్వర ఆలయ దేవస్థానంలో శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దర్శించుకుని స్వామివారి కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహా శివరాత్రి ఉత్సవము సందర్భంగా భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యము, క్యూ లైన్ లు, స్నానాల ఘట్టం ఏర్పాటు చేసి మహా అన్నదాన కార్యక్రమం ఆలయ చైర్మన్ చీకటి నరసింహారావు, ఈఓ మంత్రి ప్రగడ రజనీకుమారి నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు,ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్, ఉన్నతాధికారులు తగు చర్యలు చేపట్టారు. భక్తులకు ప్రయాణంలో ఇబ్బందులు లేకుండా అధిక బస్సులను సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.




## ఖమ్మం జిల్లా మున్సిపాలిటీ ఎన్నికలకు విప్‌లను ఖరారు చేసిన టీపీసీసీ

**ఖమ్మం వుదయం బ్యూరో ఫిబ్రవరి 15**

జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ విప్ గా జిల్లా కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ విప్ గా కోనా ధనికుమార్, వైరా మున్సిపాలిటీ విప్ గా వైరా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కల్లూరు మున్సిపాలిటీ విప్ గా జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి



,సత్తుపల్లి మున్సిపాలిటీ విప్ గా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి లను నియమించారు.అందరు కూడా విప్ లు జారీ చేసిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎన్నుకోవలసినదిగా కోరారు ,అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించిన నాయకులకు,కార్యకర్తలకు, ఓటరు మహాశయులకు ధన్యవాదాలు,మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ .

## కోదాడ ప్రజల గుండె చప్పుడు
# అలుపెరుగని కాంగ్రెస్ సైనికుడు ఎర్నేని బాబు

**కోదాడ , ఫిబ్రవరి 15(వుదయం)**



కాంగ్రెస్ పార్టీని ఒక రాజకీయ పార్టీగా కాకుండా ప్రజాసేవ వేదికగా భావించి సైనికుడిలా పనిచేసే నాయకుడిగా కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట రత్నం బాబు గుర్తింపు పొందారు. 1952లో కోదాడలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే పేదల పట్ల మమకారం, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే స్వభావంతో ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించారు.
వార్డు సభ్యుడిగా, ఎంపీటీసీగా సేవలందించిన అనంతరం 1995–2001 మధ్య కోదాడ సర్పంచ్‌గా పనిచేశారు. ప్రభుత్వ నిధులు లేకున్నా సొంత ఖర్చులతో పలు కాలనీల్లో బావులు తవ్వించి తాగునీటి సమస్యను తీర్చడం, పైప్‌లైన్లు ఏర్పాటు చేయించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆయన సతీమణి కుసుమ కూడా 2006–2010 మధ్య సర్పంచ్‌గా పనిచేసి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రైతుల సమస్యలను సమీపంగా చూసిన ఎర్నేని బాబు, ఎడమ కాలువ కట్ట తెగిన సందర్భంలో హుటాహుటిన వెళ్లి పనులు పరిశీలించడం, అధికారులను అప్రమత్తం చేయడం ద్వారా రైతు పక్షపాతిగా నిలిచారు. వరదలు, కరోనా వంటి క్లిష్ట సమయాల్లో ప్రజలతో కలిసి నిలబడి సహాయక చర్యలు చేపట్టారు. కరోనా కాలంలో సొంత వ్యయంతో 'వైకుంఠ రథం' ఏర్పాటు చేసి అనేక కుటుంబాలకు అండగా నిలిచారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతుల పట్ల తనకు అపారమైన గౌరవముందని, పేదల కోసం పోరాడే నాయకత్వం కాబట్టే వారంటే ఇష్టమని ఆయన పేర్కొన్నారు.
ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, కోదాడ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే వ్యక్తిగా ఎర్నేని వెంకటరత్నం బాబు పేరు నిలిచింది.

# తీర్థల జాతరలో ట్రాఫిక్ అస్తవ్యస్తం

- చేతులెత్తేసిన పోలీసులు ప్రజా సమస్యలు పట్టని ప్రజాప్రతినిధులు
- రోడ్లు కంకరమయం దుబ్బదూలితో జనం అవస్థలు
- గంటన్నర పాటు ట్రాఫిక్ లో నరకం చూసిన జనం ట్రాఫిక్ లో చిక్కుకొని ఎండ తీవ్రతకు సొమ్మసిల్లి పడిపోయిన పలువురు మహిళలు చిన్నారులు

**ఖమ్మం , ఫిబ్రవరి 15(వుదయం)**



ఖమ్మం రూరల్ మండలం తీర్థల జాతరకు జనం పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తీర్థాల జాతరకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ జాతర చరిత్రలో కనువిని ఎరగని రీతిలో జనం భారీగా తరలిరావడంతో రోడ్లన్నీ వాహనాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. ప్రజా ప్రతినిధులకు పోలీసు అధికారులకు ముందస్తు అవగాహన లేకపోవడం అందుకు అవసరమైన పోలీస్ యంత్రాంగాన్ని ట్రాఫిక్ నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. పోలీసు అధికారులు కనీసం ఆ పరిసరాల్లో కూడా కనిపించలేదు. ఇద్దరు ముగ్గురు ట్రాఫిక్ సిబ్బంది కొందరు హోంగార్డులు ఉన్నప్పటికీ ట్రాఫిక్ ఇరువైపులా ఎదురెదురు వాహనాలు నిలిచిపోయి వచ్చే పోయే జనం నడిచేందుకు అవకాశం లేకపోవడంతో బ్రిడ్జి పైన ఆ పరిసరాల్లో దాదాపు కిలోమీటర్ మేరా ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీస్ సిబ్బంది చేతులెత్తేసి చెట్ల కింద, షాపుల నిర్వహకులు ఏర్పాటు చేసుకున్న టెంట్ల కింద తర్బల్ నీడన ఏమి పట్టనట్లు ఉండిపోయారు. మిట్ట మధ్యాహ్నం ఎర్రటి ఎండలో దాదాపు గంటన్నర పాటు ట్రాఫిక్ జామ్ లో చిక్కుకొని ఎండ తీవ్రతకుపలువురు మహిళలు, చిన్నారులు సొమ్మసిల్లి పడిపోయారు. వేలాది మంది జనం జాతరకు వస్తారని తెలిసి కూడా ప్రజాప్రతినిధులకు పదవులపై ఉన్న ధ్యాస కనీసం ప్రజలపై లేకపోవడం ట్రాఫిక్ తీవ్రతను బట్టి తెలిసిపోతుంది. ట్రాఫిక్ లో చిక్కుకొని ఎండకు ఇబ్బంది పడిన పలువురు మహిళలు షాప్నార్ధాలు పెట్టి దుమ్మెత్తి పోశారు.
పాలేరు ఎమ్మెల్యేలుగా పని చేసిన సంబాని చంద్రశేఖర్, సండ్ర వెంకట వీరయ్య,రామిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వంటి వారు అనేక పర్యాయాలు ఎమ్మెల్యేలుగా పని చేసిన కాలంలో జనం ఇటువంటి తీవ్ర ఇబ్బందులు పడలేదని జనం చర్చించుకోవడం విశేషం. జాతరకు జనం భారీగా తరలి వస్తారని తెలిసి వాహనాలు కూడా భారీగానే వస్తాయని తెలిసి కూడా ముందస్తు చర్యలు తీసుకోవడంలో అధిక యంత్రాంగం విఫలమయ్యారు. పల్లెగూడెం నుంచి తీర్థాల జాతర వరకు రోడ్డు మధ్య మధ్యలో 60 ఎం ఎం కంకర, గ్రావెల్ మట్టి తోలి ఉంచడంతో వాహనాల రాకపోకలకు పెద్ద ఎత్తున దుమ్ము ధూళి లేచి ఎదుటిగా వచ్చే వాహనాలు కనిపించని దుస్థితి ఏర్పడింది. పలు ద్విచక్ర వాహనదారులు వారి కుటుంబ సభ్యులతో వెళుతున్న క్రమంలో కంకర రాళ్ల జెసికి కింద పడిపోతున్నారంటే ఈ రహదారులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. బ్రిడ్జి కింద గ్రావెల్ తో రోడ్డు మార్గాన్ని వన్ వే రూట్ గా తయారు చేసిన కూడా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో వాహనదారులను నియంత్రించడంలో పోలీసులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారు. దుమ్ము ధూలే లేవకుండా కనీసం రోడ్డుపైన ట్యాంకర్లతో నీళ్లు చల్లే సరైన ప్రజాప్రతినిధి లేకపోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారి ఇబ్బందులను పరిగణంలోకి తీసుకోలేకపోవడం విమర్శలకుతావిచ్చాయి.
పదవులపై ఉన్న వ్యామోహం ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకుంటే బాగుండేదని జనం చర్చించుకోవడం విశేషం.

# ఘనంగా కామ్రేడ్ ఉడతనేని వెంకట్రావు వర్ధంతి

**దమ్మపేట ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**



మండల పరిధిలోని. ముష్టబండ గ్రామంలో సిపిఎం నాయకులు. అమరజీవి కామ్రేడ్. ఉడుత నేని వెంకట్రావు. 34. వ. వర్ధంతి. జరిగింది ఈ కార్యక్రమంలో ముందుగా . వెంకట్రావు స్మారక స్థూపం వద్ద. పార్టీ జెండాను. మాజీ జిల్లా కమిటీ సభ్యులు. దొడ్డా లక్ష్మి నారాయణ ఎగుర వేశారు. చిత్ర పటానికి. మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు. వేసి ఘనంగా నివాళులు అర్పించారు తరువాత. శాఖా కార్యదర్శి మండల కమిటీ సభ్యులు. కొలికి పోగు శ్రీనివాస రావు. అద్యక్షతన సర్వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా మోరంపూడిశ్రీనివాసరావు దొడ్డాలక్ష్మినారాయణ లు. మాట్లాడుతూ అమరజీవి ఉడుతనేని వెంకట్రావు ప్రపంచంలో నే మహత్తరమైన సిద్ధాంతం మార్క్సిస్ట్ పార్టీ పార్టీ జెండాను భుజానికి ఎత్తు కొని జీవితాంతం. మోసారు. ఈప్రాంతంలో. సిపిఎం పార్టీ. అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు
రైతులు. వ్యవసాయ కార్మికులు కార్మికులు. పేదలు. కోసం. వారి వారి. సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారు
ఆదర్శనీయుడని. మహానుభావులు. ప్రజల మనిషి అని. ఘనంగా. నివాళులు అర్పించారు
ఇంకా ఈ సభలో కొలిక్కి పోగు ప్రశాంత్. కొలిక్కి పోగు లచ్చన్న. కొలిక్కి లక్ష్మినారాయణ. రావి వీర. వెంకట కుమార్. బసవా శ్రీనివాసరావు. కే. చిట్యారావు. బోడెం పూడి. సతీష్. తదితరులు పాల్గొన్నారు

## శివనామస్మరణతో మారుమోగిన మోతెగడ్డ..
# వీరభద్రుని సన్నిధిలో ప్రత్యేక పూజలు!
## బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు సోయం వీరభద్రం



**దమ్మపేట ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి ):**

అల్లూరిసీతారామరాజు చెన్నంపేట లో వేంచేసి ఉన్న శైవ క్షేత్రం (మోతెగడ్డ) శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని మహాశివరాత్రి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి దర్శించు కొని మొక్కులు చెల్లించుకోని ,అనంతరం భద్రాచల శ్రీ సీతారామచంద్రులు స్వామి వార్లకి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం అనంతరం .. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రకాళి సమేత వీరభద్ర దివ్య ఆశీస్సులతో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు... ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కుంజా రమాదేవి, అశ్వరావుపేట నియోజకవర్గ యువ రాజకీయ నాయకులు వాడే విజయ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ కాశీవిశ్వేశ్వర దేవాలయంలో
# చండూరు ఆర్డీవో శ్రీదేవి ప్రత్యేక పూజలు



**చండూరు, ఫిబ్రవరి 15 ( వుదయం విలేఖరి):**

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో వెలసిన పురాతన శ్రీ కాశీ విశ్వేశ్వర శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 2017 సంవత్సరంలో హైదరాబాద్ వాస్తవ్యులు పొద్దుటూరి వీరేశం గుప్త–శైలజ గుప్త దంపతుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహిస్తూ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా చండూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి, ఆమె భర్త శ్రవణ్ కుమార్, కుటుంబ సభ్యులు, గట్టుప్పల్ మండల తహసీల్దార్ కె. రాములు, గట్టుప్పల్ సర్పంచ్ నామని జగన్నాథం తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు శ్రీదేవి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మారుమూల గ్రామంలో ఇలాంటి ఆలయ నిర్మాణం చేయడం గొప్ప విశేషమని దాతలను కొనియాడారు.మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ మాట్లాడుతూ, శివరాత్రి రోజున సాయంత్రం 11,116 దీపాలతో దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణదాతలు పొద్దుటూరి వీరేశం గుప్త–శైలజ గుప్త దంపతులు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకం నిర్వహించి, దీపోత్సవంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నామాపురం గ్రామ సర్పంచ్ భీమనపల్లి రామయ్య, తేరేటుపల్లి సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మల్ల శ్రీశైలం, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, మాజీ మండల ప్రాదేశిక సభ్యులు వేమనపల్లి రాములు, ఉపసర్పంచ్ కంచుకట్ల సుదర్శన్, మాజీ ఉపసర్పంచ్ సురిగి యాదయ్య, మహేశ్వరం సురేష్, డా. రాపోలు ఆంజనేయులు, మారోజు వెంకటాచారి, చెనగోని యాదయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు జాజుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామస్తులు,
భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం అంతా శివనామస్మరణతో మార్మోగింది.

## మానవ జీవితానికి
# సార్ధకత సేవా మార్గమే
### 80 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు





**కామారెడ్డి, ఫిబ్రవరి 15 (వుదయం):**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబీసీ రక్తనిధి కేంద్రంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ బాలు తన జన్మదినం సందర్భంగా 80 వ సారి ఆదివారం రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, 2007వ సంవత్సరంలో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని, ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేలకు పైగా యూనిట్లను సేకరించి భారతదేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించిన సంస్థగా గుర్తింపు పొందడం జరిగిందని అన్నారు. మానవ జీవితానికి సార్థకత సేవా మార్గమే అని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. మనం నిస్వార్థంగా చేసే సేవయే మనకు ఆ భగవత్ అనుగ్రహాన్ని మరింతగా దగ్గరకు చేస్తుందని యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, జమీల్ హైమద్, డాక్టర్ వేద ప్రకాష్, పర్ష వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

# మరికల్ లో గిరిజనుల భారీ ర్యాలీ

**మరికల్ ఫిబ్రవరి 15 ( వుదయం ప్రతినిధి)**

మరికల్ మండల కేంద్రంలోని ఆదివారం ఇందిరా గాంధీ చౌరస్తా నుండి వివిధ తండాల నుండి భారీగా తరలివచ్చి లంబాడీలు సంత్ సేవాలాల్ మహారాజన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు గాజులయ్య బుడ్డ మారి తండాల నుండి తాండావాసులు మరికల్లులో సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ప్రత్యేక పూజలు చేసి అనంతరం భారీ ర్యాలీ తో వీధి వీధి గుండా మహారాజన్ నినాదాలతో మార్మోగింది కార్యక్రమంలో భారీ ఎత్తున తండావాసులు పాల్గొన్నారు

## భక్తుల రక్షణే లక్ష్యం
# ఆలయాల వద్ద భారీ పోలీసు బందోబస్తు!

- ఆలయాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- మద్దికుంట బుగ్గలింగేశ్వర స్వామి ఆలయంలో రథోత్సవాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ భక్తుల సౌకర్యం, భద్రతే మా ప్రధాన లక్ష్యం

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర





**కామారెడ్డి, ఫిబ్రవరి 15 (వుదయం):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దికుంట గ్రామంలోని బుగ్గలింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదివారం స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బుగ్గ రామేశ్వర లింగ ఆలయంలో నిర్వహిస్తున్న రథోత్సవాన్ని జిల్లా ఎస్పీ సంప్రదాయబద్ధంగా గుమ్మడికాయ కొట్టి ప్రారంభించారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో తగిన సంఖ్యలో పోలీసు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి భక్తుడు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవడం పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతాయిపేట భీమేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించాలని ఆదేశించారు. విధుల్లో నిబద్ధతతో పని చేస్తున్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని ఆలయాల్లో భక్తులు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామి వారిని దర్శించుకునేలా జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారు.
భక్తులు పోలీస్ శాఖకు సహకరించి, పరస్పర సామరస్యంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అడవి బిడ్డల అపురూప వేడుక
## సంస్కృతీ సంప్రదాయాల కలబోతగా 'చెంచు జాతర'!

- సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా చెంచు జాతర ,
- వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం,





**నాగర్ కర్నూల్ ,ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి)**

ఆదివారం నాడు జిల్లా లోని లింగాల మండలం పరిధిలోని అప్పాపూర్ నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచుల ఆరాధ్యదైవమైన భౌరాపూర్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం మహాశివరాత్రి పర్వదినాన కనుల పండువగా జరిగింది. ఈ కల్యాణోత్సవానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని లింగాల మండలంలోని నల్లమల్ల కీకారణ్యంలో నెలకొని ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి పురాతన ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహించుకోవడం చెంచుల సనాతన సంప్రదాయం ప్రకారం నిర్వహించారు రాష్ట్రంలోని నలుమూలల నుంచి చెంచులు భారీగా తరలి వచ్చారు. వారి సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం చెంచు పూజారులు వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పెళ్లి మండపంలోకి విగ్రహాలను తీసుకొచ్చారు. ఎమ్మెల్యే దంపతులు పెండ్లి కొడుకు తరపున చెంచు పెద్దలు పాల్గొని ఎదుర్కోళ్లు నిర్వహించారు. చెంచులు సంప్రదాయబద్ధంగా తప్పెట్లు తదితర మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి కల్యాణ కట్టపై కల్యాణం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆలయ ప్రాంగణంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం కలెక్టర్ వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాతరలో సిబ్బందికి సలహాలు సూచనలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., చెంచు గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యా య్యారని, అందుకని అనుకున్నాంగానే ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ..., చెంచుల సంప్రదాయ పద్ధతిలో జాతర నిర్వహించడం అభినందనీయమని, సమ్మక్క సారక్క జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జాతరను విజయవంతం చేసిందని, అదే తరహాలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల టిటిపి ప్రాంతంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి జాతరను సైతం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిందని ఎంపీ సందర్భంగా కొనియాడారు. చెంచుల జీవన ఆర్థిక స్థితిగతులు పంపించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్భంగా ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉంటూ ఆ పరమేశ్వరుని అనుగ్రహం ఉండాలని, ఇక్కడ జరిగే కల్యాణ మహోత్సవంలో పాల్గొనటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. చెంచులు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించానని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వమని, చెంచు ప్రజల జీవన నైపుణ్యాలను ప్రతిబింబించేలా జాతర నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరత లేకుండా నిధులను మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిధుల మంజూరుతో చెంచు గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నల్లమల్ల ముద్దుబిడ్డ మన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో నల్లమల్ల అభివృద్ధికి నిధుల మంజూరు తో పాటు ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, ఈ ప్రభుత్వాన్ని చల్లగా చూడాలని, రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్లను మొక్కుకున్నట్లు, ఎమ్మెల్యే తెలిపారు.
అంతకు ముందు అదనపు కలెక్టర్ అమరేందర్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు ఆలయంలో స్వామి వారిని దర్శించుకోగా చెంచు పూజారులు స్వామి వారి శేష వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించారు.

# శాస్త్రోక్తంగా శివ ఆభిషేకపూజలు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి)**



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో గల రామలింగేశ్వర స్వామి పరమశివునికి భక్తులు విశేష ద్రవ్యాలతో అభిషేక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. పరమశివుడు అభిషేక ప్రియుడిని,భక్తితో ఏ ద్రవ్యం తో అభిషేకం చేసిన అట్టి దానికి విశేషఫలితం ప్రాప్తిస్తుందని అన్నారు.భక్తులు తెల్లవారుజాము నుండి విడుతలవారీగా అభిషేకాలు చేశారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో
# 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు

**కరీంనగర్, ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి):**



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 16 సోమవారం నాడు జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నికల సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 163 బి.ఎన్.ఎస్.ఎస్ (గతంలో సెక్షన్ 144) ఉత్తర్వులను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు
.శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటం నిషేధం.ఈ ఉత్తర్వులు ఫిబ్రవరి 16 ఉదయం 06:00 గంటల నుండి ఫిబ్రవరి 17 ఉదయం 06:00 గంటల వరకు అమల్లో ఉంటాయన్నారు.ఏదైనా చట్టబద్ధమైన సమావేశాలు నిర్వహించాలన్నా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరని పేర్కొన్నారు.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.ఈ ఉత్తర్వుల నుండి విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, సైనిక సిబ్బంది, హోంగార్డులు. అంత్యక్రియల ఊరేగింపులు, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, వైద్య, అత్యవసర సేవలు,సమర్థ అధికారి నుండి ప్రత్యేక అనుమతి పొందిన వ్యక్తులు/బృందాలకు మినహాయింపు ఉంటుందని తెలిపారు.మున్సిపల్ పరోక్ష ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని కమిషనర్ కోరారు.

# చక్కని ఆరోగ్యం

## సడెన్‌గా కాఫీ తాగడం మానేస్తే.. శరీరంలో జరిగే మార్పులు

ప్రస్తుత రోజుల్లో పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు చాలా మంది కాఫీ, టీ వంటి పానియాలను తాగుతూ ఉంటారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి జీవితం లో ఇవి ఒక భాగమైపోయాయి. అయితే కాఫీలో కెఫిన్ ఉంటుంది. దీన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే



ప్రమాదం ఉంది. చాలా మంది మధ్య తరగతి వారికి టీ, కాఫీ అనేది కేవలం ఒక పానియం మాత్రమే కాదు.. ఇదొక ఎమోషన్. అలానే వారి డే మొత్తాన్ని సరిగ్గా నడిపించే ఇందనం. వీటిని మితంగా తీసుకుంటే ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం మన ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో చాలా మంది టీ, కాఫీ లాంటి అలవాట్లను తగ్గించుకోవాలని చూస్తున్నారు. కానీ సడెన్‌గా ఈ అలవాటును మానుకోవడం వల్ల వచ్చే సమస్యలను దృష్టిలో ఉంచుకొని చాలా మంది వెనక్కి తగ్గుతారు. ఫేమస్ డైటీషియన్, డయాబెటిస్ నిపుణుడు డాక్టర్ అర్చన బాత్రా ప్రకారం.. ఒకేసారి కాఫీ మానేయడం వల్ల మంచి జరగడం కంటే చెడే ఎక్కువ జరుగుతుందని అంటున్నారు. కెఫిన్ మన నాడీ వ్యవస్థకు ప్రోత్సహించడంతో కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి అకస్మాత్తుగా దానిని ఆపడం వల్ల మెదడుకు రక్త ప్రవాహంలో మార్పులు వస్తాయి. దీని వల్ల మనం అనేక రకాల సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని చెబుతున్నారు. తీవ్రమైన తలనొప్పి: శరీరానికి తగినంత కెఫిన్ లభించనప్పుడు రక్త నాళాలు వ్యాకోచించడం జరుగుతుంది.. తర్వాత తలనొప్పి రావడం జరుగుతుంది. అలసట, నిద్రలేమి: సడెన్‌గా కాఫీ మానేడం వల్ల శరీరంలో కేఫిన్ పరిమాణం తగ్గి శరీరం దాని సహజ శక్తిని కనుగొనడంలో ఇబ్బంది పడుతుంటుంది. దీని వల్ల నిద్రలేమి సమస్యలు, ఎప్పుడూ అలసటగా అనిపించడం జరుగుతుంది. మానసిక స్థితి మార్పులు: సడెన్‌గా కాఫీ మానేయడం వల్ల రు మానసికంగా సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. అంటే అనవసరైమన ఆందోళన, ఏకాగ్రత కోల్పోవడం.. దేనిపై సరిగ్గా దృష్టిపెట్టలేకపోవచ్చు. ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు రు రోజుకు నాలుగు కప్పుల కాఫీ తాగితే, దాన్ని సడెన్‌గా తగ్గించకుండా.. మెల్లమెల్లగా తగ్గిస్తూ రండి. అంటే మొదటి వారంలో మూడు, రెండో వారంలో రెండు, చివరకు ఒకటి ఇలా నెమ్మదిగా కాఫీని తగ్గించండి. ఇలా చేసే సందర్భంగా శరీరంలో కెఫిన్ శాతం తగ్గుతుంది. కాబట్టి రు శరీరాన్ని హైడ్రెడ్‌గా ఉంచడం చాలా ముఖ్యం. ఇందుకోసం రు పుష్కలంగా నీరు తాగడం అలవాటు చేసుకోండి. కాఫీకి బదులుగా, రు తక్కువ కెఫిన్ కంటెంట్ ఉన్న గ్రీన్ టీ లేదా హెర్బల్ టీని అలవాటు చేసుకోండి. ఇలా రు క్రమం తప్పకుండా వీటిని పాటిస్తే.. ఎలాంటి సమస్యలు లేకుండా కాఫీని మానేవచ్చు.

## రంగు పోగొట్టండిలా!



ముప్పై దాటకుండానే తెల్లజుట్టు వచ్చేస్తోంది. దాన్ని దాచేద్దామని రంగేస్తాం. కానీ ఈ క్రమంలో చర్మానికి అంటిందనుకోండి... రంగు వేశామన్న సంగతిని గుర్తుచేస్తూ ఉంటుంది. ఓ పట్టాన వదలదు కూడా. ఈ చిట్కాలు పాటించేయండి... త్వరగా వదులుతుంది. వైట్ వెనెగర్‌లో దూదిని ముంచి రంగు అంటినచోట రుద్దండి. కాసేపలా రుద్దుతూ వెళితే నెమ్మదిగా మాయం అవుతుంది. అయితే తరవాత వెంటనే చల్లని లేదా గోరువెచ్చని నీటితో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసుకోవాలి. అప్పుడే అంటితే మాత్రం ఈ చిట్కా బాగా పనిచేస్తుంది. ముందు గోరువెచ్చని నీటితో ఆ ప్రాంతాన్ని కడగాలి. తరవాత లిక్విడ్ సోప్‌తో మరక అంటిన చోట రుద్దండి. తిరిగి గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. గోరువెచ్చని నీటిలో బేకింగ్‌సోడా కలిపి పేస్టులా చేయండి. ఆ మిశ్రమాన్ని మరక మీద ఉంచి రెండు నిమిషాలు మృదువుగా రుద్దాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే చాలు. మొండి మరకలకు ఇది బాగా పనిచేస్తుంది. రబ్బింగ్ ఆల్కహాల్ లేదా శానిటైజర్‌ని దూదికి అంటించి, రంగు అంటినచోట మృదువుగా రుద్దండి. త్వరగా వదులుతుంది. అయితే కళ్ల దగ్గర మాత్రం దీన్ని వాడకపోవడమే మేలు. టూత్‌పేస్టుల్లో కొద్దిమొత్తంలో ఎక్స్‌ఫోలియెంట్లు ఉంటాయి. ఇవీ రంగును పోగొట్టడంలో సాయపడతాయి. కాసేపు దాన్ని రుద్ది, 3-5 నిమిషాలు వదిలేయండి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేయడమే. అయితే జెల్‌పేస్ట్ రకాలు ఇందుకు సాయపడవు. నాన్ జెల్ రకాలను ఎంచుకోవడం మేలు.

## గుండె సమస్యల్ని దూరం చేసే స్ట్రాబెర్రీస్



మనం రోజూ తీసుకునే పసుపు, మిరియాలు, ఆకుకూరలు, క్యారెట్స్, నెయ్యి, అరటిపండ్లు, పల్లీలు ఇవన్నీ కూడా మన అనారోగ్య సమస్యల్ని దూరం చేసి ఆరోగ్యాన్ని కాపాడేవే. అందుకోసమే, కచ్చితంగా వీటిని తీసుకోవాలి. అయితే, తీసుకున్నంత మాత్రాన అవి సరైన విధమైన రిజల్ట్ చూపిస్తుందని లేదు. ఎందుకంటే, అవి హెల్దీ ఫుడ్స్ అయినప్పటికీ వాటిని సరైన విధంగా తీసుకుంటేనే మనం అనుకున్న ఫలితాలని అందిస్తుంది. అందుకోసం ఏయే ఫుడ్స్‌ని ఎలా తీసుకోవాలో హెల్త్ కోచ్ మిరుణ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేస్తున్నారు. పసుపు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలతో పాటు మరెన్నో పోషకాలు ఉంటాయి. అందుకే, దీనిని మన వంటల్లోనూ భాగం చేయడమే కాకుండా ఆయుర్వేదంలోనూ వాడుతుంటారు. అయితే, ఈ పసుపులోని గుణాలన్నింటిని అందుకోవాలంటే మాత్రం పసుపుని నల్ల మిరియాల పొడితో కలిపి తీసుకోవాలి. దీంతో పసుపులోని కర్కుమిన్ అనేది మన శరీరానికి చక్కగా అందుతుంది. ఇది పవర్‌ఫుల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేసి జాయింట్ పెయిన్స్, కీళ్ళ నొప్పుల వంటివన్నీ దూరమవుతాయి. కాబట్టి, పసుపుని మనం తీసుకున్నప్పుడు అందులో కొద్దిగా మిరియాల పొడిని కలిపి తీసుకోండి. ఇలా తీసుకుంటే దాని పనితీరు 2వేల శాతం పెరుగుతుందట. దీని వల్ల బాడీలోని ఇన్‌ఫ్లమేషన్ తగ్గి నొప్పులు చాలా వరకూ దూరమవుతాయి. క్యారెట్స్ తింటే కళ్ళకి మంచిది. ఇంకా ఎన్నో లాభాలు. అయితే, వీటిని మనం హెల్దీ ఫ్యాట్స్‌తో కలిపి వండి తీసుకున్నప్పుడే ఆ బెనిఫిట్స్ మనకి లభిస్తాయి. అందుకోసం క్యారెట్స్‌ని మనం ఆలివ్ ఆయిల్, కొబ్బరినూనె, నెయ్యి వంటి హెల్దీ ఫ్యాట్స్‌తో కలిపి వండడం మంచిది. దీంతో క్యారెట్స్‌లోని బీటా కెరోటిన్ బాడీకి అందుతుంది. దీంతో కంటి చూపుకి హెల్ప్ అవ్వడమే కాకుండా చర్మం కూడా ఆరోగ్యంగా మారుతుంది. అరటి పండ్లు, పల్లీలు రెండూ మంచివే. అయితే, వీటిని విడివిడిగా తీసుకునే బదులు కలిపి తీసుకుంటే మంచిది. వీటి కాంబినేషన్ మంచి ప్రోటీన్ రిచ్‌గా మారుతుంది. ఎవరైతే బరువు పెరగాలనుకుంటారో అలాంటి వారు ఈ రెండింటిని కలిపి తీసుకుంటే మంచి రిజల్ట్ ఉంటుంది. అంతేకాకుండా, మజిల్స్ కూడా బాగా పెరుగుతాయి. అదే విధంగా, విటమిన్ సి కోసం ఉసిరిని మన డైట్‌లో యాడ్ చేస్తుంటారు. వీటిని నేరుగా అలానే తీసుకోవడం కంటే తేనెతో కలిపి తీసుకోవాలి. దీంతోపాటు, కొద్దిగా మిరియాల పొడి కలిపి చూడండి. అప్పుడు ఇది సూపర్‌ఫుడ్‌గా మారి బ్రెయిన్ ఫోకస్ పెరిగేలా చేస్తుంది. జ్ఞాపకశక్తిని కూడా పెంచుతుంది. స్ట్రాబెర్రీస్ తీసుకోవడం వల్ల మన బాడీకి యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా అందుతాయి. అయితే, వాటిని నేరుగా తీసుకోవడం కంటే డార్క్ చాక్లెట్‌తో కలిపి తీసుకోవడం మంచిది. దీంతో మనకి యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్ అంది బ్లడ్ ప్రెజర్ తగ్గుతుంది. దీంతో గుండె పనితీరు మెరుగ్గా మారుతుంది. కాబట్టి, ఎప్పుడైనా సరే డార్క్ చాక్లెట్‌ని స్ట్రాబెర్రీస్‌తో కలిపి తీసుకోండి. ఆపిల్స్ తీసుకుంటే డాక్టర్ దగ్గరికి వెళ్లాల్సిన అవసరం లేదంటారు. అయితే, అలా ఆపిల్స్‌ని ఊరికే తీసుకోకుండా వాటిపై కొద్దిగా దాల్చినచెక్కపొడి కలిపి తీసుకోండి. దీంతో ఇన్సులిన్ లెవల్స్ మెరుగ్గా మారతాయి. ఎవరైతే షుగర్‌తో బాధపడుతున్నారో వారికి ఈ టిప్ చాలా బాగా హెల్ప్ అవుతుంది. బెస్ట్ కాంబినేషన్‌లా పనిచేసి షుగర్‌ని కంట్రోల్ చేయడానికి హెల్ప్ చేస్తుంది.

## అరటిపండ్లు, ఖర్జూరం తక్షణ శక్తి కోసం ఏది తినాలి?

అలసటను వదిలించుకోవడానికి వ్యాయామం, త్వరగా శక్తిని పొందడానికి చాలా మంది అరటిపండ్లు లేదా ఖర్జూరాలు తీసుకుంటూ ఉంటారు. కానీ వీటిలో ఏది ఉత్తమమో, ఏ సమయంలో ఏది తినాలో తప్పక తెలుసుకోవాలి. తద్వారా రు రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. ఇటీవలి కాలంలో ప్రతి ఒక్కరిలో అలసట, బలహీనత ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ సమస్య ఉదయం నిద్రలేచిన వెంటనే ప్రారంభమైతే.. మళ్లీ రాత్రి నిద్రపోయే వరకు ఉంటుంది. దీనికి అనేక కారణాలు ఉన్నప్పటికీ అటువంటి సమస్యల నుంచి బయటపడటానికి సులభమైన మార్గాన్ని నిపుణులు చెబుతున్నారు. అదేంటంటే.. ఈ అలసటను వదిలించుకోవడానికి వ్యాయామం, త్వరగా శక్తిని పొందడానికి చాలా మంది అరటిపండ్లు లేదా ఖర్జూరాలు తీసుకుంటూ ఉంటారు. కానీ వీటిలో ఏది



ఉత్తమమో, ఏ సమయంలో ఏది తినాలో తప్పక తెలుసుకోవాలి. తద్వారా రు రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. ఒక అరటిపండులో దాదాపు 105 కేలరీలు ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు, పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. అరటిపండ్లతో పోలిస్తే, ఖర్జూరం కేలరీలు ఎక్కువగా ఉంటాయి. కేవలం మూడు లేదా నాలుగు ఖర్జూరాలు తినడం వల్ల కు 90 నుంచి 120 కేలరీల శక్తి లభిస్తుంది. అంతే కాదు వాటిలో ఫైబర్, ఐరన్, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఎక్కువసేపు వ్యాయామం చేయాలనుకునేవారికి లేదా రోజంతా ఉత్సాహంగా పనిచేయాలనుకునే వారికి, అరటిపండ్లు మంచివి. వాటిలోని ఫైబర్ చక్కెరను నెమ్మదిగా రక్తంలోకి విడుదల చేస్తుంది. తద్వారా ఎక్కువ సమయం శక్తిని అందించడానికి సహాయపడుతుంది. వ్యాయామం తర్వాత అలసిపోయినా లేదా నీరసంగా అనిపించినా తక్షణ శక్తి కోసం ఖర్జూరం తినడం మంచిది. ఎందుకంటే వాటిలో అధిక మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది. శరీరానికి వెంటనే గ్లూకోజ్‌ను అందిస్తుంది. అందుకే ఉపవాసం ఉన్నవారు ఖర్జూరాన్ని తినేందుకు ఇష్టపడతారు. కానీ డయాబెటిస్ ఉన్నవారు వీలైనంత వరకు ఖర్జూర వినియోగాన్ని నియంత్రించుకోవాలి. కండరాల తిమ్మిరితో బాధపడేవారు ఖర్జూరం తినవచ్చు. ఇందులో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది కండరాలు త్వర గా కోలుకోవడానికి సహాయపడుతుంది.

## రాత్రి లైట్ వేసుకుని పడుకుంటున్నారా



రాత్రి పూట లైట్లు వెలిగించి నిద్ర పోయే అలవాటు ఉందా? చీకటి అంటే భయంతోనో లేదా అజాగ్రత్తతోనో లైట్లు ఆర్పకుండా పడుకుంటున్నారా? అయితే రు ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నట్లే.. రాత్రిపూట వెలుతురులో నిద్రపోవడం వల్ల కేవలం నిద్రలేమి మాత్రమే కాదు.. ఊబకాయం, గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్లు కూడా వచ్చే ముప్పు ఉందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. రోజంతా కష్టపడి పనిచేశాక.. హాయిగా నిద్రపోతేనే కదా రేపటి పనులకు శరీరం సిద్ధమయ్యేది.. కానీ చాలామంది రాత్రిపూట లైట్లు వెలిగించి నిద్రపోతుంటారు. చీకటి అంటే భయంతోనో లేదా భద్రతా కారణాలతోనో ఈ అలవాటును కొనసాగిస్తుంటారు. అయితే ఈ చిన్న అలవాటు ప్రాణాల దకు తెస్తుందని కు తెలుసా..? రాత్రిపూట వెలుతురులో నిద్రపోవడం వల్ల ఊబకాయం నుంచి క్యాన్సర్ వరకు అనేక ముప్పులు ఉన్నాయని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. మంచి నిద్ర కేవలం విశ్రాంతి మాత్రమే కాదు.. అది ఆరోగ్యానికి పునాది. మనం నిద్రపోతున్నప్పుడే మన శరీరం, మనస్సు దెబ్బతిన్న కణాలను సరిచేసుకుంటాయి. సరిగ్గా నిద్ర లేకపోతే చిరాకు, మానసిక ఒత్తిడి కలగడమే కాకుండా.. దీర్ఘకాలంలో గుండె జబ్బులు, మధుమేహం, ఆందోళన వంటి తీవ్ర సమస్యలకు దారితీస్తుంది. మన శరీరంలో సిర్కాడియన్ రిథమ్ అనే ఒక సహజ గడియారం ఉంటుంది. చీకటి పడగానే మన శరీరం మెలటోనిన్ అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది మనల్ని గాఢ నిద్రలోకి తీసుకెళ్తుంది. కానీ రాత్రిపూట ప్రకాశవంతమైన వైట్ లైట్లు లేదా మొబైల్ నుంచి వచ్చే బ్లూ లైట్ వల్ల ఈ హార్మోన్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఫలితంగా నిద్ర నాణ్యత తగ్గి, హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. వెలుతురులో నిద్రించడం వల్ల శరీర మెటబాలిజం తగ్గి బరువు పెరుగుతారు. మాటిమాటికీ మేల్కొలుపు రావడం వల్ల నిద్రలేమి సమస్య వేధిస్తుంది. మెలటోనిన్ స్థాయిలు తగ్గడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.ఒకవేళ చీకటిలో నిద్రపోలేకపోతే.. మృదువైన పసుపు లేదా ఆరెంజ్ రంగు లైట్లను వాడండి. ఇవి నిద్రపై తక్కువ ప్రభావాన్ని చూపుతాయి. నేటి వేగవంతమైన జీవితంలో నిద్రను నిర్లక్ష్యం చేయకండి. రాత్రిపూట లైట్లు ఆర్పడం అనే ఒక చిన్న మార్పు ఆరోగ్యాన్ని ఎంతో మెరుగుపరుస్తుంది.

## విటమిన్ 'డి' అందేలా..!

సంపూర్ణ ఆరోగ్యానికి, ఇమ్యూనిటీని మెరుగుపరచుకోవడానికి మనం తీసుకునే ఆహారం కీలకం అన్న విషయం తెలిసిందే. ప్రత్యేకించి - రోగనిరోధక శక్తిని పెంచడంలో విటమిన్ 'డి' పాత్ర ఎంత కీలకమైనదో తెలిసిందే. ఈ క్రమంలో-విటమిన్ 'డి' లోపం లేకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఏయే ఆహార పదార్థాల్ని మెనూలో చేర్చుకోవాలి? రండి.. తెలుసుకుందాం..! విటమిన్ 'డి' ఎముకల్ని దృఢంగా ఉంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అదే ఈ విటమిన్ గనుక లోపిస్తే కండరాల బలహీనత, కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు, అలసట, ఆందోళన, ఒత్తిడి, జుట్టు రాలడం, దీర్ఘకాలిక జీర్ణ సంబంధిత సమస్యలు.. వంటివి తలెత్తే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే 'డి' విటమిన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు లేదంటే డాక్టర్ సలహా మేరకు సప్లిమెంట్స్ కూడా తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. పుట్టగొడుగుల్లో విటమిన్ 'డి' స్థాయులు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. దీంతో పాటు బి1, బి2, బి5, కాపర్.. వంటి పోషకాలు కూడా పుట్టగొడుగుల్లో అధికంగా ఉంటాయి. అయితే పుట్టగొడుగుల్లోనూ బటన్ మష్రూమ్స్, స్ట్రా మష్రూమ్స్.. ఇలా వివిధ రకాలుంటాయి. ఆయా రకాలను బట్టి విటమిన్ 'డి' స్థాయులు మారుతూ ఉంటాయి.



గుడ్డులో విటమిన్ 'డి' తో పాటు ప్రొటీన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. అలాగే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉంటాయి. కావాలంటే ఇందులో రుచి కోసం కొన్ని కాయగూర ముక్కల్ని కలుపుకొని ఆమ్లెట్‌లాగా తీసుకోవచ్చు. చేపల్లోనూ విటమిన్ 'డి' స్థాయులు ఎక్కువే. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం, ప్రొటీన్లు, ఫాస్ఫరస్.. వంటి పోషకాలు సంపూర్ణ ఆరోగ్యానికి సహకరిస్తాయి.సూర్యరశ్మి నుంచి మన శరీరానికి అధిక మొత్తంలో విటమిన్ 'డి' అందుతుంది. ఇది శరీరం క్యాల్షియంను గ్రహించడంలో సహకరిస్తుంది. తద్వారా ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే 'డి' విటమిన్ నాడులు, కండరాల ఆరోగ్యానికి అవసరం. అంతేకాదు.. రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ దీనికిదే సాటి! కాబట్టి రోజూ ఉదయాన్నే కనీసం పదిహేను నిమిషాలైనా ఎండలో ఉండాలన్నది నిపుణుల సలహా!

నేటి ఉరుకుల పరుగుల జీవనశైలిలో మనకు సంపాదనపై ఉన్న శ్రద్ధ ఆరోగ్యంపై ఉండటం లేదు. సరైన సమయానికి ఆహారం తీసుకోకపోవడం, మితిరిన పని ఒత్తిడి, మానసిక ఆందోళనల వల్ల చాలామంది తెలియకుండానే శారీరకంగా బలహీనపడిపోతున్నారు.

## ఈ సూపర్ ఫుడ్ తింటే 30 రోజుల్లోనే అద్భుతాలు..

అయితే బరువు పెరగడం కోసం మందులు లేదా పౌడర్ల జోలికి వెళ్లడం వల్ల ఆరోగ్యంపై దుష్ప్రభావాలను చూపిస్తాయి. నేటి ఆధునిక కాలంలో బరువు తగ్గడానికి ఎన్ని చిట్కాలు ఉన్నాయో, సరైన బరువు లేక ఇబ్బంది పడే వారి సంఖ్య కూడా అంతే ఉంది. బిజీ జీవనశైలి, సరైన పోషకాహారం తీసుకోకపోవడం, మానసిక ఒత్తిడి వల్ల చాలామంది తక్కువ బరువు, నీరసంతో బాధపడుతున్నారు. కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి పొందడానికి మార్కెట్లో దొరికే కెమికల్ మందుల కంటే, మన ఆయుర్వేదంలో చెప్పబడిన సహజ పద్ధతులు ఎంతో మేలని నిపుణులు సూచిస్తున్నారు.ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగాలనుకునే వారికి ఎండిన ఖర్జూరం ఒక అద్భుతమైన ఎంపిక.



ఇందులో గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందించడమే కాకుండా కేలరీల సమతుల్యతను కాపాడతాయి.ఖర్జూరంలో కేవలం శక్తి మాత్రమే కాదు శరీరానికి అవసరమైన ఎన్నో ఖనిజాలు ఉన్నాయి. కాల్షియం ఎముకల దృఢత్వానికి తోడ్పడుతుంది. ఐరన్ రక్తహీనతను తగ్గించి, రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది. పొటాషియం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఫైబర్ జీర్ణక్రియను సాఫీగా ఉంచి, మనం తినే ఆహారంలోని పోషకాలను శరీరం సరిగ్గా గ్రహించేలా చేస్తుంది. కండరాల నిర్మాణానికి, ఆరోగ్యకరమైన కొవ్వును పెంచడానికి ఖర్జూరాన్ని పాలతో కలిపి తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన పద్ధతి. కొన్ని ఎండిన ఖర్జూరాలను రాత్రంతా పాలలో నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం ఆ ఖర్జూరాలను తిని, ఆ పాలను తాగడం వల్ల శరీరం చల్లబడటమే కాకుండా లోపల నుండి బలం చేకూరుతుంది. రసాయనాలతో కూడిన పౌడర్లు, మందుల జోలికి వెళ్లకుండా ఇలాంటి సహజసిద్ధమైన ఆహారంతో బరువును, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోండి.

## షుగర్ ఉన్నవాళ్లు పెరుగుతింటే ఏమవుతుంది?

పెరుగు మన జీర్ణవ్యవస్థకు ఒక వరం లాంటిది. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా ఎముకల బలానికి కూడా ఇది ఎంతో తోడ్పడుతుంది. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరుగు తినడం సురక్షితమేనా అనే ప్రశ్న చాలామందిని వేధిస్తుంటుంది. పెరుగు ఇన్సులిన్ సెన్సిటివిటీని ఎలా మెరుగుపరుస్తుంది? ప్యాక్ చేసిన పెరుగు ఆరోగ్యకరమేనా? భారతీయుల భోజనంలో పెరుగు లేనిదే ముద్ద దిగదు.



జీర్ణక్రియకు, ఎముకల బలానికి, రోగనిరోధక శక్తికి పెరుగు ఒక దివ్యౌషధం. అయితే, పెరుగు తినడం గురించి మనలో చాలామందికి కొన్ని భయాలు, సందేహాలు ఉన్నాయి. రాత్రి పూట తినకూడదని కొందరు, జలుబు చేస్తుందని మరి కొందరు అంటుంటారు. ఈ అపోహలపై మహారాష్ట్రకు చెందిన హోమియోపతి నిపుణుడు సాయాజీరావు గైక్వాడ్ క్లారిటీ ఇచ్చారు. చాలామంది పెరుగు తింటే జలుబు చేస్తుందని భయపడతారు. అయితే దీనికి ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేవని డాక్టర్ గైక్వాడ్ స్పష్టం చేశారు. పెరుగు తిన్న తర్వాత ఎవరికైనా అసౌకర్యంగా అనిపిస్తే, అది వారి శరీర తత్వాన్ని బట్టి ఉంటుందే తప్ప అందరికీ వర్తించదు. మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరుగుకు దూరంగా ఉండక్కర్లేదు. తియ్యని పెరుగులో గ్లైసెమిక్ లోడ్ తక్కువగా ఉంటుంది. పెరుగు శరీరంలో ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. భోజనంతో పాటు తక్కువ మొత్తంలో పెరుగు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. రాత్రి పూట పెరుగు అస్సలు తినకూడదనే కఠినమైన నియమం ఏ లేదు. మంచి జీర్ణశక్తి ఉన్నవారు రాత్రి భోజనంలో పెరుగును నిరభ్యంతరంగా చేర్చుకోవచ్చు. అయితే మరీ భారీగా ఉండే ఆహారాలు లేదా వేయించిన వంటకాలతో కలిపి తీసుకుంటే కొందరికి అసౌకర్యం కలగవచ్చు. మార్కెట్లో దొరికే అన్ని ప్యాక్డ్ పెరుగుల్లో ప్రోబయోటిక్స్ ఉండవు. రు ప్యాక్డ్ పెరుగు కొనేటప్పుడు దాని లేబుల్ ద ప్రోబయోటిక్ అని ఉందో లేదో కచ్చితంగా తనిఖీ చేయాలి. వీలైనంత వరకు ఇంట్లో తోడు పెట్టుకున్న తాజా పెరుగు వాడటమే శ్రేయస్కరం.

## ఈ చిట్కాలతో..!

ఆరోగ్యం, అందం కోసం మన ఇంట్లో బామ్మలు, అమ్మమ్మలు ఎన్నో సహజసిద్ధమైన చిట్కాలు పాటించి ఉంటారు. వివిధ రకాల సమస్యల్ని దూరం చేయడంలో ఆ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందామా? ఆయిల్ పుల్లింగ్ చేయడం వల్ల వివిధ రకాల ప్రయోజనాలు చేకూరతాయన్న సంగతి తెలిసిందే. పరగడుపున కొబ్బరినూనెతో పుక్కిలించడం వల్ల శరీరంలోని వ్యర్థాలు తొలగిపోతాయని.. తద్వారా రోగనిరోధక శక్తి కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. చాలామంది మహిళలు కళ్ల కింద నల్లటి వలయాలతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారు కాసేపు ఫ్రిజ్‌లో పెట్టి తీసిన టీ బ్యాగుల్ని కళ్లపై పెట్టుకోవడం వల్ల అందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ట్యానిన్లు.. నల్లటి వలయాల్ని దూరం చేసేందుకు సహకరిస్తాయని చెబుతున్నారు నిపుణులు. కొంతమందికి ఎక్కిళ్లు వచ్చాయంటే ఓ పట్టాన తగ్గవు. ఇలాంటప్పుడు ఉపశమనం కోసం నీళ్లు తాగుతుంటాం. అయినా తగ్గకపోతే ఒక టీ స్పూన్ పంచదారను నోట్లో వేసుకొని చప్పరిస్తే పరిష్కారం ఉంటుందట! జుట్టు రాలే సమస్యను తగ్గించడంలో ఉల్లిగడ్డలు పని చేస్తాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఉల్లిగడ్డ రసాన్ని కుదుళ్లకు పట్టించి కాసేపు అలాగే ఉంచుకోవాలి. తద్వారా జుట్టు రాలే సమస్య తగ్గడంతో పాటు చుండ్రు ఉన్నా తొలగిపోతుందని చెబుతున్నారు నిపుణులు.



కొంతమందిలో దంతాలు పసుపు పచ్చగా కనిపిస్తుంటాయి. ఇలాంటి వారు రోజుకో యాపిల్ తినడం మంచిదంటున్నారు నిపుణులు. యాపిల్ దంతాలపై ఉండే పసుపుదనాన్ని క్రమంగా తొలగించడంతో పాటు.. ఆరోగ్యాన్నీ అందిస్తుందట. ఈ పండులో ఉండే ప్రత్యేకమైన సమ్మేళనాలే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు.

# అంతరిక్షంలోనూ డేటా సెంటర్లు

## బిజినెస్



భూమిపై చిన్న చెత్త ముక్క పడి ఉందనుకోండి. పెద్ద ప్రమాదమేమీ లేదు. కానీ, అంతరిక్షంలో పరిస్థితి వేరు. అక్కడ చిన్న శకలం వేగంగా దూసుకొచ్చి ఢీకొడితే పెను ప్రమాదమే సంభవిస్తుంది. రూ.వేల కోట్ల విలువైన ఉపగ్రహాలు, అంతరిక్ష యాత్రలు క్షణాల్లో బూడిదయ్యే ప్రమాదం పొంచి ఉంటుంది. అంతరిక్ష రంగాన్ని రక్షించుకునేందుకు ఇప్పుడు కృత్రిమ మేధ (ఏఐ) కీలకంగా మారుతోంది. ఫిబ్రవరి 16–20 వరకూ దిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026'లో భాగంగా కీలకమైన అంతరిక్ష రంగంపైనా చర్చ జరగనుంది. ప్రస్తుతం భూకక్ష్యలో సెంటీమీటరు, అంతకంటే పెద్ద పరిమాణంలో ఉన్న పది లక్షలకు పైగా వ్యర్థ శకలాలు (స్పేస్ డెబ్రిస్) తిరుగుతున్నాయి. వీటిని నిశితంగా గమనించకపోతే భారీ వ్యయంతో కూడిన అంతరిక్ష ప్రయోగాలు ప్రమాదంలో పడే అవకాశముంది. ఈ క్రమంలో భారతీయ స్పేస్ ఇంజినీర్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు ఏఐ సాయంతో ఈ వ్యర్థాల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. '50 కిలోల బరువున్న చిన్న ఉపగ్రహానికి ఏడాదిలో కనీసం 15 సార్లు ప్రమాద హెచ్చరికలు వస్తుంటాయి. అంతరిక్షంలో చురుగ్గా ఉన్న ఉపగ్రహాలు, పనిచేయనివి, విడిపోయిన శకలాలు, ఆఖరికి గ్రహశకలాలనూ ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండటం చాలా ముఖ్యం' అని దిగంతర ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు, సీఈఓ అనిరుధ్ శర్మ తెలిపారు. సాధారణంగా ఉపగ్రహాలు, వ్యర్థాల గమనాన్ని అంచనా వేసేందుకు ఇప్పటివరకూ గణాంక నమూనాలను వాడుతున్నారు. వారం రోజుల తర్వాత ఒక వస్తువు ఎక్కడ ఉంటుందో కచ్చితంగా అంచనా వేసేందుకు, కక్ష్యలో మార్పులను గుర్తించేందుకు తాము ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసినట్లు అనిరుధ్ వివరించారు. 'కక్ష్యలో రద్దీ పెరుగుతున్న వేళ, ఏఐ అనేది కేవలం ఒక అవసరం మాత్రమే కాదని, ఇది భద్రతకు అత్యవసరమని' ఇండియన్ స్పేస్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ ఏకే భట్ స్పష్టం చేశారు. బెంగళూరుకు చెందిన స్టార్టప్ 'పిక్సెల్ స్పేస్'.. ఉపగ్రహ చిత్రాల విశ్లేషణలో ఏఐని విస్తృతంగా వినియోగిస్తున్నట్లు పేర్కొంది. సంస్థ సీఈఓ అవైస్ అహ్మద్ మాట్లాడుతూ.. 'ఉపగ్రహాల నుంచి వచ్చే పెటాబైట్ల కొద్దీ డేటాను వ్యక్తులు విశ్లేషించడం అసాధ్యం. అందుకే, మేం ఏఐని వాడుతున్నామ'న్నారు. సరిహద్దు భద్రత, వ్యవసాయం, పంట దిగుబడి, ఇంధన లీకేజీలు, కాలుష్యం వంటి అంశాలపై మా ఏఐ మోడల్స్ కచ్చితమైన సమాచారాన్ని ఇస్తాయని తెలిపారు. భవిష్యత్తులో ఉపగ్రహాలు తమకు తామే ప్రమాదాలను పసిగట్టి, ఢీకొనకుండా తప్పించుకునే 'అటానమస్ శాటిలైట్ ఆపరేషన్స్'పై దిగంతర దృష్టి సారించింది. వచ్చే అయిదేళ్లలో ఈ సాంకేతికత అందుబాటులోకి వస్తుందని అనిరుధ్ శర్మ వెల్లడించారు. ఉపగ్రహాలు ఒకదానితో ఒకటి సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటూ, ప్రమాదాల నుంచి బయటపడతాయని వివరించారు. సుహోరా టెక్నాలజీస్ వంటి సంస్థలు మేఘాల అడ్డంకులు తొలగించి, స్పష్టమైన చిత్రాలను అందించేందుకు ఏఐ అల్గారిథమ్‌లను వాడుతున్నాయి. కేవలం జరిగిన విషయాన్ని చెప్పడమే కాకుండా, భవిష్యత్తులో ఏం జరగబోతోందో అంచనా వేసే 'ప్రిడిక్టివ్ మోడల్స్'ను తాము అభివృద్ధి చేస్తున్నట్లు సంస్థ సీటీఓ రూపేష్ కుమార్ తెలిపారు. రూ.150 కోట్ల పెట్టుబడితో 'జీఐఎస్ అండ్ ఏఐ కాంపిటెన్సీ సెంటర్'ను ఏర్పాటు చేసినట్లు ఎస్రీ ఇండియా ఎండీ అగేంద్ర కుమార్ తెలిపారు. ఇక్కడ డేటా సైంటిస్టులు, ఏఐ నిపుణులు కలిసి సంక్లిష్టమైన సమాచారాన్ని విశ్లేషిస్తారని పేర్కొన్నారు.

'అంతరిక్షాన్ని సురక్షితంగా, సుస్థిరంగా మార్చాలంటే సమస్యను కేవలం పర్యవేక్షిస్తే సరిపోదు. దాన్ని మూలాల నుంచే పరిష్కరించాల్సిన సమయం ఆసన్నమైంది. అంతరిక్షంలో ఒక వస్తువును గుర్తించి, దాని వద్దకు అత్యంత సమర్థమైన మార్గంలో చేరుకోవడానికి మేం ఏఐని విస్తృతంగా వినియోగిస్తున్నాం' అని అంటున్నారు ఇస్రో మాజీ శాస్త్రవేత్త, కాస్మోసర్వ్ స్పేస్ వ్యవస్థాపకుడు, సీఈఓ చిరంజీవి ఫణీంద్ర. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఈ సంస్థ అంతరిక్ష వ్యర్థాలను నేరుగా తొలగించే పరిష్కారాలను రూపొందిస్తోంది. కంప్యూటర్ సిమ్యులేషన్ల ద్వారా రూపొందించిన సింథటిక్ చిత్రాలు, ల్యాబ్‌లలో సేకరించిన వాస్తవ డేటాతో ఏఐ మోడళ్లకు శిక్షణ ఇస్తున్నట్లు చిరంజీవి వెల్లడించారు. అంతరిక్షంలో వెలుతురు ఎప్పుడు ఎలా ఉంటుందో ఊహించలేం.. ఇలాంటి పరిస్థితుల్లోనూ వ్యర్థాల స్థానాన్ని, వాటి దశను కచ్చితత్వంతో గుర్తించడంలో మా ఏఐ సాంకేతికత పనిచేస్తుందని వివరించారు.

# ట్రైన్స్‌లో 60% వాటా కొనుగోలు: ఇక్సిగో



దిల్లీ: స్పెయిన్‌లోని రెండో అతి పెద్ద రైలు బుకింగ్ ప్లాట్‌ఫామ్ ట్రైన్స్‌లో 60 శాతం వాటాను 11.70 మిలియన్ యూరోలకు (రూ.125 కోట్లకు పైగా) కొనుగోలు చేయడానికి బోర్డు బైండింగ్ ఒప్పందాల అమలుకు ఆమోదం తెలిపినట్లు ట్రావెల్ అగ్రిగేటర్ ఇక్సిగో వెల్లడించింది. ట్రైన్స్ కొనుగోలుతో, రైలు ప్రయాణానికి ప్రపంచ ప్రమాణంగా పరిగణించే ఐరోపాలోకి ఇక్సిగో వ్యూహాత్మక ప్రవేశానికి మార్గం సుగమం అవుతుంది. ఈ కొనుగోలుతో ఐరోపాలో కొత్త వృద్ధి అవకాశాలను అన్‌లాక్ చేయడం, మెరుగైన వినియోగదారు అనుభవం అందించడం కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. స్క్వాడ్ యాజ్ సర్వీస్ ఎస్.ఎల్., స్పెయిన్ (స్క్వాస్)లో 45.02 శాతం వాటాను 0.45 మిలియన్ యూరోల (సుమారు రూ.4.83 కోట్ల)తో కొనుగోలు చేసేందుకు కూడా ఇక్సిగో బోర్డు ఆమోదం తెలిపింది.

# ఐఓబీ నుంచి స్టార్టప్ బ్యాంకింగ్ శాఖలు




ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ (ఐఓబీ) తన 90వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని 'స్టార్టప్ బ్యాంకింగ్' నెట్‌వర్క్‌ను విస్తరించింది. చెన్నైలో తమ తొలి స్టార్టప్ బ్యాంకింగ్ శాఖ విజయవంతం కావడంతో దిల్లీ, ముంబయి, బెంగళూరులోనూ ప్రత్యేక స్టార్టప్ బ్యాంకింగ్ శాఖలను ప్రారంభించినట్లు ఐఓబీ మేనేజింగ్ డైరెక్టరు, సీఈఓ అజయ్ కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను దరిచేర్చే ఉద్దేశంతో 'ఐఓబీ గ్రామ్ స్వీకార్' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా తమిళనాడులోని 14 జిల్లాల వ్యాప్తంగా, కేరళలోని తిరువనంతపురంలో కలిపి మొత్తం 90 గ్రామాల్లో రుణ మంజూరును పెంచడం, బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం, తాము అందిస్తున్న ఆర్థిక ఉత్పత్తులు, సేవల ప్రచారంపై దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతిలో తమ వంతు సహకారం అందించేందుకు వినూత్నతకు, సేవల విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని ఐఓబీ కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

# జియో, ఆంత్రోపిక్ వంటి 15 సంస్థలతో కూటమి ఏర్పాటు




జియో ప్లాట్‌ఫామ్స్, ఆంత్రోపిక్, ఎరిక్‌సన్‌తో పాటు సెమీ కండక్టర్లకు క్లౌడ్ మౌలిక సదుపాయాలు, అనుసంధానత అందించే రంగంలో సారూప్యత కలిగిన అంతర్జాతీయ సంస్థలు విశ్వసనీయ సాంకేతిక కూటమి (టీటీఏ)ని ఏర్పాటు చేయడానికి చేతులు కలిపాయి. మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో ఆఫ్రికా, ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికాల నుంచి 15 కంపెనీలు సరిహద్దులను దాటి పని చేయడానికి కలిసి రావడంతో ఈ కూటమి ప్రారంభమైంది. అనుసంధానత, క్లౌడ్ మౌలిక సదుపాయాలు, సెమీ కండక్టర్ల నుంచి సాఫ్ట్‌వేర్, ఏఐ వరకు విశ్వసనీయ సాంకేతిక పరిజ్ఞానం కోసం ఉమ్మడి సూత్రాల ఆధారంగా ఇది జరిగింది. సరఫరాదారు జాతీయతతో సంబంధం లేకుండా, ఈ కూటమిలోని కంపెనీలు పారదర్శకత, భద్రత, డేటా రక్షణ వంటి వాటికి కట్టుబడి ఉంటాయని నిర్ధారించడానికి ఈ సూత్రాలు రూపొందించారు. ఇవి నమ్మకాన్ని పెంచడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు సాంకేతికత ప్రయోజనాలను అందిస్తాయి. అపూర్వమైన సాంకేతిక మార్పు, పెరుగుతున్న సంక్లిష్ట వాతావరణానికి అనుగుణంగా దేశాలు, వినియోగదార్లు, టెక్నాలజీ ప్రొవైడర్లు వారు అందించే సేవల్లో విశ్వసనీయత, స్థితిస్థాపకతను కోరుకుంటున్నారు. ఇదే సమయంలో డిజిటల్ సాంకేతికతలు, వ్యక్తులు, సమాజాలపై వాటి ప్రతికూల ప్రభావం గురించి సందేహాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఈ సమస్యలను పరిష్కరించడానికి ఆయా కంపెనీలు కలిసి ముందుకు రావడం చాలా ముఖ్యం. టీటీఏ సభ్యులు ప్రభుత్వాలు, వినియోగదార్లతో కలిసి పని చేసి నమ్మకమైన వర్ధమాన సాంకేతికతల ప్రయోజనాలను ప్రజలకు అందించడమే కాకుండా ఉద్యోగాల సృష్టి, ఆర్థిక వృద్ధికి తోడ్పడాల్సి ఉంది. ఇవీ కంపెనీలు: ఆంత్రోపిక్, ఏడబ్ల్యూఎస్, కసావా టెక్నాలజీస్, కోహియర్, ఎరిక్‌సన్, గూగుల్ క్లౌడ్, హన్వా, జియో ప్లాట్‌ఫామ్స్, మైక్రోసాఫ్ట్, నోకియా, ఎన్‌స్కేల్, ఎన్‌టీటీ, రాపిడస్, సాబ్, ఎస్ఏపీ వంటి కంపెనీలు ప్రస్తుతానికి ట్రస్టెడ్ టెక్ అలయన్స్(టీటీఏ)లో సంతకాలు చేసిన వాటిలో ఉన్నాయి.

## క్రీడలు



### భారత మహిళా జట్టు శుభారంభం..




ఆస్ట్రేలియా పర్యటనను భారత మహిళా జట్టు విజయంతో ప్రారంభించింది. సిడ్నీ వేదికగా జరిగిన తొలి టీ20లో 21 పరుగుల తేడాతో విజయం (డక్‌వర్త్‌లూయిస్ పద్ధతి) సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 18 ఓవర్లలో 133 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత్ 5.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది. ఈ క్రమంలో వర్షం రావడంతో మ్యాచ్ ఆగింది. వరుణుడు ఎంతకీ శాంతించకపోవడంతో ఫలితాన్ని డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో అంపైర్లు ప్రకటించారు. వర్షం వచ్చే సమయానికి భారత్ అదనంగా 21 పరుగులు చేసి ఉండటంతో విజేతగా నిలిచింది.

# పాక్‌కు ఇషాన్ కిషన్ మరోసారి పీడకలగా మారతాడా..?



టీ20 ప్రపంచకప్ (ICC Mens T20 World Cup)లో అన్ని మ్యాచ్‌లు ఒకెత్తయితే.. చిరకాల ప్రత్యర్థుల మధ్య పోరు (India vs Pakistan) మరో ఎత్తు. ఈ హైఓల్టేజ్ మ్యాచ్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కొలంబోలో జరిగే ఈ పోరులో భారత్ తరపున ఎవరు కీలకం కానున్నారనే దానిపై చర్చ జరుగుతోంది. గతంలో పాక్‌పై విరుచుకుపడిన టీమ్ఇండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ (Ishan Kishan) మరోసారి వారికి చుక్కలు చూపిస్తాడా..? టాప్ ఆర్డర్‌లో ఇషాన్ ఇన్నింగ్స్ కీలకం కానుంది. స్పిన్‌ను ఎదుర్కోవడంలో మెరుగైన నైపుణ్యాలు ప్రదర్శించే అతడు.. పాక్‌పై దూకుడుగా ఆడే అవకాశం ఉంది. మరోవైపు ఇటీవల ప్రదర్శన.. ఈ మ్యాచ్‌లో అతడిని ఎక్స్–ఫ్యాక్టర్‌గా(X-factor)గా నిలుపుతోంది. ఇక పాక్‌పై ఇషాన్‌కు మంచి రికార్డు ఉండటం కూడా కలిసొచ్చే విషయం. అప్పుడు పాక్ బౌలర్లపై విరుచుకుపడి.. 2023 ఆసియా కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో పల్లెకెలె వేదికగా జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో ఇషాన్ అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే.. ఎప్పటిలాగే ఈ మ్యాచ్ భారత్ వైపు ఏకపక్షంగా సాగలేదు. పాక్ బౌలర్లు విజృంభించడంతో ఓ దశలో టీమ్ఇండియా 15 ఓవర్లలో 66 పరుగులకు నాలుగు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమయంలో 5వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ ధాటిగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ.. 81 బంతుల్లో 82 పరుగులు చేశాడు. హార్దిక్‌తో కలిసి 138 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించాడు. దీంతో స్వల్ప స్కోరుకే పరిమితమవుతుందనుకున్న టీమ్ఇండియా గౌరవప్రదమైన 266 పరుగులు చేయగలిగింది. ఆ తర్వాత వర్షం కారణంగా ఈ మ్యాచ్ రద్దు అయినప్పటికీ.. ఇషాన్ వీరోచిత ప్రదర్శన మాత్రం.. పాక్‌కు పీడకలగానే మిగిలిపోయింది. మరోసారి అలాంటి ప్రదర్శనతో ఆ జట్టుపై ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

అదే దూకుడు ప్రదర్శిస్తే.. ఇక ఇషాన్ కిషన్ ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో 231 స్ట్రైక్ రేట్‌తో 215 పరుగులు చేశాడు. ఇందులో 42 బంతుల్లో బాదిన శతకం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇక ప్రస్తుత టీ20 ప్రపంచకప్‌లో నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో 24 బంతుల్లో 61 పరుగులు రాబట్టాడు. పాక్‌పై అదే దూకుడును ప్రదర్శిస్తే.. టీమ్ఇండియాకు తిరుగుండదు.

# యూఎస్‌ఏకు రెండో విజయం




చెన్నై: టీ20 ప్రపంచ కప్ నుంచి నమీబియా నిష్క్రమించింది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఓటమితో సూపర్ – 8 రేసు నుంచి బయటకు వెళ్లిపోయింది. యూఎస్ఏతో జరిగిన మ్యాచ్‌లో 31 పరుగుల తేడాతో నమీబియా పరాజయం పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన యూఎస్ఏ 199/4 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో నమీబియా 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 168 పరుగులే చేయగలిగింది. లౌరెన్ (58) హాఫ్ సెంచరీ.. జాన్ నికోల్ (28), జేజే స్మిత్ (31★) రాణించినా జట్టును గెలిపించలేకపోయారు. యూఎస్ఏ బౌలర్లలో షాడ్లీ 2.. అలీ ఖాన్, శుభమ్ రంజనె, సౌరభ్ నేత్రావల్కర్ తలో వికెట్ తీశారు. టాస్ నెగ్గిన అమెరికా బ్యాటింగ్ ఎంచుకుంది. కెప్టెన్ మోనాంక్ పటేల్ (52), సంజయ్ కృష్ణమూర్తి (68★) హాఫ్ సెంచరీలు చేయడంతో.. అమెరికా 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. మిలింద్ కుమార్ (28), షయన్ జహంగీర్ (22), సాయితేజ ముక్కామల్ల (17) ఫర్వాలేదనిపించారు. నమీబియా బౌలర్లలో విలెమ్ 2, ఎరాస్మస్ 2 వికెట్లు పడగొట్టారు.

# భారత్ పాక్ పోరుకు వరుణుడి అడ్డంకి లేనట్లే..!



మరికాసేపట్లో టీ20 ప్రపంచ కప్‌లో భారత్ – పాకిస్థాన్ మ్యాచ్ ప్రారంభం కానుంది. వర్షం వల్ల మ్యాచ్‌కు ఏమైనా అంతరాయం ఏర్పడుతుందా? అని అభిమానులు ఆందోళన చెందుతున్న వేళ.. వాతావరణ శాఖ నివేదిక గుడ్‌న్యూస్ చెబుతోంది. మ్యాచ్ ప్రారంభమయ్యేసరికి ఎలాంటి వర్షం ఉండదని.. పూర్తిగా జరిగే అవకాశాలే ఎక్కువని పేర్కొంది. దీంతో అభిమానులు కాస్త కుదుటపడ్డారు. సాయంత్రం 6.30 గంటలకు భారత్ – పాక్ మ్యాచ్‌కు టాస్ వేస్తారు. రాత్రి 7 గంటలకు ఆట ప్రారంభమవుతుంది. దీంతో ఇరు జట్ల ప్లేయర్లు ఇప్పటికే మైదానానికి చేరుకున్నారు. ప్రేక్షకులు కూడా మ్యాచ్ కోసం పెద్ద ఎత్తున స్టేడియానికి వచ్చేశారు. గత ఆసియా కప్‌లో మాదిరిగానే ఈసారి కూడా భారత్, పాక్ ఆటగాళ్లు కరచాలనం చేసుకొనేది లేదు. టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ '24 గంటలు వెయిట్ చేయండి' అని నిన్న ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పిన సంగతి తెలిసిందే. అయితే, పాక్ ఆటగాళ్లతో షేక్ హ్యాండ్ విషయంలో మార్పు ఉండకపోవచ్చని క్రికెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# షేక్‌హ్యాండ్ ఇచ్చుకోని భారత్–పాక్ కెప్టెన్లు

టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా భారత్– పాకిస్థాన్ మ్యాచ్ (India vs Pakistan)లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. టాస్ అనంతరం ఇరు జట్ల కెప్టెన్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకోకుండానే వెళ్లిపోయారు. పాక్ టాస్ గెలిచి.. భారత్‌ను ఫస్ట్ బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. టీ20 ప్రపంచకప్‌లో ఇరుజట్లు ఇప్పటివరకు ఎనిమిది సార్లు పరస్పరం తలపడగా.. భారత్ ఏడుసార్లు, పాక్ ఒకసారి గెలిచాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ సంబంధాలు మరింత క్షీణించిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత క్రికెట్ జట్టు ఆయా సందర్భాల్లో నిరసన వ్యక్తం చేస్తూనే ఉంది. గతేడాది దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్‌లో టాస్ సందర్భంగా (Asia Cup) పాక్ జట్టుకు షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. ఆ మ్యాచ్‌లో టీమ్ఇండియా విజయం సాధించింది. ఆట ముగిసిన తర్వాత కూడా ఇరు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేసుకోలేదు. అదే టోర్నమెంట్‌లో సూపర్ ఫోర్ దశలోనూ ఇరు జట్లు ఇదే విధానాన్ని కొనసాగించాయి. అంతకుముందు 2025 ఐసీసీ మహిళా వన్డే ప్రపంచ కప్ మ్యాచ్, ఐసీసీ పురుషుల అండర్–19 వరల్డ్ కప్‌లోనూ ఇరు దేశాల ఆటగాళ్లు కరచాలనానికి దూరంగా ఉన్నారు. అయితే, అంధుల మహిళల టీ20 వరల్డ్ కప్‌లో మాత్రం ఆట ముగిసిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకున్నారు. అంతేకాదు.. స్టేడియానికి ఒకే బస్సులో వెళ్లిరావడం గమనార్హం.



# వుదయం సినిమా

## బుచ్చిబాబు సానాకు పుట్టినరోజు శుభాకాంక్షలు
## పవర్ స్టార్ రామ్ చరణ్

పెద్ది దర్శకుడు బుచ్చిబాబు సానాకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ 'పెద్ది' దర్శకుడు బుచ్చిబాబు సానా పుట్టినరోజు సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సినీ పరిశ్రమ నుంచి అనేక మంది శుభాకాంక్షలు వెల్లువెత్తినప్పటికీ, రామ్ చరణ్ షేర్ చేసిన ప్రత్యేక



సందేశం అభిమానులని అలరించింది. ప్రస్తుతం ఈ ఇద్దరూ కలిసి రూపొందిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది' షూటింగ్ మధ్యలో తీసిన ఒక క్యాండిడ్ మోమెంట్‌ను పంచుకుంటూ, దర్శకుడి అంకితభావాన్ని చరణ్ ప్రశంసించారు. "నా కెప్టెన్ బుచ్చిబాబు సానా గారికి హ్యాపీ బర్త్‌డే! సెట్స్‌పై ప్రతి రోజు మీరు చూపించే ప్యాషన్, డీటైలింగ్, రూటెడ్ స్టోరీటెల్లింగ్ ఎంతో ఇన్‌స్పైరింగ్‌గా ఉంటుంది. మనం కలిసి ఇంకా ఎన్నో మ్యాజికల్ కథలు సృష్టిద్దాం. ఈ సంవత్సరం మీ కష్టానికి తగిన గుర్తింపు రావాలని కోరుకుంటున్నాను" అంటూ చరణ్ తన శుభాకాంక్షలు వ్యక్తం చేశారు. ఈ సందేశం ఇద్దరి మధ్య ఏర్పడిన బలమైన క్రియేటివ్ బాండింగ్‌ను ప్రజెంట్ చేస్తోంది.మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అందించిన హృదయపూర్వక బర్త్‌డే విషెస్‌కు దర్శకుడు బుచ్చిబాబు సాన భావోద్వేగంతో స్పందించారు.'మీ ఆప్యాయమైన శుభాకాంక్షలకు హృదయపూర్వక ధన్యవాదాలు సర్. ఈ ప్రయాణంలో ప్రతిరోజూ మీ నుంచి కొత్తగా ఏదో ఒకటి నేర్చుకుంటున్నాను సర్. ఇది నాకు అమూల్యమైన అనుభవం. ఎడిట్ రూమ్‌లో ప్రతిసారి సినిమా చూస్తున్నప్పుడు మీ నటన మళ్లీ మళ్లీ నన్ను మంత్ర ముగ్ధుణ్ని చేస్తోంది సర్. 'పెద్ది' పాత్ర చాలా సంవత్సరాల పాటు ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోతుంది. నిజంగా మనసులని తాకే పాత్రగా మారబోతోంది. నాపై నమ్మకం ఉంచి ఈ ప్రాజెక్ట్ బాధ్యత ఇచ్చినందుకు ఎప్పటికీ మీకు కృతజ్ఞుడిగా ఉంటాను సర్. థ్యాంక్యూ సో మచ్ మై డియరెస్ట్ చరణ్ సర్...లవ్ యూ ''ఉప్పెన'తో బ్లాక్‌బస్టర్ డెబ్యూ అందుకున్న బుచ్చిబాబు సానా, భావోద్వేగంతో కూడిన గ్రామీణ కథనాల ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అదే సిగ్నేచర్ స్టైల్‌ను కొనసాగిస్తూ, 'పెద్ది' ను భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ ఇంటెన్స్, రగ్గడ్ లుక్‌లో పాన్ ఇండియా ఆడియన్స్ ని అలరించబోతున్నారు.వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదలైన గ్లింప్స్, 'చికిరి చికిరి' ఫస్ట్ సాంగ్‌కు సెన్సేషనల్ రెస్పాన్స్ రావడంతో ప్రాజెక్ట్‌పై హైప్ మరింత పెరిగింది.శర వేగంగా ముందుకు సాగుతున్న ఈ యాక్షన్ డ్రామా ఈ సమ్మర్‌లో గొప్ప ఎమోషన్స్ తో కూడిన మాస్ ఎంటర్‌టైనర్‌గా ఏప్రిల్ 30న థియేటర్లలోకి రానుంది.

## 'నాగబంధం'
## స్పెల్‌బైండింగ్ ఎపిక్ టీజర్

విరాట్ కర్ణ హీరోగా దర్శకుడు అభిషేక్ నామా రూపొందిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మైథో–యాక్షన్ స్పెక్టకిల్ 'నాగబంధం' టీజర్ పవిత్ర మహా శివరాత్రి సందర్భంగా విడుదలైంది. ఈ చిత్రాన్ని నిర్మాతలు కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. వరల్డ్ క్లాస్ విజువల్స్, రిచ్ ప్రొడక్షన్ విల్యూస్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రతి ఫ్రేమ్‌లోనూ వారి గ్రాండ్ విజన్‌ను ప్రజెంట్ చేస్తోంది. ఆధ్యాత్మికతను అద్భుతమైన విజువల్ అంబిషన్‌తో కలిపి ఒక గొప్ప సినీ అనుభూతిని అందించేలా టీజర్ మెస్మరైజ్ చేస్తోంది.సూపర్ స్టార్ మహేష్ బాబు టీజర్‌ను లాంచ్ చేయడంతో దేశవ్యాప్తంగా అంచనాలు మరింత పెరిగాయి. ఆయన తన ఎక్స్ అకౌంట్ లో " #WorldOfNagabandham అద్భుతంగా వుంది. త్వరలో ఎక్స్ పీరియన్స్ చేయాలని ఎదురు చూస్తున్నాను.. " అని ట్వీట్ చేశారు.https://youtu.be/HL7o-miHgDUహిమాలయాల మిస్టిక్ నేపథ్యంతో ప్రారంభమయ్యే ఈ టీజర్, కాలానికంటే పురాతనమైన ఒక రహస్య ప్రపంచానికి ప్రేక్షకులను తీసుకెళ్తుంది. ఒక వ్యక్తి లోభం ఆ దైవిక సత్యాన్ని వెలుగులోకి తేవడానికి ప్రయత్నించగా, విధి తన యోధుడిని ఎంచుకునే కథగా ఇది అద్భుతంగా ముందుకు సాగుతుంది.అహ్మద్ షా అబ్దాలి నేతృత్వంలో జరిగిన ఆఫ్ఘాన్ దాడి నుండి కొంత ప్రేరణ పొందిన ఈ కథలో మైథాలజీ, చరిత్ర, ఆధ్యాత్మిక యుద్ధం మేళవింపుగా కనిపిస్తుంది. సంస్కృతి పరిరక్షణ, దైవిక రక్షణ మధ్య సంఘర్షణ ఈ చిత్రానికి ప్రధాన బలం.పవిత్ర 'నాగబంధం దేవాలయం' ఈ ఎపిక్ కథలో కీలక పాత్ర పోషిస్తుంది. హిమాలయాల రహస్య మార్గాల్లో దాగి ఉన్న ఈ దేవాలయం ఒక విశ్వశక్తిని కాపాడుతుందని నమ్మకం. అది చెడ్డవారి చేతుల్లో పడితే అణచలేని విధ్వంసం సంభవించే ప్రమాదం ఉందని కథ సూచిస్తుంది."బ్రహ్మ సృష్టి నుంచి పుట్టింది...విష్ణు ధర్మం కాపాడుతోంది... మహాదేవుడి ఆగ్రహం శక్తినిస్తుంది..." అనే లైన్ ఈ చిత్ర సోల్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. దేవత్వం, విధి, విధ్వంసం కలిసే మహాకావ్యంగా 'నాగబంధం' నిలుస్తుందనే సంకేతాలు టీజర్ ఇస్తోంది.దర్శకుడు అభిషేక్ నామా గ్రాండ్ విజన్‌తో మైథాలజీ, యాక్షన్, ఆధ్యాత్మికతను అద్భుతంగా మేళవించారు. టీజర్ లో డైలాగ్ లేకపోయినా విజువల్స్‌తోనే ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్ ఎస్ హిమాలయాల అందాలను అద్భుతంగా చూపించగా, హైఎండ్ వీఎఫ్ఎక్స్ చిత్రాన్ని మరింత గ్రాండ్‌గా నిలబెట్టాయి.అశోక్ కుమార్ రూపొందించిన ప్రొడక్షన్ డిజైన్, జునైద్ కుమార్ అందించిన గూస్‌బంప్స్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, ఆర్సీ ప్రణవ్ చేసిన ఎడిటింగ్ అన్ని కలిసి ప్రేక్షకులను నాగబంధం ప్రపంచంలో లీనమయ్యేలా చేశాయి. నిర్మాతలు ఎలాంటి రాజీ పడకుండా భారీ సెట్లు, టెక్నికల్ ఎక్సలెన్స్‌తో చిత్రాన్ని అద్భుతంగా రూపొందించారు.విరాట్ కర్ణ ఈ చిత్రంలో పవర్‌ఫుల్ అవతార్లో కనిపిస్తూ టీజర్‌లో హైలైట్‌గా నిలిచారు. ముఖ్యంగా లార్డ్ శివ రూపంలో ఆయన ప్రెజెన్స్ ఆకట్టుకుంటుంది. మొసలితో చేసే ఫైట్ సీన్ కూడా ప్రత్యేక



ఆకర్షణగా నిలిచింది. లార్డ్ శివ పాత్రను పోషించడం సులభం కాదు, కానీ విరాట్ కర్ణ తన నటనతో పాత్రకు పూర్తి న్యాయం చేశారని టీజర్ సూచిస్తోంది. నభా నటేష్, ఐశ్వర్య మీనన్, మహేష్ మంజ్రేకర్, జగపతి బాబు, రిషబ్ సాహ్నీ, గరుడ రామ్, జయప్రకాశ్, మురళీ శర్మ, అనసూయ భారద్వాజ్, బీఎస్ అవినాష్ కీలక పాత్రల్లో కనిపించారు.టీజర్ విడుదలతోనే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనతో 'నాగబంధం' పాన్ ఇండియా స్థాయిలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ప్రసాద్ PCX హైదరాబాద్‌లో జరిగిన టీజర్ స్పెషల్ స్క్రీనింగ్ మీడియా ప్రతినిధులు స్టాండింగ్ ఓవేషన్ ఇస్తూ అభినందించారు.

## 'సీతా పయనం'ని ఎంతో నిజాయితీతో తీశాం..
## యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా తన స్వీయ నిర్మాణం, దర్శకత్వంలో తీసిన చిత్రం 'సీతా పయనం'. ఈ మూవీతో అర్జున్ కూతురు ఐశ్వర్య అర్జున్, ఉపేంద్ర అన్న కొడుకు నిరంజన్‌ని తెరకు పరిచయం చేశారు. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ మీద తెరకెక్కించిన ఈ సినిమాని ఫిబ్రవరి 14న రిలీజ్ చేశారు. ఈ సినిమాకి ఆడియెన్స్, మీడియా నుంచి అద్భుతమైన ప్రశంసలు దక్కాయి. ఈ క్రమంలో ఆదివారం నాడు చిత్ర యూనిట్ థాంక్యూ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..యాక్షన్ కింగ్ అర్జున్ మాట్లాడుతూ .. ''సీతా పయనం' కథ గ్రాటిట్యూడ్, థ్యాంకింగ్‌కి సంబంధించింది. మా సినిమాకి ప్రేమను, ప్రశంసల్ని కురిపించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మాకు ఈ ప్రయాణంలో తోడుగా నిలిచిన మీడియాకి థాంక్స్. పదమూడేళ్ల క్రితం నేను చూసిన యాక్సిడెంట్‌తో ఈ మూవీ లైన్ తట్టింది. ఒక పది సెకన్లు వెనకా ముందు అయినా కూడా ఆ యాక్సిడెంట్ జరిగేది కాదు. అలా అక్కడి నుంచి ఈ ఐడియా పుట్టింది. చూసిన ప్రతీ ఒక్కరూ తమ జీవితాన్ని చూసినట్టుగా ఉందని అంటున్నారు. చెడులోనూ మంచి ఉంటుందని ఇందులోని పాత్రలు రియలైజ్ అవుతుంటాయి. ప్రతీ ఒక్కరి జీవితం ఒక జర్నీలాంటిదే. నాకు నటన అంటే ఏంటో తెలియకుండానే సినిమాల్లోకి వచ్చాను. ఆ తరువాత యాక్టింగ్ నేర్చుకున్నాను. ఆ తరువాత దర్శకత్వం చేయాల్సి వచ్చింది. 'జెంటిల్‌మెన్'తో స్టేట్ బెస్ట్ యాక్టర్ అవార్డు వచ్చింది. ఆ తరువాత మళ్లీ బాధ్యత పెరిగినట్టు అయింది.



'సీతా పయనం' అవుట్ పుట్, రిజల్ట్ పట్ల సంతోషంగా ఉన్నాను. నా కూతురు అద్భుతంగా నటించింది అని ప్రశంసిస్తున్నారు. నేను అక్కడే పాస్ అయ్యాను. నేను గొప్ప సినిమా తీశాను అని కూడా చెప్పడం లేదు. కానీ మేం ఏం అనుకున్నామో అది జనాలకు కనెక్ట్ అయింది. నిరంజన్ ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. ప్రకాష్ రాజ్ గారు, సత్య రాజ్ గారు, కోవై సరళ గారు అద్భుతమైన యాక్టర్స్. బిత్తిరి సత్తి, సిరి, చరణ్ చక్కగా నటించారు. కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్టర్, డైలాగ్ రైటర్ ఈ సినిమాకి ప్రధాన బలం. నేను, మూర్తి కలిసే ఈ సినిమాని కంప్లీట్ చేశాం. ధృవ్ సర్జా ఇందులో ఓ పవర్ ఫుల్ కేమియో పాత్రని చేశారు. మేం ఎంతో నిజాయితీతో ఈ మూవీని తీశాం. ఆడియెన్స్ అందరికీ మా చిత్రం నచ్చుతుంది. చూడని వాళ్లు వెంటనే చూడండి. అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు' అని అన్నారు.ఐశ్వర్య అర్జున్ మాట్లాడుతూ .. ''సీతా పయనం' మా అందరికీ చాలా ప్రత్యేకం. ఆడియెన్స్ ఇస్తున్న ప్రేమను చూస్తే ఇది మాకు మరింత స్పెషల్‌గా మారింది. ఆడియెన్స్, మీడియా ఇస్తున్న ప్రేమకు థాంక్స్. మా సినిమాని చూడని వారంతా కూడా ఫ్యామిలీతో కలిసి వెళ్లి చూడండి. కచ్చితంగా అందరికీ నచ్చుతుంది. అనూప్ గారి మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. నాపై నమ్మకంతో నాకు అవకాశం ఇచ్చిన నా నాన్న, నా దర్శకుడు, నా నిర్మాతకు థాంక్స్. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన అందరికీ థాంక్స్' అని అన్నారు.నిరంజన్ మాట్లాడుతూ .. 'నాలాంటి కొత్త వారిని సపోర్ట్ చేస్తున్న తెలుగు ప్రేక్షకులకు థాంక్స్. మేం ఈ మూవీని ఎంతో కష్టపడి చేశాం. ఇది ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ చిత్రం. నాకు ఇంత మంచి పాత్రని, సినిమాను ఇచ్చిన అర్జున్ గారికి థాంక్స్. ఎన్నో విలువలతో తీసిన ఈ సినిమా అందరికీ కనెక్ట్ అవుతుంది. ఐశ్వర్యతో పని చేయడం సంతోషంగా ఉంది. మాకు అన్ని చోట్లా మంచి ఓపెనింగ్స్ వస్తున్నాయి. ఇలానే మా సినిమాని ఆదరిస్తూ ఉండాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ .. 'ఇలాంటి స్టోరీతో సినిమా చేయాలంటే చాలా గట్స్ ఉండాలి. జనాలకు ఓ మంచి సినిమా ఇవ్వాలనే ఆలోచనతో అర్జున్ గారు ఈ మూవీని తీశారు. ప్రతీ ఒక్కరి జీవితంలో గ్రాటిట్యూడ్ అనేది ఉండాలి. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో తీసిన ఇలాంటి చిత్రాలే ప్రస్తుతం అవసరం. నా పాటలు, బీజీఎం గురించి అందరూ మాట్లాడుతున్నారు. ఐశ్వర్య, నిరంజన్ ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. ఇది తప్పకుండా అందరూ చూడాల్సిన చిత్రం' అని అన్నారు.సాయి మాధవ్ బుర్రా మాట్లాడుతూ .. 'మంచి చిత్రంలో మాటలు రాసే అవకాశాన్ని నాకు అర్జున్ గారు ఇచ్చారు. ఇందులోని ప్రతీ పాత్ర మనకు కనెక్ట్ అవుతుంది. ప్రతీ సన్నివేశంలో డెప్త్ ఉంటుంది. ప్రతీ సన్నివేశంలో అద్భుతమైన డైలాగ్ రాసే అవకాశం నాకు వచ్చింది. ఓ అద్భుతమైన సినిమాని చూశామనే ఫీలింగ్‌తో థియేటర్ నుంచి ఆడియెన్స్ బయటకు వస్తున్నారు. ఇలాంటి చిత్రాలే ఇప్పుడు రావాలని అంతా కోరుకుంటున్నారు' అని అన్నారు.అసోసియేట్ డైరెక్టర్ మూర్తి మాట్లాడుతూ .. ''సీతా పయనం' అద్భుతంగా ఉంది. అర్జున్ గారు ఈ మూవీతో తనలోని కొత్త యాంగిల్‌ను చూపించారు. ఈ సినిమా ప్రయాణంలో ఆయన తపనను నేను దగ్గరుండి చూశాను. ఒక్కో డైలాగ్ ఒక్కో ఆణిముత్యంలా ఉంటుంది. అనూప్ గారి పాటలు, అందులోని లిరిక్స్ ఎన్నో విలువల్ని చాటుతాయి. మా సినిమాని ఆదరిస్తున్న ఆడియెన్స్ అందరికీ థాంక్స్' అని అన్నారు.

## 'శివ్ కైలాషోం కే వాసి' పాటను పాడి ఆశ్చర్యపరిచిన రాశీ ఖన్నా

మహా శివరాత్రి పర్వదినాన దేశవ్యాప్తంగా శివ కీర్తనలు ప్రతిధ్వనిస్తున్నాయి. ఇక మహా దేవుడిపై తాజాగా రాశీ ఖన్నా పాడిన పాట ఇప్పుడు అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది. శివుడిపై తనకున్న భక్తిని చాటుకునేలా రాశీ ఖన్నా ఈ పాటను ఆలపించారు. భారత దేశ వ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించుకున్న రాశీ ఖన్నా ప్రస్తుతం శివ భక్తితో ఆడియెన్స్‌కి మరింత దగ్గరయ్యారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ఆకట్టుకున్న రాశీ ఖన్నా ప్రస్తుతం శివుడిపై తన భక్తిని చాటుకునేలా పాటను పాడి న్నారు. ''శివ్ మహా దేవుడి మీద పాట పాడటం అందరినీ ఎంతో ఆక అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు.తాను పాడిన పాటకు వస్తున్న ప్రశంసలపై రాశీ ఖన్నా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తు కైలాషోం కే వాసి' అనేది అహంకారాన్ని నాశనం చేయడం, అంతరంగాన్ని మేల్కొల్పడం, అతీంద్రియత శక్తి అయిన అయిన భక్తిని చాటే ప్రార్థనగా నిలుస్తుంది. 'మహా శివరాత్రి' అత్యంత పవిత్రమైన పర్వదినం కావడం, ఇలాంటి ఓ విశిష్టమైన రోజున ఎంతో ఆనందంగా ఉంది' అని రాశీ తెలిపారు.ఈ పాటలో రాశీ కనిపించిన తీరు, ఆమె వినయం, పలికించిన భావోద్వేగాలు ట్టుకుంటున్నాయి. ఆమె స్వరం సైతం ఎంతో వినసొంపుగా, వినడానికి మనసుకు ఎంతో హాయిగా అనిపించేలా ఉంది. ఆమె పాడుతున్న విధానంలో ఒక నిశ్శబ్ద ప్రకాశం, ప్రశాంతత ఉంది. ఇదొక భక్తిపూర్వకమైన నిజాయితీ ప్రదర్శనలా కాకుండా ప్రార్థనలా అనిపిస్తుంది.అక్షయ్ కుమార్‌తో ప్రస్తుతం రాశీ ఖన్నా ఓ ప్రాజెక్ట్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. షాహిద్ కపూర్, విజయ్ సేతుపతితో కలిసి 'ఫర్జీ 2', విక్రాంత్ మాస్సేతో కలిసి 'తలఖోన్ మే ఏక్', ఆర్. మాధవన్‌తో కలిసి 'థ్రిల్లర్ బ్రిడ్'తోజ్ అనే చిత్రాలు చేస్తున్నారు. ప్రస్తుతం "శివ్ కైలాషోన్ కే వాసి" ద్వారా రాశీ ఖన్నా అభిమానుల్లో మరింత పదిలమైన స్థానాన్ని సంపాదించుకున్నారు.





## కర్ణాటక కాశ్మీర్ కూర్గ్ లో
## గ్రీన్ పార్క్ రిసార్ట్ అండ్ స్పా ప్రారంభం

ప్రకృతి అందాల నడుమ కనుల పండువగా గ్రీన్ పార్క్ రిసార్ట్ మరియు స్పా ప్రారంభమైంది. డెన్మార్క్ ఆర్కిటెక్చర్ ని తలపించే అద్భుతమైన ఇంటీరియర్స్తో 37విల్లాలు 54 రూమ్స్తో దాదాపు 35 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ రిసార్టు ను ప్రముఖ టాలీవుడ్ నిర్మాత అట్లూరి పూర్ణ చంద్రరావు గారు నిర్మించారు. ఆయన 90 వ జన్మదినం సందర్భంగా ఈ స్పా రిసార్ట్ మొదలైంది. ఈ ప్రారంభోత్సవానికి చిన్న జీయర్ స్వామి గారు, రజనీకాంత్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీయర్ స్వామి మాట్లాడుతూ ~ పది రోజుల క్రితం నా దగ్గరకు వచ్చి విషయం చెప్పారు. 90 ఏళ్ల వయసులో అట్లూరి పూర్ణ చంద్రరావు గారి పట్టుదల చూసి ఆశ్చర్యపోయాను. ఈ రిసార్ట్స్ ని చూసిన తర్వాత ఏజ్ ఇస్ జస్ట్ నంబర్ అని చెప్పాలి అనిపించింది. ప్రకృతి అందాల నడుమ ఏర్పాటు చేసిన ఈ రిసార్ట్స్ సకల ప్రాణి సేవగా భావిస్తున్నాను అన్నారు. రజనీ కాంత్ గారు మాట్లాడుతూ నన్ను అంధ కానూన్ చిత్రంతో హిందీ సినిమాకు పరిచయం చేసిన వ్యక్తి అట్లూరి పూర్ణ చంద్రరావు గారే. అ తర్వాత కూడా నాతో కొన్ని సినిమాకి తీశారు. నికార్సైన మనిషి. చెప్పిందే చేస్తారు. అందుకే ఆయన పిలవగానే వచ్చి ఈ ఫంక్షన్లో పాల్గొన్నాను. ఆయన 90 ఏళ్ల వయసులో ఇలాంటి అద్భుతమైన రిసార్ట్ కట్టటం ఎంతో సంతోషంగా ఉంది. ఈ రోజు ఆయన పుట్టినరోజు మరియు మహా శివరాత్రి వంటి గొప్ప పర్వదినం కావటం దేశ విదేశాల నుంచి ఎంతో మంది ప్రముఖులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలియచేయటం చూస్తుంటే ఇంత కంటే గొప్ప విషయం ఏముంటుంది అని అనిపిస్తుంది అన్నారు. ఆయన 120 ఏళ్లు బతకాలి అని కోరుకుంటున్నాను అన్నారు రజనీ కాంత్. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు మాట్లాడుతూ– శివరాత్రి పర్వదినంగా పాటు పూర్ణ చంద్రరావు గారి పుట్టినరోజున ఈ రిసార్ట్ కి రావటం ఎంతో ఆనంద దాయకం. ఆయన బతికున్నంత కాలం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. మురళీ మోహన్ గారు మాట్లాడుతూ– 53 ఏళ్ల క్రితం ఇదే కూర్గ్లో నటునిగా పరిచయం చేసిన వ్యక్తి పూర్ణ చంద్రరావు గారు. రాజా రామ్ మోహన్ రాయ్ అనే నన్ను మురళీమోహన్ ని చేసింది కూడా ఆయనే. అప్పటి నుండి ఈ రోజు వరకు 52 ఏళ్లుగా నటిస్తున్నానే ఉన్నాను. అది ఆయన చేతి చలవే వల్ల ఇప్పటికీ నటిస్తూనే ఉన్నాను. మరో అతిధి నిర్మాత దిల్ రాజు గారు మాట్లాడుతూ– నిర్మాతగా పూర్ణ చంద్రరావు గారు ఎంతో స్ఫూర్తి. ఆయన 90 ఏళ్ల వయసులో కూడా ఇంత యాక్టివ్ గా ఉండటం చూసి ఆయన సమర్పణలో నేను ఒక సినిమా నిర్మిస్తాను అని తన జన్మదినం సందర్భంగా మాట ఇస్తున్నాను అన్నారు. ఈ వేడుకలో పూర్ణ చంద్రరావు గారి ఆహ్వానం మేరకు అటు అమెరికా ఇటు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నుండి పలువురు సినీ,రాజకీయ, వైద్య, వ్యాపార రంగ ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయటంతో పాటు రిసార్ట్స్ అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## 'ఇరుముడి'
## ప్రియా భవానీ శంకర్ లవ్లీ ఫస్ట్ లుక్ రిలీజ్

మాస్ మహారాజా రవితేజ తన ల్యాండ్‌మార్క్ 77వ ప్రాజెక్ట్ 'ఇరుముడి' కోసం సెన్సిబుల్ డైరెక్టర్ శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ చిత్రాన్ని ప్రముఖ పాన్–ఇండియన్ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ కొలాబరేషన్ ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ అయ్యింది. రవితేజ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ కు అద్భుతమైన స్పందన లభించింది. ఈరోజు, మహా శివరాత్రి శుభ సందర్భంగా, మేకర్స్ హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు.ఈ పోస్టర్‌లో ప్రియా భవానీ శంకర్‌ను కావేరీగా పరిచయం చేశారు. రవితేజ రగ్గడ్ లుక్‌లో ఆమె చెంపపై ప్రేమగా ముద్దుపెడుతూ కనిపించగా, ఇద్దరి మధ్య ఉన్న ఆప్యాయతను పోస్టర్ అందంగా చూపిస్తోంది. ఫుల్ బియర్డ్, క్యాజువల్ స్ట్రైప్డ్ షర్ట్‌తో గ్రామీణ నేపథ్యంలో ఆయన లుక్ ప్రత్యేకంగా నిలిచింది. మరోవైపు సంప్రదాయ మారూన్ చీరలో ప్రియా భవానీ శంకర్ సహజమైన చిరునవ్వుతో ఆకట్టుకుంటున్నారు. పూలతో అలంకరించిన జుట్టు, మినిమల్ జ్యువెలరీ ఆమె రూరల్ పాత్రకు మరింత అందాన్ని తెచ్చాయి. అరటిపళ్లతో నిండిన బండి



బ్యాక్‌డ్రాప్‌లో ఎర్తీ టోన్స్, సాఫ్ట్ లైటింగ్‌తో ఈ పోస్టర్ ఒక మనసుని హత్తుకునే గ్రామీణ ప్రేమకథను సూచిస్తోంది.శివ నిర్వాణ ఇంటెన్స్, ఎమోషన్స్, కమర్షియల్ ఎలిమెంట్స్ పవర్ ఫుల్ కథని సిద్ధం చేశారు. ముఖ్యంగా తండ్రి–కూతురు అనుబంధం ఈ చిత్రానికి హైలెట్ గా ఉండబోతుంది. రవితేజ గత సినిమాలకంటే భిన్నంగ కొత్త ఎమోషనల్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించబోతున్నారు.ఈ చిత్రంలో ప్రతి పాత్రను బలంగా తీర్చిదిద్దారు. బేబీ నక్షత్ర రవితేజ కుమార్తెగా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, స్వాసిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.